ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-3-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 56, పేజీలు : 12 వెల : 6.50


గవర్నర్ నజీర్‌తో సిఎం జగన్ భేటీ 2లో

పోలవరం ప్రాజెక్టు ఎత్తు 47.72 మీటర్లు: కేంద్రం 6లో

# పర్యాటకం పరుగులు

## విజయవాడ, విశాఖలో పలు కొత్తప్రాజెక్టులు

## భవానీ ద్వీపం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి: సిఎం జగన్



**విజయవాడ. మార్చి27,ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా పర్యాటక ప్యాకేజీని అమలులోకి తీసుకుని వచ్చింది. నది,సముద్ర తీర ప్రాంతాలను గుర్తించి అక్కడ పర్యాటకులను ఆకర్షించే అంశాలను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. విశాఖ నగరంలోని బీచ్ తరహాలో సూర్యలంక తదితర బీచ్‌లను అభివృద్ధి చేస్తోంది.టూరిజాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే విధంగా పర్యాటక ప్రాంతాల్లో జాతీయ,అంతర్జాతీయ అతిథ్యేయ సంస్థలను ఆహ్వానిస్తోంది.ఆయా సంస్థలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సహకారం లభించడంతో రూ.7వేల కోట్లకు పైగా పెట్టుబడులకు ముందుకు వచ్చినట్లు సమాచారం.లంబశింగి తదితర శీతల ప్రాంతాలు సహజ సిద్ధ ప్రకృతి సోయగాలతో కూడిన ప్రదేశాలను మరింతంగా పర్యాటకులను ఆకర్షించే దిశలో అభివృద్ధి చేయాలన్న సీఎం జగన్మోహనరెడ్డి లక్ష్యాలకు అనుగుణంగా అక్కడ రిసార్టులు,ఇతర ఆకర్షణీయక అంశాలను ఏర్పాటు చేస్తోంది. ఓబరాయ్ వంటి హోటల్,రిసార్ట్ రంగంలో బ్రాండ్ ఇమేజ్ ఉన్న సంస్థలకు ఆ దిశలో ప్రభుత్వం అవకాశం కల్పించింది.ఇటీవల విశాఖలో జరిగిన జీపసీలో సైతం కొన్ని పేరున్న సంస్థలు రాష్ట్రంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఎంవోయిలను చేసుకున్నాయి.తాజాబడ్జెట్‌లో ప్రభుత్వం రూ. 1700కోట్లపైగా పెట్టుబడులను కేటాయించింది.ఈ అంశాలన్ని దృష్టిలో ఉంచుకుని పర్యాటక రంగంలో తీసుకుని వచ్చే సంస్కరణలను దృష్టి పెట్టాలన సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటుగా నూతనంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఈ విషయంలో అధికారులు ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రపంచ పర్యాటకరంగంలో ఏపికి తగిన స్థానం కల్పించాలన్నారు.రాజస్థాన్‌కు ధీటుగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పర్యాటకరంగానికి ఏపీ చిరునామాగా మారాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. ఆతిధ్య రంగంలో సుప్రసిద్ధ కంపెనీల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు.రాష్ట్రంలో 12నుండి 14 ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, అరకులో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని సిఎం జగన్ సూచించారు. ఇతర ప్రాంతాలనుంచి వచ్చేవారికి చక్కటి అతిధ్యం,అంతకు మించి ఆయా ప్రాంతాలకు సంబంధించిన విశేషాలను వివరంగా తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇందుకు హాస్పిలాలిటీలో శిక్షణ అవసరం ఉందన్నారు.ఆయా దేశాలు,రాష్ట్రాలనుంచి వచ్చిన వారి అభిరుచులను, మానసిక ఆసక్తిని గమనించి తదనుగుణంగా వారిని ఆహ్వానించాల్సి వుంటుందన్నారు.ఇందుకోసం హాస్పిలాలిటీ మేనేజ్‌మెంట్ కోర్సులతో కూడిన మంచి కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కళాశాలలో చదివి బయటకు ≫2



# దర్యాప్తు ఇంకా ఎంత కాలం?

## వివేకా హత్య కేసులో సిబిఐని ప్రశ్నించిన 'సుప్రీం'

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్త ప్రతినిధి:**మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యకేసులో భారత అత్యున్నత న్యాయస్థానం సిబిఐపై అసహనం వ్యక్తంచేసింది. కేసును ఎంత కాలం దర్యాప్తు చేస్తారంటూ సిబిఐని ప్రశ్నించింది.మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో దర్యాప్తు అధికారిని మార్చాలంటూ దాఖలైన పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణజరిగింది.ఈ హత్య కేసులో ఏ5 నిందితునిగా ఉన్న శివశంకర్‌రెడ్డి భార్య తులసమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈ విచారణను చేపట్టింది.తులసమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై గత విచారణ సందర్భంలో దర్యాప్తు పురోగతిపై సీల్డ్‌కవర్‌లో నివేదిక అందించాలని సీబీఐని ధర్మాసనం ఆదేశించింది.ఈక్రమంలో సీబీఐ ఈ కేసును విచారణ చేపట్టింది .సీబిఐ దర్యాప్తు తీరు చాలా అభ్యంతరకరంగా ≫2

# ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేయండి

## అనర్హత వేటుతో రాహుల్‌కు లోక్‌సభ హౌసింగ్ కమిటీ నోటీసు

## రద్దుకానున్న ఇతర సదుపాయాలు?



**న్యూఢిల్లీ, మార్చి 27:** లోక్‌సభ ఎంపీ సభ్యత్వంపై అనర్హత వేటు పడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి మరో షాక్ తగిలింది. ఆయన నివాసముంటున్న ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేయాలని లోక్‌సభ హౌసింగ్ కమిటి నోటీస్ జారీ చేసింది. ఏప్రిల్ 22లోగా ఖాళీ చేసి వెళ్లిపోవాలని అందులో పేర్కొంది. ఎంపీగా అనర్హత వేటు పడినందున ప్రభుత్వ బంగ్లాలో ఉండేందుకు అర్హత లేదని స్పష్టం చేసింది. 2004 నుంచి లోక్‌సభకు ఎన్నికవుతున్న రాహుల్‌కు ఢిల్లీలోని తుగ్లక్‌మార్గ్‌లోని 12వ నెంబర్ బంగ్లాను కేటాయించారు. ఇటీవల రాహుల్‌కు ఓ కేసులో సూరత్ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించిన విషయం తెలిసిందే. కోర్టు తీర్పు వెల్లడైన మరుసటి రోజే రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ నోటిఫికేషన్ జారీచేసింది. రాహుల్ ఎంపీ సభ్యత్వాన్ని కోల్పోవడంతో ఆయనకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలు, ఇతర ప్రయోజనాలు కూడా రద్దు కానున్నాయని తెలుస్తోంది.
దేశంలోని దొంగల ఇంటిపేర్లన్నీ మోడీనే ఉంటున్నాయెందుకు? అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై గుజరాత్ బిజెపి ఎమ్మెల్యే ఒకరు పరువు నష్టం దావా వేశారు. సూరత్ కోర్టు రాహుల్‌ను దోషిగా తేల్చి రెండేళ్ల శిక్ష విధించింది. అయితే, తీర్పు వెలువడ్డ మరుసటి రోజే రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం పట్ల దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లే ఆలోచనలో రాహుల్ ఉన్నట్లు సమాచారం. ఏప్రిల్ 22లోగా పై కోర్టులో రాహుల్‌కు అనుకూలంగా తీర్పు వస్తుందా? లేదా? అన్నది వేచి చూడాలి. ఈలోగా ఏదైనా అనూహ్య పరిణామం జరిగితే తప్ప, రాహుల్‌కు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయక తప్పని పరిస్థితి.



సోమవారం సిఎం జగన్‌తో భేటీ అయిన ప్రపంచబ్యాంకు ఇండియాడైరెక్టర్ ఆగేస్టేతానే కౌమీ

# కీలక రంగాల్లో ప్రపంచబ్యాంకు సాయం

## ఎపి దేశానికి ఆదర్శనీయంగా ఉందన్న ప్రపంచబ్యాంక్ డైరెక్టర్

## సిఎం జగన్‌తో బ్యాంకు ప్రతినిధుల భేటీ

**విజయవాడ. మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** విద్య, వైద్యం,వ్యవసాయరంగాల్లో ఏపీ ప్రభుత్వం ప్రపంచబ్యాంకు భాగస్వామ్యాన్ని ఆశిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శనీయంగా రూపొందించాలన్నదే తమ లక్ష్యమన్నారు.రాష్ట్రంలో మొత్తం పాఠశాలల రూపురేఖలను మారుస్తున్నామని,12 రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. భారత్‌లో ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ నేతృత్వంలోని బృందం సీఎం జగన్‌తో సోమవారం ఆయన మజిలీ కార్యాలయంలో భేటీ అయింది. ఈ సందర్భంగా ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ తాము రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారని తెలిపారు.వివిధరంగాల్లో రాష్ట్రం వివిధరంగాల్లో ఏపీ ప్రభుత్వం చేరుకున్న లక్ష్యాలను నేరుగా గమనించినట్లు తెలిపారు.అందుకు సీఎం జగన్‌ను అభినందించారు. మంచివైద్యం, ఆరోగ్యం, మంచి విద్యను ఎలా అందించవచ్చు అన్న అంశానికి మీరు చక్కటి మార్గదర్శకంగా ఉన్నారని ప్రశంసించారు.నిర్దేశిత సమయంలోగా సేవలను పౌరులకు అందించడంలో మీరు గొప్ప ఉదాహరణగా నిలిచారన్నారు.దేశంలో దాదాపు 22 రాష్ట్రాలకు మేము రుణాలను ఇస్తున్నామన్నారు,వివిధ రంగాల్లో వృద్ధికోసం ఈ రుణాలు ఇస్తున్నామ న్నారు. మీ రాష్ట్రాన్ని ముందుకు సాగవచ్చునని ప్రపంచ బ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ వ్యాఖ్యానించారు.దేశంలో దాదాపు 22 రాష్ట్రాలకు తాము రుణాలను అందిస్తున్నామని తెలిపారు.వివిధ రంగాల్లో వృద్ధి కోసం ఈ రుణాలను ఇస్తున్నామన్నారు. మీ రాష్ట్రాన్ని మిగిలిన రాష్ట్రాలు ఆదర్శంగా,ఉదాహరణగా తీసుకుని ముందుకు కొనసాగవచ్చునన్నారు.రాష్ట్రంలో మా భాగస్వామ్యం చాలారోజులుగా కొనసాగుతుంది. వచ్చే పాతికేళ్లలో మీ విజన్, మీ మిషన్‌కు మా ≫2

# 21 రోజుల్లోనే భూ కేటాయింపులు

## పరిశ్రమల స్థాపనకు సత్వర చర్యలు

## వేర్ హౌసింగ్‌కి ఇండస్ట్రియల్ స్టేటస్

## పిపిపి కింద కొత్త ఇండస్ట్రియల్ పార్కులు

## వైఎస్సార్ ఎపి1 యాప్ ద్వారా 21 రోజుల్లో 96 క్లియరెన్స్‌లు

## 2023-27 ఇండస్ట్రియల్ పాలసీ ఆవిష్కరణ సభలో మంత్రి అమర్నాథ్ వెల్లడి




సోమవారం విశాఖలో నూతన పారిశ్రామిక విధానాన్ని ఆవిష్కరిస్తున్న పరిశ్రమల మంత్రి అమర్నాథ్, తదితరులు

**విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త:** సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ పారిశ్రామిక విధానాలను ఐదేళ్లకోసారి ప్రకటిస్తాయి. చాలావరకు ప్రభుత్వాలు పాలసీ కాలపరిమితి పూర్తయినప్పటికీ కూడా కొత్త పాలసీని తీసుకువచ్చేందుకు కొంత సమయం తీసుకుంటుంది. దీనివలన పారిశ్రామికవేత్తలు పలురకాల అసౌకర్యాలకు గురవుతుంటారు ఈ పరిస్థితికి స్వస్తిపలికి, ప్రస్తుత ఇండస్ట్రీయల్ పాలసీ కాలపరిమితి పూర్తి కాకుండానే 2023-27 సంవత్సరానికి సంబంధించి నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించి రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి, ఉద్యోగ ఉపాధి కల్పనపై తనకున్న నిబద్ధతను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చాటుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పారిశ్రామిక విధానాన్ని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం విశాఖలో ఆవిష్కరించారు. అలాగే పరిశ్రమల అనుమతులకు సంబంధించిన వైయస్సార్ ఏపీ1 యాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన రంగాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ కొత్త ఇండస్ట్రీయల్ పాలసీలో పెద్దపీట వేసిందని అన్నారు. అంతేకాకుండా పరిశ్రమల స్థాపనకు అవసరమైన 96 క్లియరెన్స్‌లను కేవలం 21రోజుల్లోనే మంజూరు చేసేందుకు వైయస్సార్ ఏపీ 1 అనే కొత్త యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చిందని చెప్పారు. విశాఖ కేంద్రంగా వైఎస్సార్ ఏపీ 1 సెంటర్‌ని అందుబాటులో తీసుకురానున్నామని రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో జిల్లా పరిశ్రమల కేంద్రాలలో సబ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి అమర్నాథ్ వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి కనబరిచే వారికి 21 రోజుల్లోనే భూ కేటాయింపులు చేస్తామని తెలియజేశారు. రాష్ట్రంలోని పారిశ్రామిక అభివృద్ధి అన్ని జిల్లాలకు విస్తరించనున్నామని చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధి అన్నిజిల్లాలకు విస్తరించనున్నామని చెప్పారు. పారిశ్రామిక రంగంలో బీసీ ఎస్సీ, ఎస్టీ మైనారిటీ ఉమెన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నామని మంత్రి వివరించారు. ఇటీవల జరిగిన గ్లోబల ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో 14సెక్టార్లను పరిగణలోకి ≫2

# వెంకన్న దర్శన టిక్కెట్ల కోటాకు 'కోత'!

## సామాన్యభక్తులకు అధికప్రాధాన్యత కోసమేనని టిటిడి 2లో

## వారాంతంలో పూర్తిగా విఐపి బ్రేక్ సిఫార్సులు రద్దుదిశగా యోచన!?



# వడ్డీకాసుల వాడికే జరిమానా!



## రూ.1014 కోట్లు చెల్లించాలని కేంద్రం హుకుం జారీ

## విదేశీ అజ్ఞాత భక్తుల కానుకలపై ఆర్‌బిఐ కన్నెర్ర

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు వడ్డీకాసుల వేంకటేశ్వరునికి మొక్కుబడుల రూపంలో ముడుపు కట్టి కానుకలు,విరాళాలు చెల్లిస్తుంటారు. ఇలా విదేశాల్లో స్థిరపడిన భారతీయులు తమ ఇష్టదైవాన్ని, కులదైవాన్ని దర్శించుకునేందుకు తిరుమలకు వస్తున్నవారేగాక స్వయంగా రాలేని భక్తులు తమ ముడుపులను, కానుకలను విరాళాల రూపంలో వడ్డీకాసులవానికి పలు రకాలుగా చెల్లిస్తారు. ఇలా విదేశీభక్తులు ఆన్‌లైన్ ద్వారా (ఈ హుండీవిధానంలో) నగదు రూపంలో కానుకలు పంపుతారు. విరాళాల చెల్లింపుల్లో కొందరు భక్తులు తమ పేర్లను వెల్లడించడానికి ఇష్టపడరు. గోప్యత చూపుతారు. ఇలా వివరాలు వెల్లడించని సుమారు 26కోట్ల రూపాయలు అందాయి. ఆ మొత్తాన్ని ఎస్‌బిఐ టిటిడి ఖాతాలో జమచేయకుండా మూడేళ్ళుగా పక్కన పెట్టింది. దీనిపై నెలకొన్న సందిగ్ధత,సమస్యను పరిష్కరించాలని కోరుతూ టిటిడి కేంద్రానికి లేఖ రాసింది. లేఖలను పరిశీలించిన కేంద్ర హోంమంత్రిత్వశాఖ టిటిడికి 2019 సంవత్సరానికి సంబంధించి 1.014కోట్లు జరిమానా చెల్లించాలని పేర్కొంది. ఇటీవల కేంద్ర ఎఫ్‌సిఆర్‌ఎ విభాగం వార్షిక రిటర్న్‌లో ఇ హుండీలో కానుకలు వేసిన వారి చిరునామాలు లేవని ఉన్నతాధికారులకు లేఖ రాసింది. దీనిపై ఆర్‌బిఐ టిటిడికి మొత్తం 3.19 కోట్ల రూపాయలు జరిమానా విధించింది. ధార్మిక సంస్థకు కేంద్రం జరిమానా విధించడంపై కాంగ్రెస్ సీనియర్‌నేత జైరామ్‌రమేష్ ట్వీట్ ≫2

# అచ్చెన్న హత్యకేసులో ముగ్గురి అరెస్ట్

**కడప క్రైం, మార్చి 27, ప్రభాతవార్త:** కడప పశువైద్యశాల డిప్యూటీ డైరెక్టర్ అచ్చెన్న హత్య కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. అక్కడే పని చేస్తున్న తన కింది స్థాయి అసిస్టెంట్ సర్జన్ డా.సుభాష్‌చంద్రబోస్, కలసపాడుకు చెందిన అతని బావమరిది మావలూరు చెన్నకృష్ణ, అన్నమయ్య జిల్లా గుర్రంకొండ ఇందిరమ్మ కాలనీకి చెందిన బాలాజీ నాయక్‌లను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఈ హత్యకు గల కారణాలను వివరించడంతో పాటు నిందితులను మీడియా ఎదుట హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పశువైద్య శాలలో పని చేసే అసిస్టెంట్ డైరెక్టర్ అచ్చెన్నకు అసిస్టెంట్ సర్జన్‌గా పని చేస్తున్న సుభాష్ చంద్ర బోస్‌లకు డ్యూటీ విధులకు సంబంధించి గత కొంత కాలంగా మనస్పర్థలు కొనసాగుతున్నాయని ఇందులో భాగంగా సుభాష్‌చంద్రబోస్‌కు జీతం రాకుండా అతని బ్యాంకు ఖాతాకు చెందిన సీఎంఎస్ మరియు ఎఫ్ఆర్ఎస్ సిస్టంల నుంచి అతన్ని తొలగించడంతో పాటు ప్రభుత్వానికి సరెండర్ చేయడం కారణంగానే సుభాష్‌చంద్ర అచ్చెన్నపై కక్ష పెంచుకొని ఎలాగైనా హత్య చేయాలన్న ఉద్దేశంతో అచ్చన్న హత్యకు పథకం రూపొందించి ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైందన్నారు. అచ్చెన్న ఈనెల 12వ తేదీ స్థానిక సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు ముగించుకొని బయటకు రాగానే సుభాష్‌చంద్రబోస్, అతని బావమరిది చెన్నకృష్ణ, బాలాజీ నాయక్‌లు కిడ్నాప్ చేసి ఓ కారులో ఎక్కించుకొని మద్యం సేవించుకుంటూ రాయచోటికి వెళ్లి అక్కడి నుంచి తిరిగి గువ్వల చెరువు ఘాట్ వద్దకు తీసుకెళ్లి అక్కడే కొట్టి చంపి పారేశారని ఎస్పీ తెలిపారు. అంతేకాకుండా అతన్ని సెల్‌ఫోన్‌ను సి.కె.దిన్నె కొండల్లో పారేశారన్నారు. అయితే ఈనెల 14వ తేదీ అచ్చన్న కుమారుడు తన తండ్రి కనిపించలేదని వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేయడంతో కిడ్నాప్ కేసు నమోదు చేసి ఆ కోణంలో కేసు దర్యాప్తును సీఐ నాగరాజు వారి సిబ్బంది ప్రారంభించడం జరిగిందన్నారు. విచారణలో భాగంగా అచ్చన్న సెల్ ఫోన్ కాల్ డేటా పరిశీలించి టవర్ లొకేషన్ మేరకు దర్యాప్తును ప్రారంభించగా ఇతని సెల్‌ఫోన్‌తో కనెక్ట్‌తో ఉన్న అదే విధంగా ఉన్న అసిస్టెంట్ డైరెక్టర్ సుభాష్‌చంద్రబోస్ అని తెలియడంతో అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా వాస్తవాలు బయటపడ్డాయన్నారు. తనకు జీతం రాకుండా చేయడంతో పాటు తన సహోద్యోగుల మధ్య అవమానకరంగా భావించి అచ్చెన్నను హత్య చేయాలనే ఉద్దేశంతో ఈనెల 11న పోరుమామిళ్ల లాడ్జీలో సుభాష్‌చంద్రబోస్,కలసపాడుకు చెందిన అతని బావమరిది చెన్నకృష్ణ, గుర్రంకొండకు చెందిన బాలాజీ ≫2



నిందితులను అదుపులోకి తీసుకుని మీడియాకు చూపుతున్న ఎస్పీ

## మరికొందరి పాత్రపై కొనసాగుతున్న దర్యాప్తు

## హత్యలో ప్రమేయం ఉన్న వారిని వదలం: ఎస్పీ అన్బురాజన్



సోమవారం ఏపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకున్న ఏపీ హైకోర్టు జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్

# పర్యాటకం పరుగులు

≫వస్తే తప్పనిసరిగా ఉద్యోగం వస్తుందనే విశ్వాసం, నమ్మకం విద్యార్థులకు ఉండాలన్నారు. కచ్చితంగా ఈ కోర్సు పూర్తి చేసి బయటకు వచ్చే వారికి పర్యాటకశాఖలో ఉద్యోగాల కల్పనకు అన్ని విధాలుగా అవకాశాలుంటాయన్నారు.మన పుణ్య క్షేత్రాలు తిరుపతి,శ్రీశైలం,విజయవాడలకు సంబంధించిన అవగాహన కల్పించాల్సి వుందన్నారు. విజయవాడ నగరంలో పర్యాటక రంగాన్ని ఆకర్షించే అంశాలతో పాటుగా సమీపంలోని కొండపల్లి తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయడం కీలకంగా తీసుకోవాలని,ఆయా ప్రాంతాలకు విజయవాడ నగరం నుంచి ప్రత్యేక టూరిజం సర్వీసులను ఏర్పాటు చేయడం కీలకంశంగా తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం.విజయవాడ నగరంలో అంబేద్కర్ 125 విగ్రహం ఏర్పాటు, దానితో పాటు స్మృతివనం ప్రపంచ పర్యాటకులను కీలకంగా బౌద్ధులను ఆకర్షించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు.మన గిరిజన ప్రాంతాల్లోని ఆహ్లాదకర వాతావరణం,లంబసింగి తదితర ప్రాంతాల విశిష్టతను అందరికి వివరించాలన్నారు. మనం పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే ప్రతి చోట అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు.అవసరమైన వసతితో పాటు,ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. ఇప్పటికి మనం అనుకున్నట్లు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్న చోట సెవన్ స్టార్,ఫైవ్ స్టార్ హోటళ్ళు అభివృద్ధి చెందాలన్నారు. విజయవాడ, విశాఖ నగరాలను మరింత సుందరవంతంగా తీర్చిదిద్దాల్సి వుందన్నారు.ఎక్కడెక్కడ పర్యాటక రంగాభివృద్ధికి అవకాశాలున్నాయో తదనుగుణంగా కార్యాచరణను రూపొందించాలన్నారు.విజయవాడ భవాని ద్వీపాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు సఫారీ ఏర్పాటు ప్రతిపాదనలకు తగిన సదుపాయాలు.అవకాశాలు గమనించి నివేదికను ఇవ్వాలన్నారు.మనం అనుకున్నట్లుగా రాజస్తాన్‌కు పోటీనిచ్చేరీతిలో రాష్ట్రాన్ని పర్యాటక ఆకర్షనీయంగా తీర్చిదిద్దాలన్నారు,ఇందుకు అనుగుణంగా పొరుగు రాష్ట్రాల్లోని పర్యాటకంశాలను,విదేశాల్లోని అంశాలపై అధ్యయనం అవసరమన్నారు.మనకున్న అన్ని చారిత్రాత్మక ప్రాంతాలను ఖచ్చితంగా పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నారు.అందులో భాగంగా ఆ ప్రాంత చరిత్ర,ఇతర ప్రాధాన్యతలను తెలిపే రీతిలో ప్రదర్శనశాలలు ఆడియో.వీడియోల ద్వారా ప్రదర్శించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు టూరిస్టు ప్యాకేజీని అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. బోటింగ్ సదుపాయాలున్న ప్రాంతాల్లో ఇప్పటికే మనం అనేక కట్టుదిట్టమైన ఏర్పాటు చేపట్టామన్నారు.కంట్రోలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చామన్నారు.విజయవాడ నగరంలో కృష్ణాతీరాన్ని వేగవంతంగా సుందరీకరించాల్సి వుందన్నారు.మనకు గుర్తింపులో వున్న బీచ్‌లను అభివృద్ధి చేస్తునే ఇతర బీచ్‌లను గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు.కీలకంగా అక్కడ ఆకర్షనీయకంశాలతో పాటు పరిశుభ్రత,స్వచ్ఛత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దృష్టిని ఆకర్షించే రీతిలో ఏపీ పర్యాటక రంగంలో గుర్తింపు రావాలన్నారు.సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి మనం ఇంకా మెరుగైన రీతిలో వ్యవహరించాలంటూ సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.విశాఖ నగరాన్ని పర్యాటకులను ఆకర్షించే దిశలో తీర్చిదిద్దాలన్నది సీఎం జగన్ ఆదేశించారు.రాష్ట్రంలో నగర కేంద్రాలన్నింటి చారిత్రక, ఆధ్యాత్మిక నేపథ్యాలున్నందున ఆయా ప్రదేశాలపై ఆసక్తి కలిగించి పర్యాటకుల ఆకర్పించాలని సీఎం జగన్ ఆదేశించారు.

# కీలక రంగాల్లో ప్రపంచబ్యాంకు సాయం

≫ సహకారం కొనసాగుతుందని ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ తెలిపారు,మీ రాష్ట్రంలో డైనమిక్ పారిశ్రామిక రంగం, వైద్యరంగాలు ఉన్నాయి,మీరు జాతీయస్థాయిలో ఆదర్శనీయంగా చేస్తున్న ఈ కార్యక్రమాలన్నింటికి మా సహకారం ఉంటుందని ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ తెలిపారు.విద్యారంగంలో మీరు సాధిస్తున్న ప్రగతి అద్భుతమని ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ ప్రశంసించారు. ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ మాట్లాడిన తరువాత రాష్ట్రంలో ఆయా రంగాల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరించారు.విద్యారంగంలో 12 రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఆరవ తరగతి నుంచి ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.వచ్చే జూన్ కల్లా వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు.దీంతో పాటుగా బోధనా పద్దతులను పూర్తిగా మారుస్తున్నామన్నారు. పాఠశాలల్లో డిజిటలైజేషన్ చేపట్టామన్నారు.8వ తరగతి నుంచి ట్యాబ్‌లను అందించి విద్యావిధానంలో ఒక మార్పును తీసుకుని వచ్చామన్నారు. తమకు ఆర్థికంగానే కాకుండా మంచి విధానాలను అమలు చేయడంలో సాంకేతికంగా సహకారం అందించాలన్నారు. ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీను సీఎం జగన్ సముచిత రీతిన రాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించారు.సుదీప్ మొంజిదార , కార్తీక్ ప్యెంటల్,అండ్రూ డి గుడ్‌ల్యాండ్,హూన్ సాహిబ్‌షో,జూన్ ఒనిషీ,ట్రీనా ఎస్ హకీ, భావన భాటియా తదితం ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

**విశాఖ,తిరుపతి, పులివెందుల్లో అంతర్జాతీయ స్కూళ్లు:** రాష్ట్రంలోని పులివెందుల, విశాఖ,తిరుపతిల్లో అంతర్జాతీయ స్కూళ్ళ ఏర్పాటుకు శ్రీస్వామినారాయణ గురుకుల్ ట్రస్టు సభ్యులు ప్రతినిదులు ముందుకు వచ్చారు.వారు సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో కలుసుకున్నారు.రాష్ట్రంలో విద్యారంగంలో అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం చేస్తున్న కృషిని వారు అభినందించారు. స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్టుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో 100 ఎకరాల భూమిని ఇచ్చినట్లు వారు సీఎం జగన్ తెలిపారు.అక్కడ అత్యంత ప్రతిష్టాత్మక స్వామినాయక్ గురుకుల్ విశ్వవిద్యాలయం స్థాపించామన్నారు.తమ ట్రస్టు తెలంగాణ,మహారాష్ట్ర, గుజరాత్, చతీస్‌గడ్,రాజస్తాన్, న్యూఢిల్లీ,యూఎస్‌ఏ,యూకె.కెనడా ఆస్ట్రేలియాలతో 52 విద్యాసంస్థలు ఉన్నట్లు తెలిపారు.వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని సీఎం జగన్ తెలిపారు.స్వామి నారాయణ్‌ట్రస్టు ప్రతినిధులు సుఖ్‌వల్లబ్‌స్వామి,మంత్ర స్వరూప్‌స్వామి,శ్రవణ్‌స్వామి, విషుద్జీవన్ స్వామి, మాజీ మంత్రి జలగం ప్రసాదరావు, విజయవాడ ఎంఎల్‌ఏ మల్లాది విష్ణులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.



## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సీఎం జగన్ భేటీ

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సీఎం వైఎస్ జగన్ సోమవారం మర్యాదపూర్వకంగా సోమవారం సాయంత్రం భేటీ అయ్యారు.తాడేపల్లి నుంచి విజయవాడలో రాజ్‌భవన్‌కు చేరుకున్న సీఎం జగన్‌కు అక్కడి సిబ్బంది ఘన స్వాగతం పలికారు.అనంతరం గవర్నర్‌తో సీఎం జగన్ దాదాపు గంటన్నర మాట్లాడారు.పలు అంశాలపై వారి నడుమ బేటీలో చర్చ జరిగింది.తాజా రాజకీయ పరిస్థితులపై సీఎం జగన్‌ను గవర్నర్ అబ్దుల్ నశీర్ అడిగి తెలుసుకున్నారు.వైఎస్సార్ ఆసరాతో పాటుగా 2023-24ఆర్థిక సంవత్సరంలో అమలు చేసే పలు సంక్షేమ కార్యక్రమాలు, సంబంధిత క్యాలెండరు ఇతరంశాలపై సీఎం జగన్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు.అసెంబ్లీ సమావేశాలు.ఎంఎల్‌సీ ఎన్నికలు ఇతర రాజకీయాంశాలపైన సీఎం జగన్.గవర్నర్ అబ్దుల్ నశీర్ నడుమ చర్చకు వచ్చినట్లు సమాచారం.గవర్నర్‌తో భేటీ అనంతరం సీఎం జగన్ తాడేపల్లిలోని తన నివాసగృహానికి చేరుకున్నారు.గవర్నర్‌తో బేటీ సందర్భంలో ఆయనను సీఎం జగన్ సత్కరించారు.ఆయనకు ప్లాంట్ మెమోంటోను అందజేసారు.



సోమవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న టిటిడి ఇఒ ధర్మారెడ్డి

## గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** టీటీడీ ఈవో ఏపీ ధర్మారెడ్డి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నశీర్‌ను కలుసుకున్న సందర్భంలోనే ఆయనను వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానిస్తూ శుభపత్రికను అందజేసారు.ఒంటిమిట్టలో శ్రీకోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 9వ వరకు జరుగుతాయి.ఉత్సవాలను విశిష్టతను గురించి ఈవో ధర్మారెడ్డి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌కు వివరించారు. గవర్నర అబ్దుల్ నశీర్‌ను టీటీడీ తరపున ఈవో సత్కరించారు.ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు.సమకాలీన పరిస్థితులపై కొద్దిసేపు గవర్నర్ అబ్దుల్ నశీర్‌తో జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్ ముచ్చటించినట్లు సమాచారం.

# అచ్చెన్న హత్యకేసులో ముగ్గురి అరెస్ట్

≫ నాయక్ ముగ్గురు కలిసి హత్యకు కుట్ర పన్నారని ఎస్పీ తెలి పారు. ఈ నేపథ్యంలో ఈనెల 24వ తేదీ గువ్వల చెరువు ఘాట్‌లో ఒక గుర్తు తెలియని మృతదేహం లభించడంతో ఆ మృతదేహాన్ని పరిశీలించగా అచ్చన్నది భావించి రామాపురం పోలీసు స్టేషన్ పరిధిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహంలోని కొన్ని ఆధారాలను ఎఫ్‌ఎస్‌ఎన్ రిపోర్టుకు పంపించామన్నారు. పోస్టుమార్టం నివేదిక రాగానే మరికొందరిని విచారించి హత్యలో సంబంధం ఉన్న వారిని అరెస్టు చేస్తామని ఎస్పీ తెలిపారు. వీరి ముగ్గురిని రిమాండ్‌కు తరలించనున్నట్లు ఆయన తెలిపారు. విచారణ కొనసాగుతోందని ప్రమేయం ఉన్న ఎవరినీ వదిలిపెట్టమని వివరించారు. **సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి : మందా కృష్ణ మాదిగ:** అచ్చన్న హత్యపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. అచ్చన్న హత్యకు గురైన రామాపురం గువ్వల చెరువు ఘాట్‌లోని సంఘటనా స్థలాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఎస్పీ హార్షవర్ధన్‌రాజును కలిసి అచ్చన్న హత్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాలయ ఉద్యోగులు హత్య పాల్పడితే దళిత ఉద్యోగులకు రక్షణ ఎక్కడని ఆయన ప్రశ్నించారు. ఈ హత్య వెనక అధికారి ప్రమేయం కూడా వెలికితీయాలని ఎస్పీని కోరారు. కడప అనంతపురం, విశాఖ, కాకినాడలో దళిత ఉద్యోగులు హత్యకు గురి కావడం చూస్తుంటే రాష్ట్రంలో దళితుల పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందన్నారు. కడపలో అచ్చన్న తనకు ప్రాణాపాయం ఉందని లోకాయుక్తకు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ హత్య వెనక ఉన్న ఉన్నతాధికారుల హస్తం బయటపడాలంటే హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కాగా ఫిర్యాదు చేసిన వారిలో ఒక్కరినీ విచారిం చలేదని తెలిపారు. మృతదేహం లభ్యమయ్యాకే హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేశారన్నారు. నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని క్రిష్ణ మాదిగ హెచ్చరించారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:27/03/23

| DAY - SINGAM SERIES Dr No:180 | DAY - KUIL SERIES Dr No:180 |
|---|---|
| 1st Prize Rs.100000/- 925118 | 1st Prize Rs.100000/- 726529 |
| 2nd Prize Rs.7000/- 27125 | 2nd Prize Rs.7000/- 34792 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18818 29506 42229 44503 47484 | 08946 10067 20573 35545 51161 |
| 59212 69448 75319 89862 92546 | 52135 58833 61256 77040 80811 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1352 2088 3260 3336 4500 6288 7242 | 0574 1601 1865 3247 3340 6972 7042 |
| 7477 8385 9101 | 7265 9233 9723 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0387 1309 3928 3956 4266 5362 7064 | 0725 0870 0899 1362 3094 5331 5465 |
| 7640 8209 9209 | 6856 8605 9730 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1647 3559 4792 6168 7286 8871 | 0006 1640 3183 4983 6328 7382 9424 |
| 0104 1659 3579 4828 6226 7455 8949 | 0070 1645 3208 5125 6338 7401 9485 |
| 0113 1751 3611 4837 6254 7520 8990 | 0105 1715 3322 5141 6383 7443 9560 |
| 0138 1808 3767 4900 6320 7602 9308 | 0188 1885 3396 5264 6486 7578 9700 |
| 0254 2090 3912 4957 6363 7709 9463 | 0330 1992 3501 5349 6501 7853 9721 |
| 0255 2177 3943 5035 6430 7781 9479 | 0348 2111 3670 5627 6534 7977 9722 |
| 0279 2260 3955 5131 6532 8014 9507 | 0549 2480 3875 5750 6660 8229 9799 |
| 0284 2836 4024 5157 6644 8185 9795 | 0754 2517 3892 5857 6757 8278 9869 |
| 0302 2920 4179 5346 6771 8280 9842 | 0785 2802 4007 5863 6834 8316 9963 |
| 0360 2962 4388 5498 6873 8436 9930 | 0893 2884 4024 5953 6896 8432 9977 |
| 0726 2998 4517 5520 6906 8473 | 0955 2953 4107 6051 6912 8560 |
| 0940 3346 4640 5566 7005 8491 | 1053 2974 4169 6115 7056 8750 |
| 1130 3480 4657 5763 7021 8602 | 1337 3026 4597 6146 7127 8883 |
| 1250 3484 4720 5764 7129 8831 | 1591 3043 4738 6162 7177 8985 |
| 1504 3507 4752 5939 7168 8868 | 1594 3057 4776 6295 7213 9091 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:27/03/23

| DAY - ROSA SERIES Dr No:180 | DAY - DEAR SERIES Dr No:180 |
|---|---|
| 1st Prize Rs.100000/- 213247 | 1st Prize Rs.100000/- 578964 |
| 2nd Prize Rs.7000/- 70125 | 2nd Prize Rs.7000/- 69847 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02480 08159 17013 38621 51528 | 10145 14517 24739 45662 48615 |
| 67133 68033 73460 75356 80738 | 56954 58425 59235 87853 94632 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1175 1182 1702 3829 3900 4035 5045 | 1583 2091 2350 2419 5650 6237 6630 |
| 5168 5790 8498 | 6824 9699 9719 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0173 1689 2627 3749 4868 7237 8256 | 0096 0593 0832 3130 3600 3829 5596 |
| 8681 8723 8938 | 7907 8101 9182 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0161 1692 2778 3704 5473 6813 8829 | 0051 1393 2604 4874 6526 7870 9121 |
| 0359 1696 2817 3727 5521 7050 8892 | 0108 1711 2632 5507 6585 7905 9189 |
| 0480 1801 2871 3754 5531 7369 8978 | 0138 1853 2849 5549 6781 8088 9295 |
| 0497 1868 3025 3780 5669 7435 9112 | 0202 1854 2944 5666 6834 8148 9509 |
| 0539 1887 3179 4073 5696 7573 9116 | 0350 1957 3393 5745 6869 8178 9553 |
| 0611 1906 3225 4202 5714 7768 9117 | 0370 2049 3606 5755 6981 8198 9583 |
| 0661 1913 3228 4314 5800 7789 9446 | 0401 2093 3804 5817 7025 8254 9629 |
| 0716 2002 3230 4548 5815 7812 9776 | 0402 2193 3873 5849 7038 8260 9640 |
| 0732 2006 3312 4664 6075 8049 9837 | 0406 2214 4080 5873 7107 8548 9647 |
| 0788 2284 3422 4673 6188 8499 9947 | 0817 2294 4171 5927 7316 8653 9995 |
| 0875 2314 3446 4965 6192 8540 | 0835 2306 4229 6004 7399 8723 |
| 1025 2343 3544 5153 6481 8666 | 0999 2428 4684 6163 7717 8797 |
| 1139 2576 3627 5200 6717 8731 | 1154 2491 4751 6248 7811 8893 |
| 1242 2603 3630 5227 6792 8798 | 1155 2529 4756 6265 7815 9034 |
| 1378 2714 3674 5426 6808 8824 | 1205 2543 4837 6384 7855 9100 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:27/03/23

| DAY - THANGAM SERIES Dr No:180 | DAY - VAIRAM SERIES Dr No:39 |
|---|---|
| 1st Prize Rs.100000/- 664395 | 1st Prize Rs.50000/- 512986 |
| 2nd Prize Rs.7000/- 11470 | 2nd Prize Rs.7000/- 91990 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03244 17759 36865 57579 58688 | 01923 18804 20395 20872 37575 |
| 60639 67701 72465 82590 86069 | 42994 44693 66453 93707 95035 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2480 2601 3163 4393 5534 5739 6792 | 2057 2136 3483 3612 3930 4287 7452 |
| 7161 7303 7747 | 7533 7583 7833 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0331 3154 3866 5084 6968 7328 8830 | 1337 1495 3857 4129 4453 6869 6903 |
| 8840 9070 9806 | 7772 9121 9136 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1616 3104 4058 5580 7447 9218 | 0021 1319 2910 5058 6671 7863 9192 |
| 0044 1662 3120 4081 5617 7728 9388 | 0111 1595 3176 5151 6688 7888 9285 |
| 0064 1696 3234 4101 5764 7830 9423 | 0131 1633 3213 5215 6819 7974 9397 |
| 0091 1872 3264 4257 5906 7883 9534 | 0173 1667 3412 5328 6870 8048 9431 |
| 0113 1933 3273 4335 6010 7954 9554 | 0235 1693 3477 5353 6904 8118 9449 |
| 0138 1959 3315 4456 6019 8325 9618 | 0236 1713 3913 5549 6991 8179 9452 |
| 0277 2109 3397 4722 6086 8459 9624 | 0248 2010 4122 5564 7051 8279 9499 |
| 0439 2111 3548 4812 6330 8568 9639 | 0303 2085 4139 5649 7054 8726 9691 |
| 0459 2244 3618 4851 6524 8581 9785 | 0325 2132 4231 5687 7080 8727 9807 |
| 0663 2353 3694 5034 6706 8648 9894 | 0333 2453 4434 5781 7127 8802 9909 |
| 0670 2404 3776 5173 6730 8816 | 0412 2498 4490 5960 7183 8821 |
| 0865 2502 3803 5437 6764 8918 | 0891 2678 4575 6018 7266 8853 |
| 0868 2600 3889 5456 7243 8968 | 0946 2733 4807 6174 7297 9110 |
| 1013 2948 4023 5462 7266 9008 | 1039 2751 4810 6297 7629 9179 |
| 1200 3101 4050 5496 7402 9091 | 1219 2908 5043 6327 7745 9181 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:27/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:180 | DAY - MANI SERIES Dr No:39 |
|---|---|
| 1st Prize Rs.50000/- 223157 | 1st Prize Rs.50000/- 437582 |
| 2nd Prize Rs.7000/- 49822 | 2nd Prize Rs.7000/- 07730 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16843 18945 20259 31454 41199 | 05833 07550 27319 29302 32188 |
| 48001 51823 92484 93123 99060 | 50980 52728 56017 63914 84771 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0209 1894 2518 4636 5398 6005 6935 | 1854 2124 3988 3997 4505 4830 4861 |
| 7640 9373 9587 | 7748 7942 9207 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1346 1533 1877 3205 6566 6931 7487 | 0196 1337 2426 2901 3065 3377 3523 |
| 7934 9265 9789 | 7673 9372 9898 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0344 1408 2930 4532 5376 8010 9013 | 0344 1758 2956 3928 5654 7452 9275 |
| 0391 1515 3138 4671 5469 8066 9241 | 0381 1761 2996 4302 5665 7461 9291 |
| 0418 1536 3606 4906 5711 8090 9286 | 0498 1836 3067 4303 5821 7488 9399 |
| 0680 1696 3622 4930 5879 8202 9308 | 0683 1877 3112 4317 6213 7515 9435 |
| 0711 1861 3725 4956 5884 8355 9537 | 0800 1906 3390 4342 6326 7692 9464 |
| 0730 1881 3763 5039 5982 8356 9543 | 0820 1953 3432 4372 6370 8481 9532 |
| 0745 1943 3796 5046 6010 8406 9569 | 0839 2102 3492 4532 6419 8585 9626 |
| 0747 1966 3952 5091 6361 8455 9708 | 0859 2104 3625 4562 6485 8587 9807 |
| 0956 2021 4032 5105 6526 8494 9787 | 0925 2327 3684 4594 6560 8670 9867 |
| 0961 2217 4041 5116 6552 8593 9868 | 1103 2334 3722 4671 6661 8826 9913 |
| 1020 2514 4118 5181 6586 8606 | 1152 2449 3737 5027 6937 8883 |
| 1073 2724 4150 5202 6856 8685 | 1301 2477 3773 5235 6954 8910 |
| 1221 2767 4233 5229 7040 8955 | 1320 2541 3865 5273 7067 8958 |
| 1304 2773 4325 5266 7757 8957 | 1573 2794 3885 5339 7098 8988 |
| 1336 2880 4516 5277 8009 8958 | 1682 2830 3897 5448 7162 9106 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:27/03/23

| DAY - KUMARAN SERIES Dr No:180 | DAY - VISHNU SERIES Dr No:180 |
|---|---|
| 1st Prize Rs.50000/- 375914 | 1st Prize Rs.50000/- 968593 |
| 2nd Prize Rs.7000/- 37587 | 2nd Prize Rs.7000/- 46735 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09154 24698 47528 47622 56767 | 00791 14862 21862 29702 35567 |
| 60328 67718 77590 78532 95418 | 41676 82719 90219 92775 96857 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 4245 4470 5707 6388 6515 7309 7828 | 0651 2761 4101 4276 4439 8160 9068 |
| 7956 9139 9683 | 9422 9539 9569 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1759 1767 3383 3444 4550 5553 5633 | 0382 0805 0918 1416 4518 5820 7145 |
| 6813 8108 9953 | 7209 7808 7860 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0030 0977 3361 4743 6211 7412 9065 | 0019 1219 2368 3771 5475 6984 9024 |
| 0097 1037 3516 5002 6324 7467 9142 | 0030 1302 2400 3803 5503 7005 9034 |
| 0113 1125 3570 5286 6325 7565 9224 | 0033 1311 2431 3891 5524 7190 9043 |
| 0223 1131 3647 5417 6423 7709 9283 | 0149 1315 2474 3965 5939 7351 9081 |
| 0265 1959 3721 5587 6505 7889 9359 | 0153 1393 2574 4115 5969 7584 9263 |
| 0327 2048 3804 5670 6657 8095 9376 | 0249 1406 2661 4142 6085 7612 9691 |
| 0401 2354 3837 5671 6685 8131 9435 | 0270 1717 2832 4262 6178 7657 9700 |
| 0435 2395 3892 5700 6720 8432 9688 | 0430 1817 2833 4843 6391 7836 9756 |
| 0466 2746 3990 5846 6915 8555 9909 | 0456 1845 2967 4857 6409 7926 9872 |
| 0513 2795 3999 5937 7060 8649 9934 | 0547 1965 3112 5126 6558 7930 9957 |
| 0526 2800 4063 5954 7074 8699 | 0686 2000 3152 5220 6567 8063 |
| 0536 2817 4076 5957 7151 8807 | 0711 2009 3339 5276 6652 8141 |
| 0607 2842 4268 5965 7208 8848 | 0736 2125 3472 5305 6672 8641 |
| 0672 3063 4359 6088 7238 8886 | 0828 2150 3516 5317 6674 8725 |
| 0871 3282 4495 6152 7345 8932 | 0879 2338 3647 5324 6909 9017 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:27/03/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:180 | DAY - LION SERIES Dr No:39 |
|---|---|
| 1st Prize Rs.50000/- 126542 | 1st Prize Rs.50000/- 745845 |
| 2nd Prize Rs.7000/- 17594 | 2nd Prize Rs.7000/- 59632 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18509 25567 28564 39675 47290 | 12247 14684 24783 35063 35478 |
| 59375 74938 85742 90453 97323 | 58341 63280 73509 84342 96361 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0068 0237 1392 1599 4238 4555 4580 | 1566 1715 4899 5804 6256 7166 7271 |
| 5055 5374 9107 | 7731 8320 9471 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0060 1670 2326 4342 6461 6551 7920 | 0104 0808 2465 2723 3922 5079 6884 |
| 8710 9678 9875 | 8539 8970 9162 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 1528 3003 4922 6083 7535 8782 | 0008 1160 2940 3651 5750 7434 8470 |
| 0028 1643 3036 5068 6090 7536 8852 | 0268 1261 2983 3683 5842 7463 8623 |
| 0057 2012 3056 5223 6356 7797 8953 | 0466 1517 2987 3972 5955 7469 8839 |
| 0106 2021 3109 5289 6479 7907 9054 | 0483 1738 3128 4089 6022 7479 8938 |
| 0403 2064 3200 5295 6502 7919 9144 | 0517 1909 3146 4254 6172 7511 8954 |
| 0503 2310 3511 5300 6531 7921 9269 | 0539 1970 3278 4324 6183 7745 8988 |
| 0589 2322 3590 5522 6673 7993 9279 | 0556 2000 3302 4446 6571 7883 9179 |
| 0659 2379 3976 5536 6819 8110 9603 | 0587 2019 3345 4648 6592 7947 9230 |
| 0883 2446 4304 5559 6821 8127 9736 | 0653 2158 3371 4781 6823 7979 9462 |
| 0898 2737 4400 5598 6881 8160 9741 | 0658 2385 3525 4951 6961 8159 9964 |
| 0976 2780 4438 5687 7070 8473 | 0703 2430 3602 4992 7052 8285 |
| 0994 2825 4443 5772 7273 8495 | 1041 2464 3613 5065 7090 8332 |
| 1005 2880 4520 5800 7413 8558 | 1052 2485 3620 5174 7204 8348 |
| 1173 2934 4587 5943 7471 8682 | 1122 2558 3642 5185 7244 8390 |
| 1433 2964 4813 5961 7521 8737 | 1128 2699 3646 5604 7395 8464 |

# వెంకన్న దర్శన టిక్కెట్ల కోటాకు 'కోత'!

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న వేసవిసెలవులు, శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తరలిరానున్న అశేషసంఖ్య భక్తులను దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 15వతేదీ నుంచి జులై 15వరకు మూడునెలలు అన్ని రకాల దర్శన టిక్కెట్ల సంఖ్యను కుదించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. వేసవిసెలవుల్లో దేశవిదేశాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందనేది టిటిడి పెద్దల అభిప్రాయం. ఇప్పటికే కోవిడ్ పూర్తిగా నిర్వీర్యం కావడంతో గత ఏడాది ఏప్రిల్ నుంచి అశేషసంఖ్యలో తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ రద్దీని ముందుగానే అంచనావేస్తున్న టిటిడి అధికారులు ఈ ఏడాది వేసవిసెలవులు మొదలయ్యే ఏప్రిల్ 15నుంచి జులై 15వరకు సామాన్యభక్తులకు అధిక ప్రాధాన్యతకల్పించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా సిఫార్సులేఖలపై జారీచేస్తున్న విఐపి బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి బ్రేక్, పర్యాటకశాఖకు ఇస్తున్న ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, వర్చువల్ సేవలు, ఆన్‌లైన్‌లో,సిఫార్సులపై ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లునుకూడా తగ్గించే దిశగా టిటిడి అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏప్రిల్ 15వతేదీ తిరుమలలో జరగనున్న టిటిడి పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకుని అమలుచేస్తామని సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియాప్రతినిధుల సమావేశంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. భక్తుల సూచనలు పరిగణనలోనికి తీసుకుని ఏప్రిల్ 1నుంచి దివ్యదర్శనమ్ టోకెన్లు జారీచేస్తామని,వేసవిసెలవుల్లో సామాన్యభక్తులకు త్వరగా, వెంకన్న దర్శనమ్ కల్పించేందుకు అన్నిరకాల సిఫార్సులకోటా తగ్గిస్తామన్నారు. విఐపిలు కూడా రానున్న మూడునెలలు సిఫార్సులేఖలను తగ్గించాలని కోరారు. దీనివల్ల సామాన్యభక్తులు వెంకన్న దర్శనం కోసం ఎక్కువ సమయం వేచివుండకుండా త్వరితగతిన దర్శనం కల్పించడానికి అవకాశం కలుగుతుం దన్నారు. తిరుమలలో వసతి కల్పనకు సంబంధించి 7,500 గదులు ఉన్నాయని, ముఖగుర్తింపు సాంకేతికత ఆధారంగా గదులు కేటాయింపు జరుగుతుండటంతో 85శాతం గదులు సామాన్యభక్తులకు కేటాయిస్తు న్నామన్నారు. తిరుమలలో భక్తులకు సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉంచుతున్నా మన్నారు. వేసవిసెలవుల్లో భక్తుల రద్దీకి తగ్గట్లు సేవలందించేందుకు మరింతమందిఎక్కువగా శ్రీవారిసేవకుల సహాయం అందుకుంటామన్నారు. భక్తులకు అదనపు లడ్డూలు సిద్ధం చేస్తామన్నారు. వేసవిసెలవుల్లో ఇబ్బందులు లేకుండా సామాన్యభక్తుల దర్శనాలకు ప్రాధాన్యతనిస్తామని ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు. ఈ మీడియా సమావేశం లో డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, విజిఒ బాలిరెడ్డి, ఏసిఆర్ఒ నీలిమా,కేటరింగ్ అధికారి జిఎల్ఎన్ శాస్త్రి పాల్గొన్నారు.

## వడ్డీకాసులవాడికే జరిమానా!

≫చేయడం సంచలనంగా మారింది.

**ఆర్‌బిఐ జరిమానా చెల్లిస్తాం:టిటిడి:** దీనిపై తాజాగా సోమవారం మధ్యాహ్నం తిరుమలలో మీడియా సమావేశంలో ఆర్‌బిఐ వేసిన జరిమానాను కట్టిస్తామని ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. విదేశాల నుంచి త్వరలో ఎఫ్‌సిఆర్ఎ లైసెన్స్ కాలపరిమితి ముగియడంతో రెన్యూవల్ చేయమని కోరామన్నారు. వెంకన్న హుండీలో కానుకల ద్వారా టిటిడి ఖజానాలో 30కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీ ఉందని చెప్పారు.



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిటిడి చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి

# 21 రోజుల్లోనే భూ కేటాయింపులు

≫ తీసుకున్నామని ఆయా సెక్టర్లలో పెట్టుబడులు రాబట్టనున్నామని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, మెడికల్ డివైసెస్ తయారీ గ్రీన్ హైడ్రోజన్ రెన్యువబుల్ ఎనర్జీ రంగాలలో పెద్దఎత్తున పెట్టుబడులు రానున్నాయని ఆయన చెప్పారు. అదేవిధంగా డిఫెన్స్ ఎరోస్పెస్ రంగాలలో 15వందల కోట్ల రూపాయల జాయింట్ వెంచర్ ప్రారంభించనున్నామని మంత్రి తెలిపారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్లో పాల్గొన్న దేశ విదేశాలకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చారు అంటే.. రాష్ట్రంలోన సుస్థిర ప్రభుత్వం సంస్కరణలతో కూడిన పారిశ్రామిక విధానమే కారణమని ఆయన అన్నారు నూతన పారిశ్రామిక విధానంలో ఇటు ప్రభుత్వానికి పారిశ్రామిక వేత్తలకు ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి నూతన పారిశ్రామిక విధానం అద్దం పడుతుందని వివరించారు. ఉపాధి కల్పనకు పెద్దపీట వేశామని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని 947కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోబోతున్నమని తీరం వెంబడి పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టడంతో పాటు వీటిని ఆనుకుని సుమారు 48వేల ఎకరాలలో పోర్టు ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. రోడ్డు రవాణా వాడకాన్ని తగ్గించి జల రవాణాను ప్రోత్సహించనున్నామని ఆయన చెప్పారు. ఇదిలా వుండగా పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ కింద కొత్త ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నట్లు అమర్నాథ్ తెలియజేశారు. ఇప్పటికే శ్రీ సిటీ ఇండస్ట్రీయల్ పార్క్ ప్రపంచానికి ఒక ఉదాహరణగా నిలిచిందని ఆయన అన్నారు. అలాగే ప్రైవేట్ ఎం ఎస్ ఎం ఈ పార్కులను అభివృద్ధి చేయనున్నామని కూడా మంత్రి చెప్పారు. ఇతర రాష్ట్రాలు, దేశాలు ఆశ్చర్యపోయే విధంగా మన రాష్ట్రంలో సరికొత్త ప్రొడక్షను తీసకురానున్నామని ఆయన చెప్పారు.ఐటీ రంగంలో మాదిరిగా వాక్ టు వర్క్ కన్సెప్ట్‌ని మిగిలిన పరిశ్రమలకు తీసుకురానున్నామని ఆయన చెప్పారు. ఇన్నోవేషన్ రంగాన్ని ప్రోత్సహించేందుకు విశాఖలో ఐ స్పేస్ పేరుతో ఐకానిక్ టవర్ను నిర్మించనున్నామని తెలియజేశారు. కాగా రాష్ట్రంలోని వేర్ హౌసింగ్ కు పరిశ్రమల హోదా కల్పిస్తూ నూతన పారిశ్రామిక విధానంలో దానిని పొందు పరిచామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో లోకాస్ట్‌లో రిష్క్ బిజినెస్ ప్రధానంగా పాలసీని తీసుకువస్తున్నామని అమర్నాథ్ వివరించారు. ఈ పారిశ్రామిక విధానాన్ని సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ మాట్లాడుతూ పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్లోనే ఎందుకు ఏర్పాటు చేయాలి?ఇక్కడ ప్రత్యేకతలు ఏమిటి? తదితర అంశాలు పారిశ్రామికవేత్తలకు తెలిసే విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని రుపొందించామని పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ అన్నారు. ఏపీ పారిశ్రామిక విధానం, ఈ రంగంలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు బాగున్నాయని కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని ఆయన వివరించారు. రాష్ట్రంలోని పారిశ్రామిక విధానంపై ఆరా తీసిన తర్వాతే పారిశ్రామికవేత్తలు 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా ఏ దేశాలకు ఏఏ వస్తువులు అవసరమవుతాయి అన్న సమాచారాన్ని సేకరించి అందుకు తగ్గట్టు ఉత్పత్తులను తయారు చేయాలని పారిశ్రామికవేత్తలకు ఆయన సూచించారు. పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుజనా మాట్లాడుతూ ప్లగ్ అండ్ ప్లే ఫెసిలిటీని కొత్త ఇండస్ట్రీయల్ పాలసీ ఆపరేషన్ గైడ్‌లో లైన్లలో లో పొందుపరిచామని చెప్పారు. నూతన పారిశ్రామిక విధానంలో పోర్టు ఆధారిత పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ సలహాదారు శ్రీధర్ శ్రావణి షిప్పింగ్ అధినేత సాంబశివరావు, ఏపీ ఐడిసి చైర్పర్సన్ బండి పుణ్యశీల, సిఐఐ వైస్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దర్యాప్తు ఇంకా ఎంతకాలం?

≫ మారిందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. హత్యకు గల ప్రధాన కారణాలు,ఉద్దేశాలు ముందు సిబిఐ బయట పెట్టాలని ఆదేశించింది.ఎన్నాళ్ళు నుంచి విచారిస్తున్నారు.హత్యకు కారణాలు గురించి ఏమీ తెలుసుకున్నారో వెల్లడించండని ప్రశ్నించింది.ఈ కేసులో సిబిఐ దర్యాప్తు అధికారి ఎం చేస్తున్నారు.ఆయనను వెంటనే మార్చండి.ఇంకో అధికారిని నియమించండంటూ ఆదేశించండి.కాదు ఇప్పుడున్న అధికారినే విచారణ అధికారిగా కొనసాగించాలనుకుంటే అలానే చేయండి,కేసు దర్యాప్తు ఎందుకు జాప్యం అవుతుందో వెల్లడిం చాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది.ఈ కేసులో సిబిఐ డైరెక్టర్ నుంచి ఒక కీలక నిర్ణయం తీసుకోవాలని కోరింది.సీబీఐ దాఖలు చేసిన సీల్డ్ కవర్ నివేదిక ఆసాంతం చదివామని ధర్మాసనం పేర్కొంది. కేసు అంతా రిపోర్టులో రాజకీయశత్రుత్వంతో జరిగిందని రాసారని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.మేరిట్స్ మీద ఎటు వంటి ఉత్తర్వులు ఇవ్వడం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది.ఈ కేసు విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

28-3-2023 మంగళవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర

సప్తమి రా.08-24; మృగశిర సా.06-59

వర్జ్యం తె.04-05 ల 05-49

రా.కా. మ.3-00 ల 4-30 వ

యమగండం ఉ.9-00 ల 10-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రముఖులను సందర్శిస్తారు. రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

**వృషభం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**మిథునం:** ఆరోగ్యం బాగుంటుంది. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**కర్కాటకం:** ఉద్యోగులకు స్థానచలనం. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**సింహం:** వ్యాపారులకు బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** సామాన్య ధన లాభం. మానసిక అలసటకు లోనవుతారు.

**తుల:** శుభ కార్య ఆలోచనలు ఫలిస్తాయి. సంతాన ప్రాప్తి. ఆర్థికంగా బాగుంటుంది.

**వృశ్చికం:** విద్యార్థులకు శ్రమ అధికం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. బంధువులను కలుసుకుంటారు.

**మకరం:** సామాన్య ధన లాభం. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** వృధా కాలక్షేపం చేస్తారు. కుటుంబ సౌఖ్యం. చర్చలు ఫలిస్తాయి.

**మీనం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నకిలీ పోలీసు అరెస్టు

### ఎస్ఐ టి.జి.నరేంద్రప్రసాద్ వెల్లడి



రాజవొమ్మంగి పోలీసులు పట్టుకున్న నకిలీ పోలీసు

**రాజవొమ్మంగి, మార్చి 27. ప్రభాతవార్త:** పోలీసు అంటూ నమ్మించి మోటార్ బైక్లను చోరీ చేస్తున్న నకిలీ పోలీసును అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం డివిజన్ రాజవొమ్మంగి పోలీసులు సోమవారం రాజవొమ్మంగి శివారున పట్టుకుని అరెస్టు చేసి రంపచోడవరం కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారని ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 23 తేదీన రాజవొమ్మంగి పోలీసులకు కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన దూరి వేణుప్రసాద్ తన మోటార్బైక్ ను పోలీసు అంటూ ఈనెల 23 తేదీన చోరీ కాబడిందని ఫిర్యాదు చేసారన్నారు. 27తేదీ రాజవొమ్మంగి గ్రామశివారున మోటార్బైక్తో నకిలీపోలీసు అయిన కాకినాడ జిల్లా శంఖవరం మండలం వేళంగి గ్రామానికి చెందిన వెలుగుల వెంకటరమణను పట్టుకున్నామన్నారు, అరెస్టు కాబడిన ముద్దాయి గతంలో కాకినాడ, నక్కపల్లి, శ్రీకాకుళం, ఏలూరు, సత్తెనపల్లి ప్రాంతాల్లో 20 మోటార్ బైక్లను పోలీసు అంటూ చోరీ చేసి పట్టుబడి జైలు శిక్షను అనుభవించడం జరిగిందని ఎస్ఐ గోపి నరేంద్రప్రసాద్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో హెడ్కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్లు చంద్ర, బాలాజీలు విధులను నిర్వహించారు.

# నేటి నుంచి విశాఖలో జి-20 వర్కింగ్ గ్రూప్ సమావేశాలు



**విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త:** జి-20 ఇండియన్ ప్రెసిడెన్సీలో రెండవ జి-20 ఇన్ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ (ఐడబ్ల్యుజి) సమావేశాలు 2023 మార్చి 28, 29 తేదీల్లో విశాఖ పట్నంలో జరుగుతాయి. జి-20 సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలు, అంతర్జాతీయ సంస్థల నుంచి దాదాపు 63 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది. భారత జి-20 ప్రెసిడెన్సీలో 2023మౌలిక సదుపాయాల ఎజెండాపై చర్చిస్తారు. దీనికి జనవరి 2023లో పూణేలో జరిగిన మొదటి సమావేశంలో జరిగిన చర్చలను సమీక్షిస్తారు. అదేవిధంగా జి-20 ఇన్ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ కు సంబంధించిన వివిధ అంశాలపై చర్చ జరుగుతుంది. ఇందులో మౌలిక సదుపాయాలను త్వరితగతిన అభివృద్ధి చేయడంపై నిర్ణయాలు ఉంటాయి. నాణ్యమైన మౌలిక సదుపాయాల పెట్టుబడిని ప్రోత్సహించడం, మౌలిక సదుపాయాల పెట్టుబడి కోసం ఆర్థిక వనరులను సమీకరించడానికి వినూత్న సాధనాలను గుర్తించడానికి ప్రాధాన్యత ఇస్తారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ ఫలితాలు జి-20 ఫైనాన్స్ ట్రాక్ ప్రాధాన్యతలకు దోహదం చేస్తాయి. మౌలికసదుపాయాల అభివృద్ధిని ఈ సమావేశాలు ప్రోత్సహిస్తాయి. ఇండియన్ జి-20 ప్రెసిడెన్సీ యొక్కథీమ్ ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు అనే అంశంపై చర్చిస్తారు. చర్చల కేంద్రఎజెండా, ఇది స్థితిస్థాపక పట్టణ కలుపుకుని, స్థిరంగానిర్మించడం జరుగుతుంది. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో ప్రతినిధుల కోసం పలుఅధికారిక సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అధికారిక చర్చలతోపాటు, ప్రతినిధులు విశాఖపట్నం యొక్క గొప్ప సంస్కృతి, అందమైన ప్రకృతి దృశ్యాలను వీక్షించే అవకాశం కల్పిస్తారు.



ఒంటిమిట్ట కోదండరామస్వామి కల్యాణానికి సీఎం జగన్ను ఆహ్వానిస్తున్న టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి కల్యాణానికి సిఎం జగన్కు ఆహ్వానం

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని ఆయన నివాసంలో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డిలు సోమవారం కలిసారు.స్వామి వారి కల్యాణోత్సవాలకు సీఎం జగన్ సతీసమేతంగా హాజరు కావాలని కోరారు.శ్రీ కోదండరామస్వామి కల్యాణ మహోత్స ఆహ్వాన శుభపత్రికను సీఎం జగన్కు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డిలు అందజేసారు.ఏప్రిల్ 5వ తేదీన రాత్రి 8గంటల నుంచి 10గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం జరుగుతుంది.ఈ నెల 30వ తేదీ నుంచి ఏప్రిల్ 9తేదీ వరకు ఒంటిమిట్టలో శ్రీరామనవమి సందర్భంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక విశిష్టత ఉంది.అన్ని రామాలయాల్లో మాదిరిగా ఇక్కడ శ్రీరామనవమి రోజున స్వామి కల్యాణం జరగదు.ఇది సంప్రదాయంగా వస్తున్న కార్యక్రమం.శ్రీరాముని కల్యాణం ప్రత్యేక సుముహర్తాన్ని అనుసరించి బ్రహ్మోత్సవాల్లో అంతర్భాగంగా జరుగుతుంది.రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ సరిహద్దు జిల్లాల నుంచి ఒంటిమిట్టలో శ్రీరాముని కల్యాణానికి పెద్ద సంఖ్యలో హాజరవుతారు.

# దర్శనాల్లో చిన్నచిన్న తప్పిదాలుంటే రాజకీయం చేయడం తగదు

### అన్నా రాంబాబు వ్యాఖ్యలపై సొంతపార్టీ ఎమ్మెల్యే వాసుబాబు కౌంటర్

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిబంధనలకు అనుగుణంగా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, అధికారులు తిరుమలకు వచ్చి శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోవాలిగానీ, చిన్నచిన్న తప్పిదాలు ఉంటే రాజకీయం చేయడం తగదని సొంతపార్టీ వైసిపి ఎమ్మెల్యే వాసుబాబు ,ఆ పార్టీ ఎమ్మెల్యే అన్నారాంబాబు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చాడు. తిరుమల పవిత్రత కాపాడాలని, రాజకీయనాయకులు మంచిగా ప్రవర్తించాలన్నారు. అంతేగానీ దర్శనాల విషయంలో రాద్ధాంతం చేసి, రాజకీయంగా వ్యాఖ్యలు చేయకూడదన్నారు. సోమవారం ఉదయం వైసిపి ఎమ్మెల్యే వాసుబాబు కుటుంబంతో తిరుమలకుచేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. సామాన్యభక్తులకు టిటిడి చక్కటి దర్శన సౌకర్యం కల్పిస్తోందన్నారు.

# కాలినడక భక్తులకు 'దివ్య' దర్శనం షురూ!





### ఏప్రిల్ 1నుంచి రోజుకు 15వేల టోకెన్లు జారీ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశవిదేశాల్లోని హిందూ భక్తులు తమకు ఏదేని ఆపదకలిగినా, కష్టాలు ఎదురైనా....ఇబ్బందుల నుంచి గట్టెక్కితే కాలినడకన తిరుమలకు వస్తామని మొక్కుకుని, ఆపదలు తొలగిన తరువాత భక్తులు మొక్కుతీర్చుకునేందుకు తిరుపతి నుంచి అలిపిరి మెట మార్గంలోగానీ, చంద్రగిరి శ్రీవారిమెట్టుమార్గంలో కాలినడకన ఏడుకొండలకు చేరుకుంటున్నారు. ఇలా రోజువారీగా సుమారు 15వేలమంది నుంచి 20 వేల మంది వరకు సామాన్యభక్తులు మెట్ల మార్గంలో తిరుమలకు వస్తున్నారు. ఈ భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, అధికారులు శుభవార్త చెప్పారు. కాలినడకన కొండకు వస్తే త్వరగా, సాఫీగా సంతృప్తికర వెంకన్న దర్శనమ్ కల్పించేందుకు దివ్యదర్శనం' టోకెన్ల జారీని పునరుద్దరిస్తోంది. ఈ టోకెన్లు ఏప్రిల్ 1వతేదీ శనివారం వేకువ జాము నుంచి మంజూరుచేసేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారు. తిరుపతి అలిపిరి మెట్ల మార్గంలో రోజుకు 10వేల దివ్యదర్శనమ్ టోకెన్లు, శ్రీవారిమెట్లమార్గంలో రోజుకు 5వేల టోకెన్లు జారీ చేస్తారు. ఈ టోకెన్లు కాలినడకన మెట్ల మార్గంలో వచ్చే భక్తులు ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేనివారికే జారీచేసేలా సాఫ్ట్వేర్లో మార్పులు చేశారు. ఆధార్కార్డు ఆధారంగా జారీచేసే టిక్కెట్లు, టోకెన్లను సామాన్యభక్తులు అందుకుని ఇష్టదైవమ్ దర్శనం చేసుకునేలా కసరత్తు పూర్తి చేశారు. ఆ దిశగా కాలినడక భక్తులకు రోజుకు 15వేల టోకెన్లు జారీ చేస్తారు. వేసవిసెలవుల్లో ఈ టోకెన్లు భక్తులు అందుకుని కొండకు చేరుకుంటే మూడునాలుగుగంటల్లోపు గోవిందుడిని దర్శనం చేసుకునే భాగ్యం కలగనుంది. 2020ఏడాదిలో కరోనా వైరస్ వ్యాప్తితో భక్తులను తిరుమలకు అనుమతించడం నిలుపుదల చేశారు. దీంతో ఈ దివ్యదర్శనమ్ టోకెన్లు కూడా రద్దయ్యాయి. ఆ తరువాత భక్తుల విజ్ఞప్తుల మేరకు టిటిడి తాజాగా దివ్యదర్శనమ్ టోకెన్ల జారీని పునరుద్దరించింది. ఏప్రిల్ 1వతేదీ శనివారం ఉదయం నుంచి ఈ టోకెన్లు భక్తులు అందుకునేలా ఇఒ ధర్మారెడ్డి ఆదేశాలిచ్చారు. తిరుమలకు వచ్చే సామాన్యభక్తుల సౌకర్యార్థం టిటిడి అధికప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఇఒ తెలిపారు.గతంలో రోజువారీగా 15వేలమందికి పైగా భక్తులు కాలినడకన వచ్చేవారు. ఇక వారాంతం శుక్ర,శని,ఆదివారాల్లో నడకమార్గాల్లో20వేలమంది భక్తులు సంఖ్య దాటిన సందర్భాలు ఉన్నాయి.

**భక్తుల మనోభావాలకు అనుగుణంగా:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తుల మనోభావాలకు అనుగుణంగా కాలినడక భక్తులకు దివ్యదర్శనమ్ టోకెన్లను టిటిడి పునరుద్ధరించింది. ఈ టోకెన్లు అందుకున్న భక్తులకు స్వామివారి దర్శనానంతరమ్ ఒక ఉచిత లడ్డూ అందుకునే వెసలుబాటు కలుగుతుంది. గతంలో లాగా కాలినడక భక్తులకు 20రూపాయలు సబ్సిడీతో రెండు లడ్డూలు, 70 రూపాయలకు 4లడ్డూలు అందుకునే విధానాన్ని రద్దుచేసిన విషయం విదితమే. అయితే వెంకన్న భక్తులు మాత్రం తమ మొక్కుబడుల్లో భాగంగా కాలినడక మొక్కులు తీర్చుకునే విశ్వాసంతోనే తిరుమలకు చేరుకుంటామని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్1వతేదీ నుంచి జారీకానున్న 15వేల దివ్యదర్శనమ్ టోకెన్లు సామాన్యభక్తులు అందుకునే విధంగా టిటిడి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది.

# ఉండవల్లి శ్రీదేవి నమ్మక ద్రోహం చేసారు: మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** తాడికొండ ఎమ్మెలే ఉండవల్లి శ్రీదేవిది నమ్మక ద్రోహమని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆరోపించారు. ఆమెకు నియోజకవర్గంలో ఆదరణ తగ్గిందన్నారు.నియోజకవర్గంలో ప్రజల మధ్యకు ముఖ్యంగా గడప,గడపకు వెళ్లలేని పరిస్థితి అన్నారు.ఆమెకు టిక్కెట్లు వచ్చే ఎన్నికల్లో ఇవ్వడం సాధ్యపడే పరిస్థితి కాదని పార్టీ అంతర్గత సమావేశాల్లో సీఎం జగన్ స్పష్టంచేసారన్నారు.పద్ధతి మార్చుకుని ప్రజల వద్దకు వెళ్లాలని చెప్పారన్నారు.ఆమెకు సీఎం జగన్ ఇచ్చిన గౌరవం, ప్రాధాన్యతను మరిచిపోయి ఇప్పుడు మాట్లాడుతున్నారన్నారు.ఉండవల్లి శ్రీదేవి శాసనమండలి ఎన్నికల్లో నమ్మక ద్రోహం చేసింది కాక, అవమానించారంటూ అసత్యాలు మాట్లాడుతున్నారన్నారు.ఆమె పట్ల నియోజకవర్గంలో ప్రజల్లో ఎలాంటి అబిప్రాయం ఉందో సీఎం జగన్ నేరుగా ఆమెకే తెలిపారన్నారు.చంద్రబాబు గురించి పదే,పదే మాట్లాడాలన్న చికాకు అన్పిస్తుందన్నారు.అతని చరిత్ర అంతా కొనుగోలు రాజకీయమేనని నాని ఆరోపించారు. చంద్రబాబు అంటేనే నయవంచన,నమ్మకద్రోహం, వెన్నుపోటు అని అభియోగించారు.



# అశోక్బాబు మాతృమూర్తి కోటమ్మకు జగన్ నివాళి

### వరికూటి కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఎం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** వైకాపా కొండపి నియోజకవర్గ ఇంఛార్జీ వరికూటి అశోక్బాబు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి వరికూటి అమృతపాణిల మాతృమూర్తి అయిన వరికూటి కోటమ్మకు సోమవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి ఆమె పార్థీవదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఆయన ఘనంగా నివాళ్లులర్పించారు. అనంతరం వరికూటి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి పార్టీ అండగా ఉంటుందని జగన్ వారికి భరోసా కల్పించారు. అశోక్బాబు తల్లి దివంగత కోటమ్మ ఈనెల 25న వయోభారంతో మృతిచెందిన సంగతి తెలిసిందే. సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తుల మధ్య ఆమె అంత్యక్రియలు వారు ఘనంగా కారుమంచి గ్రామంలో నిర్వహించారు. తొలుత ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మండలంలోని కారుమంచి గ్రామంలో గల జడ్పీహైస్కూల్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన హెలిఫాడ్ వద్దకు రాగానే జిల్లాకు చెందిన మంత్రులు అయిన జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర సాంఘికసంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డితో పాటు ఎమ్మెల్యేలు అయిన బాలినేని శ్రీనివాసరెడ్డి, కరణం బలరామకృష్ణమూర్తి, అన్నా రాంబాబు, టీజేఆర్ సుధాకర్బాబు, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత, చీరాల వైకాపా ఇంఛార్జీ కరణం వెంకటేష్, జడ్పీచైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి, కలెక్టర్ దినేష్కుమార్, ఎస్పీ మలికాగర్గ్, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, కొండపి నియోజకవర్గ నాయకులు తదితరులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జగన్ హెలిప్యాడ్ నుండి నేరుగా గ్రామంలోని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అంకమ్మ గుడి వద్ద టెంటు వద్ద ఏర్పాటు చేసిన కోటమ్మ పార్థివ దేహానికివచ్చి నివాళ్లులర్పిచారు. కొండపి నియోజకవర్గ వైకాపా ఇంఛార్జీ వరికూటి అశోక్బాబు తల్లి పార్థివదేహాన్ని సందర్శించడానికి వచ్చినందుకు కొండపినియోజకవర్గ వైకాపా శ్రేణులు ఆనందోత్సవాల వైకాపా పార్టీకి, కొండపి నియోజకవర్గానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వైకాపా శ్రేణులు ఆకాంక్షించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య సీఎం జగన్ పర్యటన సోమవారం కారుమంచిలో కొన సాగింది. ఈ పర్యటన కార్యక్రమంలో జిల్లా జేసీ అభిషిక్త్ కిషోర్, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్కుమార్, ఒంగోలు డీఎస్పీ నాగరాజు, దిశ డీఎస్పీ పల్లంరాజుతోపాటు సీఐలు, ఎస్సైలు భారీగా పోలీసులు కొండపి నియోజకవర్గంతోపాటు జిల్లా నలుమూలల నుండి వైకాపా ముఖ్య నాయకులు, వైకాపా శ్రేణులు, అధికారులు, ప్రజలు భారీగా జగన్ పర్యట నలో పాల్గొన్నారు.

# రూ.18కోట్లతో భక్తుల రవాణాకు 10 'విద్యుత్ ధర్మరథాలు'

### తిరుమలఅంతటా ఉచిత బస్సుల సేవలు

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై పర్యావరణ పరిరక్షణ వాహనకాలుష్యం తగ్గించడానికి ప్రత్యామ్నాయంగా విద్యుత్తో నడిచే 'ధర్మరథాలు' ఉచిత విద్యుత్ బస్సులను తిరుమల తిరుపతి దేవస్థానం అందుబాటులోకి తీసుకు వచ్చింది. హైదరాబాద్ మెఘా సంస్థ 18కోట్ల రూపాయలు విరాళాలతో 10 విద్యుత్ బస్సులను ఉచితంగా అందించింది. సోమవారం మధ్యాహ్నం ఈ ధర్మ రథాలను రాంభగీచా అతిది.గృహాల వద్ద టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, ఒలెక్ట్రా సంస్థ సిఎండి కెవి ప్రదీప్, రవాణా జిఎం శేషారెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. టిటిడి సిఇ నాగే శ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్రెడ్డి, తిరుమల అదనపు ఎస్పి ముని రామయ్య, టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ విద్యుత్ ధర్మరథాలు ఏప్రిల్ 15వతేదీ నుంచి భక్తులకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ బస్సులను నడిపేందుకు టిటిడి డ్రైవర్లకు తగిన శిక్షణ, తిరుమలలోని వర్కుషాప్ సమీపంలో విద్యుత్ బస్సులకు ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కూడా



హైదరాబాద్కు చెందిన మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ చర్యలు తీసుకుంటుం దన్నారు మొదటి దశలో తిరుమలలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు 35కార్లు విద్యుత్తో నడిచేవి ఇచ్చా మన్నారు. ఆ తరువాత ఆర్టీసి యాజ మాన్యం 60బస్సులను విద్యుత్తో నడిచేవి అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ బస్సులు ఘాట్లో భక్తులను సాఫీగా, సురక్షితంగా ప్రయాణిస్తున్నాయని ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పచ్చజెండా ఊపి ప్రారంభించిన విద్యుత్ ధర్మ రథాల్లో టిటిడి అధికారులు ప్రయాణించి ప్రయోగాత్మకంగా పరిశీలించారు.

# ఇంటర్ పరీక్షాకేంద్రంలో చీఫ్ సూపరిండెంట్తో సహా 8 మంది ఇన్విజిలేటర్లు మార్పు

**రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం డివిజన్ రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షాకేంద్రంలో చీఫ్ సూపరిండెంట్తో బాటు 8 మంది ఇన్విజిలేటర్లు మార్పు జరిగిందని నూతన చీఫ్ సూపరిండెంట్ ఈపూరి ఈశ్వరప్రసాద్ సోమవారం తెలిపారు. స్థానిక కళాశాలలకు చెందిన లెక్చరర్లు ఇన్విజిలేటర్లుగా ఉండకూడదని ఉన్నతస్థాయి అధికారులు ఆదేశాల ప్రకారం ఈమార్పు జరిగిందని ఆయన అన్నారు. సోమవారం జరిగిన పరీక్షలకు 15 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని చీఫ్ సూపరిండెంట్ తెలిపారు.

# శ్రీరామనవమికి ముస్తాబవుతున్న మందిరాలు



సీతారాముల కల్యాణోత్సవం చిత్రం(ఫైల్)

**శ్రీకాళహస్తి, మార్చి 27 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తి పట్టణంలోనూ, పరిసర గ్రామాల్లో శ్రీరామమందిరాలు నవమి ఉత్సవాలకు ముస్తాబౌతున్నాయి.ఈ నెల 30 శ్రీరామనవమి కావటంతో గ్రామాల్లో సందడి నెలకొంది. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూడా శ్రీరాముని కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ ఏడాది కూడా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ సారథ్యంలో ఉత్సవాలు నిర్వహించనున్నారు.ఇందుకు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్బాబులు భారీ ఎత్తున నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.

**గ్రామాల్లో సందడే సందడి:** సాధారణంగా శ్రీరామనవమి ఉత్సవాల్ని పట్టణంలోనే కాకుండా పల్లెల్లో కూడా అంగరంగవైభవంగా నిర్వహించటం ఆనవాయితి. ఒక్కొక్క మందిరం పరిధిలోని అన్ని కుటుంబాల వారు భాగస్వాములుగా ఉభయాల్ని అందించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శ్రీరామనవమి అంటే పల్లెల్లో ఎక్కడ లేని సంబరాలు, పోటీలు పడి ఉత్సవాలు నిర్వహిస్తారు. అయితే రెండేళ్ళ పాటు ఈ సంబరాల్ని కోవిడ్ మింగేసింది. ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలుచేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నెహ్రూవీధిలోని శ్రీ పట్టాభిరామ మందిరంలో బ్రహ్మోత్సవాలుగా నిర్వహించటం ఆనవాయితి.ఈ ఉత్సవాల్ని నేడు నిర్వహించనున్నారు. ఇప్పటికే మందిరంను శుభ్రం చేసి చలువ పందిళ్ళు వేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో సుమారు 70 మందిరాలు ఉన్నాయి. ఒక్కొక్క మందిరంలో పురాతన కాలం నాటి సీతారామలక్ష్మణుల చిత్రపటాలున్నాయి. ఆ రోజుల్లోనే ఉభయదారులు చిత్రపటాల్లోని శ్రీరాముని చిత్రాల్ని బంగారు పూతతో తయారు చేయించుకున్నారు. వాటిని గుర్తించిన దొంగలు కొందరు చిత్రపటాల్ని తీసుకెళ్ళారు.

ఇటీవల కాలంలో సన్నిధివీధి, గాంధీవీధి, వైష్ణవకోనేరు వద్ద శ్రీరామమందిరాలు జీర్ణోద్ధారణ గావించారు. ఉత్సవాల్ని ప్రతి వీధిలోనూ ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. సన్నిధివీధి, అగ్రహా రంలోని మందిరంలో భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించటం జరుగు తుంది. దేవస్థానం సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ సీతారాముల కళ్యా ణాన్ని ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే వారు. ఇదో పండగ వాతావరణం చోటు చేసుకునేది. ఇప్పటికే రామమందిరాలు ముస్తాబు అయ్యాయి.

శ్రీకాళహస్తి పరిసర గ్రామాల్లో శ్రీరామనవమిని ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి గ్రామంలో రెండు మూడు రామమందిరాలుంటున్నాయి. ఇక్కడ ఉభయదారులు కూడా అధిక సంఖ్యలో ఉంటున్నారు.ప్రతి రోజూ రాత్రి వేళల్లో ఉభయదారులు పోటీలు పడి ఉత్సవాల్ని నిర్వహిస్తారు. కొన్ని గ్రామాల్లో 15రోజుల పాటు ఉత్సవాల్ని నిర్వహిస్తారు. ఏ రోజుకారోజు పోటీలుపడి సంబరాలు జరుపుతారు.ముఖ్యంగా పట్టాభిషేకం, కళ్యాణోత్సవం, వసంతోత్సవం అంటే పండగల కన్నా అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. శ్రీకాళహస్తిలోనిరామమందిరాల్లో చిత్రపటాలుంటే సన్నిధివీధిలో సీతారామలక్ష్మణ భరతశత్రుఘ్నుల విగ్రహాల్నితయారు చేసి పూజలు జరుపుతున్నారు.

**OFFICE OF THE RECOVERY OFFICER-II**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

**FORM – 17**
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
**NOTICE FOR SETTLING A SALE PROCLAMATION**
R.P. No. 994 of 2019 in OA No.306 of 2018
Canara Bank, Anaparthy Branch, East Godavari District
Versus
M/s SD Traders & Another

To
(CD-1) **M/s SD Traders,** D.No. 4 -76, Tarakarama Nagar, Tossipudi, Bikkavolu Mandal, East Godavari District.
(CD-2) **Sri T. Rajasekhar Reddy, S/o Sri Venkata Krishna Reddy,** D.No. 4-152/2, Padalapaka Village and Panchayat, Bikkavolu Mandal, East Godavari District.

Whereas in execution of Recovery Certificate dated 16.07.2021 in O.A. No.306/2018 for Rs.37,66,251/- with further interest @ 12.55% p.a. with monthly rests from 14.02.2018 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

**SCHEDULE PROPERTY**
**SCHEDULE-A:** The RCC Slab Ground floor, first floor building bearing Door No. 4-152/2 is situated in R.S No. 223/2 of Pandalapaka Village and Grampanchayat, Biccavolu Mandal, Biccavolu S.R.O, E.G. District A.P., Bounded by:- East: 40 ft building of Tetali Kamaraj reddy, West: 40 ft Road, North: 36 ft way, South: 36 ft Land of Tetali Kamaraja reddy.
**Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 22nd Feb, 2023**
**(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer-II**
**Debts Recovery Tribunal, Visakhapatnam**

# ద్రగ్స్ కట్టడికి పక్కా చర్యలు

### అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ ఆదేశం

**చిత్తూరు, మార్చి 27 ప్రభాతవార్త:** డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై పక్కా చర్యలు తీసుకోవాలని అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ సోమవారం చిత్తూరు, తిరుపతి, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్లో డిఐజి రవిప్రకాష్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా కేసుల్లో తయారీ, సరఫరా, విక్రయం, కొనుగోలు వరకు సంబంధం వున్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కేసుల్లో పలు రకాల నిందితులు వుంటారని, ఈ వ్యవహారంలో కీలక నిందితులు ఎక్కడో వుంటారన్నారు. గంజాయి ఎక్కడో పండించి అమ్మేవారు, ఎక్కడో వుండి సరుకు రిసీవ్ చేసుకొనే వారు, ట్రాన్స్పోర్టు చేసిన వారితో పాటు లోకల్ పెడ్లర్స్ను నిందితులుగా చేర్చాలన్నారు. అలాగే కమర్షియల్ క్వాంటిటీ కేసుల్లో 20 కేజీల కంటే ఎక్కువ మోతాదులో గంజాయి వుంటే లోకల్గా విక్రయించే వారిని గుర్తించి ఇందుకు సంబం ధించిన కీలక నిందితులు ఎవరనే విషయంను కనిపెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. మూడు అంతకంటే ఎక్కువ ఎన్డిపిఎస్ కేసుల్లో నిందితులున్న వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలన్నారు. అలాగే చెక్పోస్టులు, ప్రత్యేక దాడులు నిర్వహించి మాదకద్రవ్యాలు కట్టడికి చర్యలు తీసుకో వాలన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్లో చిత్తూరుజిల్లా ఎస్పీ రిశాం త్రెడ్డి, శ్రీసత్యసాయి,అనంతపురం జిల్లాల ఎస్పీలు పాల్గొన్నారు.



# బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లుతెరవాలి

### కాంగ్రెస్పార్టీ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

**విజయవాడ, మార్చి 27, ప్రభాతవార్త :** బిజెపి ప్రభుత్వం రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో లెనిన్ సెంటర్లో సోమవారం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఇప్పటికైన ప్రభుత్వం కళ్ల తెరవాలని ఆయన హితవు పలికారు. సస్పెండ్ చేసిన రోజునే రాహుల్ గాంధీని క్వార్టర్స్ కూడా ఖాళీ చేయమని చెప్పడం దుర్మార్గపు చర్య అని రుద్రరాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, లీగల్ సెల్ ఛైర్మన్ వి. గురునాథం, పి.వై కిరణ్, గొల్లకృష్ణ, లామ్ తాంతియా కుమారి మేడా సురేష్, మీసాల రాజేశ్వరరావు తదితరులు పాల్గొని కాగడాల ప్రదర్శనను విజయవంతం చేశారు.





**FORM NO.14**
{See Regulation 33(2)}
**OFFICE OF THE RECOVERY OFFICER**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
RC/37/2022 02-03-2023
Canara Bank (e-Syndicate Bank), Devichowk Branch, Rajahmundry, E.G. Dist
Versus
Smt. Vandanapu Aparna & Others

To
(CD-1) **Smt. Vandanapu Aparna, W/o Rakesh Kumar,** H No. 8-18-2, Main Road, Burugupudi Village, Korukonda Mandal, E.G.District-533104.
(CD-2) **Sri Vandanapu Rakesh Kumar, S/o Gopala Krishna,** H No. 8-18-2, Main Road, Burugupudi Village, Korukonda Mandal, E.G.District-533104.
(CD-3) **Sri Inumurthi Bharat Kumar, S/o Nageswara Rao,** D.No. 18-23-8, Krishnanagar, Rajahmundry, East Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in OA/62/2021 an amount of Rs.42,39,625/- (Rupees Forty Two Lakhs Thirty Nine Thousand Six Hundred Twenty Five Only) along with pendentellite and future interest @ 9.65% p.a. with compounded monthly rests from 21/01/2021 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **13/04/2023** at **10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
**Given under my hand and the seal of the Tribunal, on this date: 02/03/2023**
**(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer**

వార్త


పోరాటం ద్వారానే ప్రగతి లభిస్తుంది. ప్రపంచంలోని తుఫానులు, ఒత్తిళ్ల ద్వారానే సత్ఫీలం ఏర్పడుతుంది.

-విల్‌డ్యూరాంట్

# రాబడికోసం భద్రతకు నీళ్లు!

దేశంలో రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చేది గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. 'ఏ నిమిషానికి ఏమి జరుగునోనన్నట్లు' ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలు పోతాయేమోనని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశంలో యేటా సగటున ఐదులక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు అంచనా. దేశవ్యాప్తంగా 2021లో మొత్తం నాలుగు లక్షల పన్నెండువేలకుపైగా రహదారి ప్రమాదాలు చోటుచేసుకోగా వీటిలో లక్షయాభైనాలుగువేల మంది మరణించారు. మరో మూడులక్షల ఎనభైనాలుగు వేల మందికిపైగా గాయపడినట్లు జాతీయ నేరగణాంక సంస్థ (ఎన్‌సిఆర్‌బి)స్పష్టం చేసింది. మృతుల్లో దాదాపు డెబ్బైవేల మందికిపైగా ద్విచక్ర వాహనదారులేనని వివరించింది. కారు ప్రమాదాల్లో ఇరవైయాడువేల ఐదువందల మందికిపైగా మరణించగా, లారీ,భారీ వాహనాల ప్రమాదాల్లో పద్నాలుగువేల ఆరువందల మంది మృత్యువాత పడినట్లు ఎన్‌సిఆర్‌బి నివేదిక వెల్లడించింది. ఆ యేడాది ద్విచక్రవాహనాల ప్రమాదాల్లో అత్యధికంగా తమిళనాడులో ఎనిమిదివేల రెండువందల యాభైమందికిపైగా మరణించారు. దేశంలో జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ, శరవేగంగా సాగుతున్నది. కొన్ని ప్రాంతాల్లో ఆరు,ఎనిమిది వరుస రహదారులు కూడా నిర్మిస్తున్నారు. మరోపక్కన అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో మెరుపు వేగంతో ప్రయాణించే సామర్థ్యం ఉన్న వాహనాలు అందుబాటులోకి వస్తున్నాయి. దీంతో వాహనాలపై వేగం నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురవుతున్నారనే ఆ నివేదిక వెల్లడించింది. రహదారిప్రమాదాల అత్యంత ప్రమాదకరంగా పరిణమించిన దేశాల జాబితాలో ప్రస్తుతం ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలిచింది. రెండు,మూడు స్థానాల్లో నిలిచి చైనా, బ్రెజిల్ దేశాల్లో రోడ్డుప్రమాదాల మృతులను కలిపి లెక్కించినా వాటి సంఖ్య లక్షలోపేఉంది. గత పదేళ్లలో దాదాపు పదిహేను లక్షల మందికిపైగా కేవలం ప్రమాదాల్లోనే మృతిచెందారు.ఇక క్షతగాత్రుల సంఖ్యకు అంతేలేదు. యేటా నాలుగైదు లక్షలమంది ఈ ప్రమాదాల్లో క్షతగాత్రులవుతున్నారు. గాయపడిన వారు కొందరు శాశ్వతంగా అంగవికలురై మంచానికే పరిమితమై కుటుంబానికి భారమవుతున్నారు. అభివృద్ధికి సోపానాలైన రోడ్లే మృత్యుమార్గాలై మానవాళిని కబళిస్తుంటే ప్రమాదాలను నివారించలేమా? ఇందుకు ఎవరు బాధ్యులు? లోపం ఎక్కడున్నది? అనే ప్రశ్నలకు జవాబులు అందరికీతెలిసినా ఆకోణంలో చర్యలు తీసుకోలేకపోతున్నారు. ప్రమాదాల నివారణకు అడపాదడప ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. అధ్యయనాలు జరిగాయి. నివేదికలు తెప్పించుకున్నారు. కారణాలు ఏమిటో, కారకులు ఎవరో కూడా నిపుణులు అధ్యయనం చేసి రిపోర్టులు ఇచ్చారు. కానీ ఆ నివేదికలు అటకెక్కించారనే చెప్పాల్సి. ఎవరైన ముఖ్యులు చనిపోయినప్పుడు పెద్దసంఖ్యలో పేద ప్రజలు, కూలీనాలీ జనాలు రహదారి ప్రమాదాల్లో మరణించినప్పుడు వీటి గురించి చర్చించడం, చర్యలు తీసుకుంటున్నట్లు పునరావృతం కాకుండా చేస్తామని హామీలు ఇవ్వడం ఆనవాయితీగా మారిపోయింది. ఇది ఇప్పటినుంచి కాదు మూడు, నాలుగు దశాబ్దాలుగా జరుగుతూనే ఉంది. సమీక్షల మీద సమీక్షలు చేస్తున్నారు. ఆదేశాలు ఇస్తున్నారు.అవేమీ అమలుకు నోచుకోవడం లేదనే చెప్పాల్సి. ప్రమాదాలనివారణ విషయంలో చిత్తశుద్ధి ఉన్నట్లు కన్పించడం లేదు. ఎవరు ఎలాపోయినా, ఎంత మంది ప్రాణాలు అర్థాంతరంగా గాలిలో కలిసిపోయినా, ఎన్నిలక్షల కుటుంబాలు వీధిన పడినా ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. ఎన్నిసార్లు నిబంధనలను ఉల్లంఘించినా, కాలంచెల్లిన వాహనాలతోనూలను దండుకుంటున్నా తమకు డబ్బుకట్టే చాలునని అధికారులు వ్యవహరిస్తున్నారే మహా అయితే జరిమానా చెల్లిస్తే చాలు అనే ధీమాతో వాహనచోదకులు బరితెగిస్తున్నారు. ఖజానాకు డబ్బువస్తే చాలునన్నట్లు పాలకులు వ్యవహరిస్తున్నారు. ప్రమాదాల నివారణకు నిర్దిష్ట శాశ్వత చర్యలు చేపట్టని పాలకులు నిబంధనలను అతిక్రమించి, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారి నుండి జరిమానా వసూలు చేయాలనే అధికారులకు లక్ష్యాలను నిర్దేశిస్తున్నది.ప్రమాదాలు జరగకుండా చూడడంకంటే నిబంధనలను అతిక్రమించిన వారిపై కేసులు పెట్టి జరిమానాలు విధించడం తద్వారా ప్రభుత్వ ఖజానాకు రాబడి ఇబ్బడిముబ్బడిగా పెంచడమే లక్ష్యమైపోతున్నా ప్రభుత్వాల ఆదేశాలు ఇస్తున్నాయి. నెలనెలా ఎన్ని కేసులు పెట్టారో, ఎంత వసూలు చేయాలో లక్ష్యాలు నిర్దేశిస్తున్నది. గత నాలుగైదు యేళ్లుగా వరస్త రూపంలో వసూలు చేస్తున్న డబ్బు ఎన్ని రెట్లు పెరిగిందో మరెన్ని కోట్ల రూపాయలకు చేరుకున్నదో రికార్డులు చూస్తే విస్తుపోవాల్సి వస్తున్నది. ఇదే సమయంలో సంఖ్యలో సడేమియా అన్నట్లు కొందరు అధికారులు ఈ పేరుతో సొంత ఖజానాను నింపుకుంటున్నారు.దీంతో వాహనాల నివారణ అందుకూరణముయ్యే వాహనాల కట్టడి అనే లక్ష్యం నీరుగారిపోతుంది.మద్యం, మాదకద్రవ్యాలు కూడా మరొక ప్రధానకారణంగా చెప్పొచ్చు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు కళ్లుతెరవాలి. మద్యం సేవించో, లేక అలక్ష్యం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావనపోగొట్టాలి.అమెరికాలోనే కొన్ని దేశాల్లో లాగా మొదటిసారికే హెచ్చరిక, రెండోసారికి మూడు నెలల లైసెన్సు సస్పెన్షన్ ఆ తర్వాత కూడా అలాగే చేస్తే ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం వంటి నిబంధనలను అమలు చేయాలి.అందుకు అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి.

ఒక జెండా ఉంటే చాలు, జనాన్ని ఎక్కడకు కావాలంటే అక్కడకు తీసుకుపోవచ్చు.



థియోడర్ హెర్జల్

ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతి వ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.



థామస్ జఫర్సన్

## ప్రజావాక్కు

### ఇసుక అక్రమాలు!

రాష్ట్రంలో ఇసుకసరఫరాపై అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలకుల ఆర్భాటప్రచారం శృతిమించిపోయింది. అంతా పారదర్శకం, అవకతవకల్లేవు. అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారం వారం చిట్‌ఫండ్ కంపెనీ లెక్కన ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే గత తొమ్మిది నెలలుగా ఇసుక డబ్బు ప్రభుత్వ ఖజానాకు చేరని వైనం పత్రికల్లో వచ్చింది. దీనిపై పాలకుల్లో ఉలుకూ లపలుకూలేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నదీగర్భాల నుంచి అర్ధరాత్రి అక్రమతవ్వకాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి.పాలకపార్టీలోనే ఈ అక్రమదందాల్లో కొట్లాటలు నిత్యంపత్రికల్లో చూస్తున్నాం. ఇసుక అక్రమ లావాదేవీల్లో చిక్కుకొని ఆత్మహత్యలకుసైతం పాల్పడుతున్నవార్తలు వెలుగు చూస్తున్నాయి.గత ప్రభుత్వంపైఅసత్యఆరోపణలు చేసిబడాయి కబుర్లు చెప్పిన పెద్దలు ప్రస్తుత దుస్థితిపై పెదవి విప్పాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

రాష్ట్ర హైకోర్టులోనే కాకుండా లోకాయుక్త వద్దకు వేల కొలది ఫిర్యాదులు పరిష్కారం కోసం వస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించి ప్రజల సౌలభ్యంకోసం రాష్ట్ర లోకాయుక్త కర్నూల్‌తో పాటువిజయవాడ, విశాఖపట్నం నగరాల్లో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.అయితే 15నెలలు గడిచినా ప్రభుత్వం జోనల్ కార్యాలయాల ఏర్పాటు చేయలేదు. ఆ దిశగా ప్రయత్నాలు కూడా లేవు. పాలనా వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి సాధ్యమని చెబుతున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు. అలాగే లోకాయుక్త కార్యాలయంలో దాదాపు 70 పోస్టులు భర్తీ చేయాల్సి ఉన్నా గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, మురళినగర్, విశాఖపట్నం

### రాజధాని భూములు

రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పుని ఉల్లంఘిస్తూ అమరావతి ప్రాంతంలో భూముల ఇళ్లస్థలాలకు అమ్మకానికి పెట్టడం వివాదాస్పదం అవుతోంది. ప్రభుత్వం ఈ మేరకు ఇచ్చిన జి.ఓ. లు చెల్లుబాటు కావు.ఈ ప్రభుత్వం ఉండేది ఒక సంవత్సర కాలం మాత్రమే. కొత్త ప్రభుత్వం కోర్టు తీర్పుని గౌరవిస్తూ మాస్టర్ ప్లాన్‌ను అమలుపరిచే చర్యలు చేపడితే స్థలాలు కొన్నవారు చిక్కుల్లో పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు న్యాయపరమైన వివాదాలతో కోర్టుల సమీక్షకు వెళ్లడం చూస్తున్నాం.ప్రజలు ఇలాంటి వాటిలో అప్రమత్తంగా ఉండాలి

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రైతులను ఆదుకోవాలి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గత రెండురోజులుగా కురుస్తున్న భారీవర్షాలు, వడగళ్ల వానవల్ల అన్నిగ్రామాలలో వడగళ్లవానతో కోట్లాది రూపాయల నష్టం జరిగింది. కోతకి వచ్చిన మామిడి, మిర్చి,పత్తి, అరటిపండ్లతోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అకాల వర్షాలవల్లఅపారనష్టాన్నికలిగించింది. మిరప,వరి, మొక్కజొన్న, మామిడి, టమాటో,వరి, కూరగాయలు వంటి పంటలతోపాటు కొన్ని చోట్ల ఇండ్లు దెబ్బతిన్నాయి. పిడుగుపాటుకు సుమారు 13 దుక్కిటెద్దులు మరణించాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో అధిక నష్టం జరిగింది. నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అధికారులు పంట నష్టాల అంచనా వేయాలి. వ్యవసాయ,రెవెన్యూ వంటి శాఖల అధికారులు సర్వే నిర్వహించి,పంటనష్టాలు అంచనాలు తేలిన తర్వాత పరిహారం అందించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యేల కోటానుంచి రాష్ట్ర శాసనమండలికి సభ్యులను ఎన్నుకోవడానికి ఈ నెల 23వ తేదీన జరిగిన ఎన్నికల్లో నాలుగు అధికార పార్టీ సభ్యులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేశారని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అన్ని ఆధారాలతో రుజువైన తర్వాతే చర్య తీసుకున్నామని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు.అయితేరాజ్యాంగ,చట్ట నిబంధనల మేరకు ఓటింగ్ రహస్యంగాజరగాలి.ఎవరుఎవరికి ఓటు వేశారు అనేది బహిర్గతం కాకూడదు. అందుకు విరుద్ధంగా అధికార పార్టీ కోడింగ్ అమలు చేసి నిబంధనలకు వ్యతిరేకంగా అధికార దుర్వినియోగానికి పాల్పడింది. ఇందుకు బాధ్యులైన వారిపై ఎన్నికల సంఘం చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఫీజుల జులం

కార్పొరేట్ పాఠశాలలు ఇప్పుడు కొత్తగా నెలవారి ఫీజులపై కూడా ఫైన్‌లువిధిస్తుండడం దారుణం.నెలవారీ ఫీజుల చెల్లింపులు కొంత ఆలస్యమైతే ఫైన్ వసూలు చేస్తున్నాయి. ముఖ్యంగా వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఫైన్‌తోపాటు పూర్తి ఫీజు చెల్లించకుంటే విద్యార్థిని పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వబోమని హెచ్చరిస్తున్నాయి.కొన్ని ప్రైవేట్‌విద్యాసంస్థల అక్రమాలపై జిల్లా విద్యాశాఖాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు.ఫీజులపై పెనాల్టీలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాహుల్ అనర్హతలో రాజకీయ కోణం!

**నేర నిర్ధారణనుకాక, శిక్ష అమ లును మాత్రం నెల రోజులు వాయిదావేసి అప్పీలుకు వీలు కల్పించారు.ఆ వెనువెంటనే ఆగమేఘాలమీద పరిణామాలు సంభవించి, మరునాడే రాహుల్‌ను పార్లమెంటు సభ్యత్వం నుంచి అనర్హుడిగా లోక్‌సభసచివాలయం ప్రకటించింది. మొత్తం విషయంలో న్యాయ పరమైన వివాదాంశాలు అనేకం ఉన్నాయి.కానీ అంతా సజావుగానే జరిగిందనుకున్నప్పటికీ,రాహుల్‌ను ఎంపిగా తప్పించడానికి వ్యవస్థ లో ఎంతో ఆతృత, శ్రద్ధ, పట్టింపు,వేగం కనిపించాయి. రాజకీయ దృష్టితోనే ఇంత హడావిడి అనర్హత జరిగిందన్న అభిప్రాయం కలు గుతోందంటే అందులో అసహజం ఏమీలేదు. దీనికి బిజెపికిఉండే కారణం దానికి ఉందని వ్యాఖ్యానాలు వస్తున్నాయి.**



మన్నారం నాగరాజు

రాజకీయాల్లో హత్యలుండవు, ఆత్మహత్యలే ఉంటాయ్! అనే బలమైన నానుడి ఒకటి ఉంది. ప్రస్తుతం రాహుల్ గాంధీ ఉదంతంలో బిజెపి చర్యలు కూడా అందుకు నిదర్శనమని చెప్పవచ్చు. ఇలా సూరత్ కోర్టు తీర్పు రాగానే అలా ఆగమేఘాల మీద రాహుల్‌ను చట్టసభ సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించడంలో మోడీ ప్రభుత్వానికి ఉన్న ఆతృత అందరికి తెలిసిందే. గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో చేసిన ఒక వ్యాఖ్యలో కొందరు మోడీల మీద విమర్శ ఉన్నదా, అందరు మోడీల మీద నింద ఉన్నదా, నిజానికి మోడీలకు అంటూ ఒక గుంపు, కులం, కోవ ఉన్నాయా? ఈ ప్రశ్నల మీద రాజకీయ విశ్లేషకులు ఇంకా చర్చిస్తూనే ఉన్నారు.నేర నిర్ధారణనుకాక, శిక్ష అమలును మాత్రం నెల రోజులు వాయిదావేసి అప్పీలుకు వీలు కల్పించారు.ఆ వెనువెంటనే ఆగమేఘాలమీద పరిణామాలు సంభవించి, మరునాడే రాహుల్‌ను పార్లమెంటు సభ్యత్వం నుంచి అనర్హుడిగా లోక్‌సభసచివాలయం ప్రకటించింది. మొత్తం విషయంలో న్యాయ పరమైన వివాదాంశాలు అనేకం ఉన్నాయి.కానీ అంతా సజావుగానే జరిగిందనుకున్నప్పటికీ,రాహుల్‌ను ఎంపిగా తప్పించడానికి వ్యవస్థలో ఎంతో ఆతృత, శ్రద్ధ, పట్టింపు,వేగం కనిపించాయి. రాజకీయ దృష్టితోనే ఇంత హడావిడి అనర్హత జరిగిందన్న అభిప్రాయం కలుగుతోందంటే అందులో అసహజం ఏమీలేదు. దీనికి బిజెపికిఉండే కారణం దానికి ఉందని వ్యాఖ్యానాలు వస్తున్నాయి. ఆయన్ను పార్లమెంట్ నుంచి బయటికి పంపిస్తే ఇక లోక్‌సభలో గౌతమ్ అదానీ గురించి గట్టిగా నిలదీసే ఒక పెద్ద నాయకుడు ఉండడు. వేరే పార్టీ నాయకులు ఎవరూ అంత సాహసం చేయరు. చేసినా ఇటువంటి గతి పట్టిస్తామని మోడీసర్కారు ఈ వ్యవహారాన్ని తెరపైకి తీసుకొచ్చిందో తెలియదు. ఈ పరిణామం మాత్రం రాజకీయంగా బిజెపికి లబ్ధి చేకూరుస్తుందని ఎవరూ చెప్పలేరు. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ ప్రధానిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలుఉన్నాయి. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 499,500ల కింద రాహుల్‌పై కేసు నమోదైంది. ఈ సెక్షన్ల ప్రకారం సూరత్ దిగువ కోర్టులో నేరం రుజువైనట్టు తీర్పువచ్చింది.ఆ వ్యాఖ్యలు చేసినందుకు గాను ఆయనకు రెండేళ్ల జైలు శిక్షపడింది.రాహుల్‌ను దోషిగా గుర్తించి, తీర్పు ప్రకటించిన తర్వాత కోర్టు ఆయనకు బెయిలు ఇచ్చింది.పై కోర్టులో అప్పీలు చేసుకొనేందుకు 30 రోజుల గడువు ఇచ్చింది. రాహుల్‌పై ఫిర్యాదు దాఖలు చేసింది. బిజెపి ఎమ్మెల్యే పూర్ణేశ్ మోడీ అని అందరికి తెలిసిందే. నాలుగేళ్ల క్రితం నాటి ఒక క్రిమినల్ పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ కోర్టు తీర్పునివ్వడంతో, దాన్ని కారణంగా చూపిస్తూ ఎంపిగా ఆయనపై అనర్హత వేటు వేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 102(1), ప్రజాప్రాతినిధ్యం చట్టం 1951ప్రకారం రాహుల్ గాంధీని అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ నోటీసులు జారీ చేయడంతో వివాదం షురూ అయింది. కేరళలోని వాయనాడ్ నుంచి ఎంపిగా గెలుపొందిన రాహుల్‌తాజా పరిణామాల నేపథ్యంలో లోక్‌సభలో తన ప్రాతినిధ్యాన్ని కోల్పోవలసి ఉంటుంది. ప్రతిపక్ష పార్టీనేతలు, ఎంపిలు ఈ విషయంలో ఐక్యంగా పోరాడితేనే రేపు బిజెపియేతర పక్షాలు రాజకీయంగా బతికి బట్టకడతాయని చెప్పకతప్పదు. రాహుల్‌గాంధీ వంటి నేతనే సాంప్రదాయాలకు భిన్నంగా అనర్హుడిని బిజెపి ప్రభుత్వం చేసిందంటే ప్రాంతీయ పార్టీలు చిన్నాచితక పార్టీల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. సుమారు నాలుగు నెలల పాటు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్‌జోడో యాత్ర చేపట్టారు. ఈ యాత్రకు దేశంలోనేకాదు అంతర్జాతీయంగా మంచి పేరులభించింది.ఈ పాదయాత్రపైముఖ్యంగావిదేశీ మీడియా కూడా ఆసక్తి కనబరిచింది. జర్మనీకి చెందినప్రభుత్వ మీడియా ఛానల్ డిడబ్ల్యూ గత డిసెంబర్ రెండోవారంలో ఒక అద్భుత కథనం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ ఈ యాత్ర ద్వారా



రాహుల్ గాంధీ

ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, మతపరమైన సమస్యలను లేవనెత్తుతూ కోల్పోయిన రాజకీయ ప్రాబల్యాన్ని తిరిగి పొందాలని కోరుకుంటోంది. రాహుల్ గాంధీని మాస్‌లీడర్‌గా నిలబెట్టాలని కూడా అనుకుంటోంది. తన 100సంవత్సరాల సుదీర్ఘచరిత్రలో చాలావరకు భారత రాజీకయాలకు మార్గనిర్దేశం చేసిన రాజకీయపార్టీ ఇప్పుడు 2024 సాధారణ ఎన్నికలకు ముందు ఏదోఒక విధంగా పునరుజ్జీవం పొందడానికి ప్రయత్నిస్తోంది. ఒకప్పుడు భారత రాజకీయాలను శాసించిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం భారతదేశంలోని మొత్తం31రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో కేవలం మూడింటిలో మాత్రమే ప్రభుత్వాన్ని నడుపుతోంది. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ హిమాచల్‌ప్రదేశ్‌లలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఉంది.అదే సమయంలో తమిళనాడు,బీహార్,జార్ఖండ్‌లలో ప్రాంతీయ భాగస్వామ్య పార్టీలతో అధికారం పంచుకుంటోంది. గతంలో కూడా కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషించింది. అయితే ప్రతిపక్ష నేత కావడానికి కూడా కాంగ్రెస్‌కు ఎంపిలు లేకపోవడం, ఇదే తొలిసారి అని రాసింది. దాంతోపాటు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు జోయాహాసన్ ఇటీవల ప్రచురించిన తన పుస్తకం 'ఐడియాలజీ అండ్ ఆర్గనైజేషన్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్'లో కాంగ్రెస్ పతనాన్ని గత దశాబ్దంలో భారత రాజకీయాల్లో వచ్చిన విస్తృత మార్పులతో ముడిపెట్టారు.డిడబ్ల్యూతో హాసన్ మాట్లాడుతూ భారతదేశం గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచనకు హిందూ జాతీయవాదం ఒక ముఖ్యమైన సవాలుగా మారింది. గ్రౌండ్ రియాలిటీ గాని, వ్యూహాత్మకంగా చూసినా మతతత్వంతో కూడిన రాజకీయాల కలయిక కాంగ్రెస్ పార్టీకి ప్రయోజనాలు ఇవ్వదు. అటువంటి పరిస్థితుల్లో రాజకీయ ప్రత్యామ్నాయాన్ని సృష్టించాలి అని అభిప్రాయపడ్డారు.ఇండియాలో ఈ ఏడాది చాలా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.వాటిలో రాజస్థాన్,మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్ వంటి ముఖ్యమైన రాష్ట్రాలు కూడా ఉన్నాయి. గతంలో ఈ మూడు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ బిజెపి రాజకీయ వ్యూహం, కాంగ్రెస్ అంతర్గత విభేదాల కారణంగా కాంగ్రెస్ రెండు రాష్ట్రాల్లో మాత్రమే తన ప్రభుత్వాన్ని కాపాడుకోగలిగింది.ఈ ఎన్నికలు ముగిసిన కొన్ని నెలల అనంతరం 2024లో భారత్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఏదో విధంగాతమ పార్టీ పట్ల సామాన్య ఓటర్లలో ఉత్సాహం నింపాలని ప్రయత్నిస్తున్నారు. భారతదేశ 75 ఏళ్ల సుదీర్ఘ ప్రజాస్వామ్య రాజకీయ ప్రయాణంలో మూడింట రెండొంతులవరకు కాంగ్రెస్ పార్టీ దేశానికి నాయకత్వం వహించింది. దాదాపు 40 యేళ్ల పాటు భారతదేశాన్ని పాలించిన గాంధీ, నెహ్రూ కుటుంబం ఈ దేశానికి ముగ్గురు ప్రధానులను అందించింది. అయితే రాహుల్ నాయకత్వంలో అదేపార్టీ అసెంబ్లీ ఎన్నికల నుంచి సార్వత్రిక ఎన్నికల వరకు నిరంతర ఓటమిని చవిచూస్తోంది. ప్రస్తుతం భారత పార్లమెంటులో కాంగ్రెస్‌పార్టీ ఎంపిల సంఖ్య 53 మాత్రమే. అయితే బిజెపి ఎంపిల సంఖ్య 303గా ఉంది. వివిధ వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో గాంధీ కుటుంబం విఫలమైన తీరు స్థానికస్థాయిలో స్తబ్దతతోపాటు పెద్ద నాయకులు పార్టీని వీడేందుకు కారణమైందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అని కథనంలోరాశారు.ఇలాంటి పరిస్థితుల్లో తక్షణం అనర్హత వేటుపడకుండా తనను కాపాడగలిగే ఒక ఆర్డినెన్స్‌ను గతంలో రాహుల్‌గాంధీ వ్యతిరేకించిన విషయం తెలిసిందే.ఈరోజు లోక్‌సభ సభ్యత్వం విషయంలో తాను ఎదుర్కొంటున్న సంక్షోభం నుంచి రక్షించగలిగే ఒక ఆర్డినెన్స్‌ను పదేళ్లకిందట రాహుల్ గాంధీ వ్యతిరేకించారు. అసంబద్ధమైనదిగా రాహుల్ గాంధీ 2013 సెప్టెంబర్‌లో అభివర్ణించారు.ఈ ఆర్డినెన్స్‌లోనికొన్ని షరతుల ప్రకారం కోర్టులో దోషులుగా తేలిన తర్వాత కూడా ఎంపిలు, ఎమ్మెల్యేలపై తక్షణమే అనర్హత వేటు వేయరాదని ఆర్డినెన్స్‌లో పేర్కొన్నారు.ఆ సమయంలో కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడిగా రాహుల్‌గాంధీఉన్నారు. కళంకిత ఎంపిలు, ఎమ్మెల్యేలపై యూపిఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను అసంబద్ధమైనదిగా అభివర్ణించిన రాహుల్‌గాంధీ దాన్ని చింపి పారేయాలని అన్నారు.ఆర్డినెన్స్‌గురించి రాహుల్ మాట్లాడుతూ ఈ దేశంలోని ప్రజలు నిజంగా అవినీతిపై పోరాడాలనుకుంటే ఇలాంటి చిన్నచిన్న రాజీలను చేయకూడదు. ఇప్పుడు ఒక చిన్న రాజీకి తలొంచితే ముందుముందు అన్నిరకాల ఒత్తిడిలకు తలొగ్గాల్సి ఉంటుంది. ఆ తర్వాత యూపిఏ ప్రభుత్వం ఆ ఆర్డినెన్స్‌ను ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఈ ఆర్డినెన్స్‌కు ఆమోదం దక్కి ఉంటే ప్రస్తుత పరిస్థితుల్లో సూరత్‌కోర్టు తీర్పుకారణంగా రాహుల్ గాంధీ ఈ అనర్హత వేటు నుంచి బయటపడి ఉండేవారు. ●

# ఆర్థిక అసమానతలు తొలగేదెలా?

ఐ.ప్రసాదరావు

భారతదేశం అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుంది. దేశజాతీయ స్థూల ఉత్పత్తి రోజురోజుకు పెరుగుతూ,జిఎస్టీ రాబడి నెలకు దాదాపు లక్షాయాభైవేల కోట్ల రూపాయలకు చేరుతూ ఇన్‌కంటాక్స్ రిటర్న్లు పెరుగుతూ సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్న తరుణంలో మరోవైపు సెన్సెక్స్, నిఫ్టీ సూచి పెరుగుతున్నాయి. అయినా దేశంలో పేదరికం, ఆకలికేకలు, నిరుద్యోగం, అనారోగ్యం వెంటాడుతూ ఉన్నాయి. కనీస సౌకర్యాలు లేకపోవడం గమనార్హం. నేటికీ ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం నిర్వహించే మానవ అభివృద్ధి సూచికలో 2021-22లో 132 స్థానంలో భారత్ నిలుచుట గమనార్హం. దీనికి కారణాలు నేటి ప్రభుత్వాలు విశ్లేషణ చేయాలి. అధికార పక్షం క్రాస్ ఓటింగ్ ద్వారా తన బలాన్ని పోగొట్టుకున్న వానివలే,అంకెలు చూసుకొని అభివృద్ధి చెందినామని ప్రభుత్వాలు భావిస్తే బోర్లా పడ్డట్టే. కావున ఇకనైనా ప్రజల వాస్తవ జీవితాల్లో మార్పులు వచ్చే విధంగా ప్రభుత్వాలు కంకణం కట్టుకోవాలి. మానవ అభివృద్ధి సూచికలో ఫిన్లాండ్, స్వీడన్, నార్వే వంటి నార్డిక్ దేశాలు ముందంజలో ఎలా ఉంటున్నాయో ఏయే రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయో గ్రహించాలి. ఒకదేశం అభివృద్ధి విద్య,వైద్య రంగాలపై ఆధారపడి ఉంటుందనే విషయం మరువరాదు.గత రెండు సంవత్సరాలుగా వివిధ దేశాల్లో భారత్ ప్రపంచంలో చాలా వెనుకబడి ఉన్నట్లు అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయి. పేదరికంలో 66వ స్థానం,ఆకలి సూచి 107, మహిళాభద్రతలో 133, నిరుద్యోగ రేటు 23.01 శాతం, అవినీతిలో 85వ స్థానం, సంతోషంలో 139, లింగ వివక్షతలో 140వస్థానంలో ఉండుట గమనార్హం. మానవుడు సగౌరవంగా జీవించడానికి మూడుపుటలా తిండి,కనీస అవసరాలతో జీవించాలి అని అనేక అంతర్జాతీయ చట్టాలు, ఆ మాటకు వస్తే భారత రాజ్యాంగం సమానంగా జీవించేందుకు హక్కు ఇచ్చింది. అయినప్పటికీ ఈ డెబ్బైఐదు సంవత్సరాలపాటు దేశాన్ని పాలించిన ప్రభుత్వాలు, పార్టీలు, నాయకులు, ప్రజలకు కావలసిన కూడు,గూడు గుడ్డ నేటికీ అందించలేకపోవడం దురదృష్టకరం.ఎన్నికలవేళ అనేక వాగ్దానాలు ఇస్తూప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ ఓట్లు దండుకునే పథకాలే అమలు చేస్తూ గద్దెనెక్కుతూ పాలన అందిస్తున్నారు. ఇంకా ఓట్లు అధిక సంఖ్యలో రాబట్టుకునే క్రమంలో ప్రజల మధ్య కుల, మత, జాతి, లింగ, ప్రాంతీయ భాషాచిచ్చులు పెడుతూ లాభం పొందుట పరిపాటిగా మారుతుంది. అంతేగాని దేశ ప్రజలు అందరూ సమానంగా జీవించేందుకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నారు. కనీసం అందరికీ మంచినీటి సౌకర్యం అందించలేకపోవడం బాధాకరం. అందరికీ సమానమైన నాణ్యమైన విద్య,వైద్యం అందించేందుకు కృషి చేయడం లేదు. విద్యావైద్య రంగాలను ప్రైవేటీకరణ చేయడానికి రకరకాల మార్గాలు ప్రవేశపెట్టారు. బడ్జెట్లో నిధుల కేటాయింపులు అరకొరగా ఉండుట గమనార్హం. దీనికిఅంతటికి కారణం దేశంలోని సంపద కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమైఉంది.77శాతం సంపద కేవలం పదిశాతం జనాభా వద్ద ఉండుట గమనార్హం.పబ్లిక్ బ్యాంకులు, ప్రభుత్వాలునిధులు రకరకాల పేర్లతో కార్పొరేట్లకు దోచిపెడుతున్నారు. ధనికులు భూస్వాములు తీసుకున్న రుణాలు మాఫీ చేయడం, వైండప్, రైట్ చేయడం ద్వారా ప్రజలసొమ్మును కార్పొరేట్లకు ధారాదత్తం చేయడం జరుగుతుంది.అందరికీ విద్య అందని ద్రాక్షగా ఉండుట వలన చాలామంది అనేక రంగాల్లో వెనుకబడుట జరుగుతుంది. బడుగు బలహీనవర్గాల ప్రజలు, గిరిజనులు అభివృద్ధి నేటికీ ఆమడదూరంలో ఉండుట గమనార్హం. అందరికీ నాణ్యమైన విద్యవైద్యం అందించేందుకు ప్రభుత్వాలు నేటికీ కృషి చేయడం లేదు. హెల్త్‌కేర్,శానిటేషన్, క్లీన్‌వాటర్,ఎనర్జీ, క్వాలిటీ ఎడ్యుకేషన్, మంచి పర్యావరణం, మహిళాభద్రత, అవినీతి రహిత సమాజం,ఉద్యోగఉపాధి అవకాశాలు,లింగవివక్షత లేని సమాజం ఏర్పాటు చేసే విధంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా పాటుపడాలి. ప్రభుత్వరంగ సంస్థలు, ప్రజల కనీస అవసరాలు తీర్చే అంశాలపై దృష్టి సారించాలి. బడ్జెట్లో నిధులు కేటాయింపులు పెంచాలి. ప్రస్తుతం అనేక అంతర్జాతీయ సంస్థలకు నాయకత్వం వహిస్తున్న భారతదేశం భవిష్యత్తులో వివక్షతలు, అసమానతలు లేని దేశంగా భారత్‌ను నిలుపగలుగుతారని ఆశిద్దాం. ●

# ఆహారాన్ని వృధా చేయడమూ పెద్ద నేరమే

బి.మధుసూదన్ రెడ్డి

అన్నం పరబ్రహ్మస్వరూపం అన్న వేద భూమి భారతం. మెతుకు విలువ తెలిసిన నేల మన దేశం. పళ్లెంలో ఒక్క మెతుకు కూడా మిగల్చకుండా దేవుడి ప్రసాదంలా భావించే రైతు శ్రమ ఫలం ఆదర్శప్రాయం. ఇలాంటి దేశంలో నిరుపేదలకు రెండుపూటల ఆహారం దొరక్క ఆకలి కేకలు పెడుతున్న ఇండియాలో కూడా ఆహారాన్ని వ్యర్థ పదార్థ రూపంలో డస్ట్‌బిన్ పాలు కావడం శోచనీయం. ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా 931 మిలియన్ టన్నుల ఆహారాన్ని వ్యర్థ పదార్థాంగా, ఇందులో 569 మిలియన్ టన్నుల గృహ వ్యర్థాలు (61శాతం), 244 మిలియన్ టన్నులు ఆహార సేవల వ్యర్థాలు (26శాతం), 118 మిలియన్ టన్నుల రిటేల్ ఆహార వ్యర్థాలు (13శాతం) ఉన్నాయని విశ్లేషించబడింది. ప్రపంచ దేశాల వార్షిక తలసరి వ్యర్థాలు 121 కేజీలు ఉండగా అందులో 74 కేజీలు గృహవ్యర్థాలు, 32 కేజీలు ఆహార సేవల్లో వ్యర్థాలు, రిటేల్‌లో 15 కేజీల ఆహారం వ్యర్థం అవుతున్నది. ఇండియాలో 68.7 మిలియన్ టన్నుల (వార్షిక తలసరి ఫుడ్‌వేస్ట్ 50 కేజీలు) ఆహారాన్ని వ్యర్థ పదార్థంగా ఇంట్లోంచి చెత్తకుప్పల్లో వేస్తున్నారని ఐక్యరాజ్యసమితి ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్ ఆహార వ్యర్థాల సూచిక-2021 నివేదిక కూడా బహిర్గత పరిచింది. ఏడాదికి 690 మిలియన్ల ప్రజలు ఆకలి కోరల్లో ముఖ్యంగా కొవిడ్-19 కల్లోలం అనంతరం మూడు బిలియన్ల ప్రజలు పోషకాహారానికి దూరంగా ఉన్న వేళ ప్రపంచ ఆహార ఉత్పత్తిలో 17 శాతం ఫుడ్‌వేస్టేజ్ జరగడం విచారకరం. ప్రపంచ ఆకలి సూచీ (గ్లోబల్ హంగర్ ఇండెక్స్) 2022 వివరాల ప్రకారం 121 దేశాల్లో 107వ స్థానంలో భారత్ ఉన్నదని తెలుస్తున్నది. ఇండియాలో వార్షిక తలసరి 50 కేజీల (దేశ ప్రజలు యేడాదికి 68.8 మిలియన్ టన్నులు) ఆహారాన్ని వ్యర్థం చేస్తున్నారని నివేదిక తెలిపింది. అతి తక్కువ ఫుడ్‌వేస్ట్ ఆస్ట్రియాలో వార్షిక తలసరి వ్యర్థాలు 39 కేజీలు ఉండగా, అత్యధికంగా నైజీరియాలో 189 కేజీలుగా నిర్ణయించబడింది. అమెరికాలో తలసరి ఫుడ్‌వేస్ట్ 9 కేజీలు (19.4 మిలియన్ టన్నులు) చైనాలో యేడాదికి తలసరి ఫుడ్‌వేస్ట్ 64 కేజీలు (91.6మిలియన్ టన్నులు)ఉందని తేల్చింది. గృహాలు, హోటల్స్, రిటేల్ ఔట్‌లెట్స్ ద్వారా ఆహారం వ్యర్థం కావడం జరుగుతోంది. భోజనం తరువాత మిగిలిన ఎముకలు, పీచుపదార్థాలు లాంటి తినడానికి వీలుకాని వ్యర్థాలను బయట వేయడం సర్వసాధారణంగా జరుగుతుంది. కానీ కొన్ని సంపన్న



గృహాలు, శుభకార్యాలు, విందుభోజనాల అనంతరం మిగిలిన శుద్ధ ఆహారాన్ని డస్ట్‌బిన్ లేదా పెంటపాలు చేయడం నేరసమానమని గమనించాలి. ఆహార ఉత్పత్తిలో అపార రైతు శ్రమ, నీటి వినియోగం, ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఆర్థికవనరులు, వ్యవసాయ వనరులు వినియోగించబడి ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఫుడ్‌వేస్టేజ్‌తో వాతావరణ మార్పులు, ప్రకృతి విధ్వంసం, జీవి వైవిధ్యం, కాలుష్యం, వ్యాపారం, నీటి కొరత, భూసారం ఆర్థిక దుష్ప్రభావం, ప్రభుత్వ యంత్రాంగం, నిధుల వినియోగం, పౌర రైతు సేవలు సంబంధాన్ని కలిగి ఉంటాయని గుర్తుంచుకోవాలి. ఆహార వ్యర్థాల ఫలితంగా 8-10 శాతం హరితగృహ వాయువులు విడుదలు అవుతున్నాయని విశ్లేషించారు. విపత్తు రివకరీ ప్రణాళికల్లో ఆహార వ్యర్థాలను తగ్గించడం ప్రధాన అంశమని వివరించారు. ఆహారవ్యర్థాలను తగ్గించే యజ్ఞంలో ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, వ్యాపార సామ్రాజ్యాలు, రైతులు, పౌర సమాజం, దాతృత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయవలసి ఉంటుంది. ఆహార పదార్థాలను ఆలోచించి పరిమితంగా కొనడం,తయారు చేసుకోవడం, అవసరం మేరకే వాడడం, సమతుల పోషకాహారాన్ని ఆస్వాదించడం వంటి చర్యలతో ఆహార వ్యర్థాలు తగ్గించబడటంతోపాటు ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ రక్షణ, ఆర్థిక నష్టనివారణ సిద్ధిస్తాయి.ఆహార పదార్థాల వ్యర్థాలను కట్టడిచేయడం ద్వారా మానవాళికి కాకుండా భూగ్రహానికి కూడా ఎంతో మేలు కలుగడంతోపాటుగా ఆహారభద్రత, వాతావరణ సకారాత్మక మార్పులు, డబ్బు ఆదాయ, నీటి లభ్యత, నేల నాణ్యత, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య స్థాపన, వ్యర్థాల నిర్వహణ లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. అభివృద్ధిచెందిన ధనిక దేశాలతో(తలసరి వార్షిక వ్యర్థాలు 79కేజీలు)పాటు, అభివృద్ధి చెందుతున్న మధ్య ఆదాయ (తలసరి 76 కేజీలు) అల్ప ఆదాయ పేద దేశాల్లో (తలసరి 91 కేజీలు) కూడా గృహ ఆహార పదార్థాలు అతిగా వ్యర్థం కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ప్రపంచదేశాల్లో తలసరి వార్షిక గృహ ఆహార వ్యర్థాలు అత్యధికంగా నైజీరియాలో 189 కేజీలు, రువాండలో 164 కేజీలు, గ్రీస్‌లో 142 కేజీలు, దక్షిణ ఆఫ్రికాలో 134 కేజీలు, బెహరెన్‌లో 132 కేజీలు, టాంజానియాలో 119 కేజీలు, ఇజ్రాయిల్ 105 కేజీలు, ఆస్ట్రేలియాలో 102 కేజీలు,కెన్యాలో 100 కేజీలుగా నమోదు అయ్యాయి. దక్షిణ ఆసియా దేశాల్లో ఇండియాలో గృహ తలసరి వార్షిక వ్యర్థాలు 50 కేజీలు ఉండగా, అఫ్ఘానిస్థాన్‌లో 82 కేజీలు, భూటాన్‌లో 79 కేజీలు, శ్రీలంకలో 76 కేజీలు, పాకిస్థాన్‌లో 74 కేజీలు, బంగ్లాదేశ్‌లో 65 కేజీలు రికార్డు అయ్యాయి. అన్నాన్ని జీవ ఇంధనంగా భావించి ఒక్కొక్క మెతుకులో దాగిన కర్షక శ్రమను గౌరవించి, ముద్ద ముద్దలో అన్నదాతకు కృతజ్ఞతలు తెలిపి, ఆకలి లేని లోకాన్ని స్వప్నిస్తూ, ఆహార పదార్థాలను వ్యర్థం కాకుండా జాగ్రత్తపడుతూ, ఆరోగ్య మానవాళిని నిర్మించుకుందాం. ●

## నూతన మున్సిపల్ కమిషనర్‌గా గోయెల్
# బాధ్యతలు స్వీకరణ



యానం మార్చి 27, ప్రభాతవార్త: యానం నియోజకవర్గం యానం మున్సిపల్ కమిషనర్ గా ద్విజ్ గోయెల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పరిపాలనాధికారి మునిస్వామి మర్యాద కలిశారు. పుదుచ్చేరి అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ యానం మున్సిపల్ కమిషనర్ గా పి సి ఎస్ అధికారిని నియమించాలని కోరారు. వెంటనే స్పందించిన ప్రభుత్వం ప్రొబేషనర్ పి సి ఎస్ అధికారి ద్విజ్ గోయెల్ ని కమిషనర్ గా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్ ని ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## ప్రజా పనుల శాఖలో అవకతవకలపై విచారణ
# చేపట్టాలి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే గొల్లపల్లి

యానం మార్చి 27, ప్రభాత వార్త: నియోజకవర్గం యానాం ప్రజా పనుల శాఖలో (పిడబ్ల్యుడి) శాఖలో జరుగుతున్న అవకతవకలపై విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పుదుచ్చేరి అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. యానాం నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధిపనులను పిడబ్ల్యుడి అధికారులు అడ్డుకుంటున్నారని అభివృద్ధి నిరోధకులుగా తయారయ్యారని

తరువాయి 6లో..

## 104 వాహనాలతో ప్రజలకు
# నాణ్యమైన వైద్య సేవలు

- జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ విధానం విజయవంతంగా అమలు
- రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా



కాకినాడ సిటీ, మార్చి 27, (ప్రభాతవార్త) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ముందుచూపుతో వ్యవహరిస్తూ ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం.. ప్రజలకు వైద్య సేవలు అందించే విషయంలో ఆయన శ్రద్ధకు, చిత్తశుద్ధికి నిదర్శనమని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. సోమవారం ఆర్ఎంసీ వద్ద 15 సంచార వైద్య సేవల వాహనాల (104 వాహనాలు)ను మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపీ వంగా గీత, జెడ్‌పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు.. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ 104 వాహనాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని.. గత మూడేళ్లలో 11 లక్షల మందికి పైగా ఈ వాహనాల ద్వారా సేవలు అందినట్లు తెలిపారు. మరో 15 వాహనాలు కొత్తగా అందుబాటులోకి రావడం వల్ల ఈ సేవలు మరింత విస్తృతం కానున్నాయని వివరించారు. ప్రతి హెల్త్ క్లినిక్ పరిధిలో నెలకు రెండుసార్లు ప్రజలకు 104 సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు.

- మిగతా 6లో..



## వైసీపీ ప్రభుత్వంలో
# బీసీలకు అన్యాయం

- తెలుగుదేశం పార్టీలోనే బీసీలకు సముచిత స్థానం
- మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి

6 లో..

## వార్డుల్లో కనీస సౌకర్యాలు
# కల్పించలేకపోతున్నాం..



ముమ్మిడివరం మార్చి 27 ప్రభాతవార్త : వార్డుల్లో ప్రజల కనీస సదుపాయాలు కల్పించలేకపోతున్నాం..వార్డులు అభివృద్ధి చేయలేకపోతే తాము ప్రజాప్రతినిధులుగా ఉండి ప్రయోజనం ఏంటని టిడిపి 9వ వార్డ్ కౌన్సిలర్ అడపాల్ సతీష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేయగా 13వ వార్డ్ కౌన్సిలర్ కోటుం జయలక్ష్మి తమ వార్డులోని పేయ్యల వారి పేట లో త్రాగునీరు సమస్య పరిష్కరించాలని రెండు సంవత్సరాలుగా అడుగుతున్న ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదని ఇది మున్సిపాలిటీ కాదు మురుగుపాలిటీ అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన సోమవారం జరిగింది సమావేశంలో టిడిపి కౌన్సిలర్ సతీష్ కుమార్ తో పాటు అధికార పార్టీ కౌన్సిలర్లు కూడా వార్డుల్లో ప్రజా సమస్యలు పరిష్కరించలేకపోతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు దీనిపై చైర్మన్ ప్రవీణ్ కుమార్ స్పందించి నగర పంచాయతీ అభివృద్ధి విషయంలో పూర్తి పారదర్శకతతో పనిచేస్తున్నామని గత పార్టీ హయాంలో పనులు చేయలేకపోవడంతో ఎంత మొత్తం నిధులు వెనక్కి వెళ్ళిపోయాయో తెలుసని తమ పార్టీ అధికారంలోకి వచ్చాక గతంలో 11 కోట్లలో 93 లక్షల మినహా మిగిలి నిధులు ఖర్చు చేయగలిగామన్నారు. నగర పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కారానికి 10 కోట్లతో ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి నివేదించమని త్వరలోనే ఆ నిధులు విడుదల అవుతాయని ప్రాధాన్యత క్రమంలో

తరువాయి 6లో..



# చనిపోయిన వృద్ధురాలి చేతితో బయోమెట్రిక్.!

- మృతదేహం వేలుముద్ర వేయించి మరీ పింఛను
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వాలంటీరు నిర్వాకం.?

6 లో..

## శ్రీ వకుళ మాతా అన్న ప్రసాద భవనం నిర్మాణానికి
# భూమి పూజ

- ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి



ఆత్రేయపురం, మార్చి 27( ప్రభాతవార్త ) ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో భక్తుల సౌకర్యార్థం పెద్ద మొత్తం నిధులతో నిర్మించే శ్రీ వకుళ మాత అన్న ప్రసాద భవనం నిర్మాణ పనులకు సోమవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వ విప్, పియుసి చైర్మన్ కొత్తపేట శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షర్మిలా రెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు శివరామ సుబ్రహ్మణ్యం పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ కోనసీమ తిరుమల గా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం భక్తులు విపరీతంగా రోజురోజుకు పెరగడంతో పాటు, ఆదాయం గణనీయంగా పెరగడంతో వసతులు కల్పన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఇందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు కోసం కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో కృషి

- మిగతా 6లో..

## మహిళా సంక్షేమం పురోభివృద్ధికే వైఎస్ఆర్
# ఆసరా

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



గండేపల్లి మార్చి 27 (ప్రభాతవార్త): గండేపల్లి మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో సోమవారం మూడో విడత వైయస్సార్ ఆసరా మండలాధ్యక్షులు చలగళ్ళ దొరబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి అక్క చెల్లెమ్మ ఇంత ఆనందంగా ఉన్నారంటే, మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు. అవి అమలు చేస్తున్న తీరే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతం అయ్యిందంటే ప్రతి అక్క చెల్లెమ్మ సంతోషమే కారణమన్నారు. మహిళల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు.

- తరువాయి 6లో..

## అట్టహాసంగా దర్మకర్తల
# మండలి పరిచయం

- సత్యదేవుని కీర్తి ప్రతిష్టలు వ్యాప్తి కి కృషిచేయాలి మంత్రి రాజా



అన్నవరం మార్చి27(ప్రభాతవార్త) : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సభ్యులు పరిచయ కార్యక్రమం సోమవారం సాయంత్ర అట్టహాసంగా

తరువాయి 6లో..

# మహిళా సంక్షేమం పురోభివృద్ధికే వైఎస్ఆర్ ఆసరా

వైయస్సార్ ఆసరా, చేయూత పథకాలతో పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను మహిళల సాధికారతకు అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రిదేనన్నారు. మండలంలో వైయస్సార్ ఆసరా మూడో విడత 1 వెయ్యి 177 మహిళా సంఘాలకు గాను, 8 కోట్ల 75 లక్షలు నేరుగా మహిళా సంఘాల ఖాతాలలోకి మార్చి 25వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు పొదుపు ఖాతాలలో జమ చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్క చెల్లెమ్మల డ్వాక్రా రుణాలు నేను చెల్లిస్తానని, ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రస్తుతం మీరు చెల్లిస్తున్న డ్వాక్రా రుణాలు అన్ని దశలవారీగా రుణమాఫీ చేస్తానన్న వాగ్దానం మేరకు, వైయస్సార్ ఆసరా పథకం కింద ప్రభుత్వం రెండు విడతల రుణమాఫీ చేసిందని, మూడో విడత రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని స్వయం సహాయక సంఘాల మహిళలు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం నందు ఆనందోత్సవాలతో పండగ వాతావరణం నెలకొంది. డ్వాక్రా మహిళలందరూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మహిళలందరూ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామన్, ఏఎంసి చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, జడ్పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, వైస్ ఎంపీపీ కుంచే రాజా, కందుల చిట్టిబాబు,ఒబిన్ని వీరబాబు, మద్దిపట్ల రామకృష్ణ, అడబాల ఆంజనేయులు, మలిరెడ్డి పాపారావు, కోన గంగాధర్, ఉండవల్లి జెమ్మి, తాళ్లూరి మధు కుమార్, ఏసీ పద్మావతి, ఏపిఎం సన్యాసిరావు, సీసీలు, వివోఏలు, అధిక సంఖ్యలో మహిళలు, వివిధ శాఖల అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన వృద్ధురాలి చేతితో బయోమెట్రిక్.!

**అల్లవరం, మార్చి 27, ప్రభాతవార్త:** పేదింట వృద్ధులకు సంక్షేమ పథకాలను అందివ్వడంతోపాటు అంతేస్థాయిలో పారదర్శకంగా అమలు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే కొన్నిచోట్ల కొందరు వాలంటీర్లు చేస్తున్న నిర్వాకానికి ప్రభుత్వంపై చెడ్డముద్రపడుతోంది.. ఓ వాలంటీరు అత్యుత్సాహం ప్రదర్శించి ఆరుబయట పడుకోబెట్టిన మృతదేహానికి వేలిముద్ర వేయించి మరీ పింఛను డ్రాచేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదంతా ఓ వైకాపా నాయకుని సూచనలమేరకే చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామంలో ఆలస్యంగా ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. దీనికి సంబందించి విశ్వసనీయ సమాచారం ప్రకారం మండలంలోని కొమరగిరిపట్నం గ్రామంలోసచివాలయం 3 పరిధిలోని ఓ వీధిలో ఈ సంఘటన అందరూ చూస్తుండగానే జరిగినట్లు సమాచారం. గ్రామంలోని మూడో సచివాలయ పరిధిలోని ఓ వీధిలో గతనెల 31వ తేదీ రాత్రి ఓ వృద్ధురాలు మృతిచెందింది. మృతదేహాన్ని ఆరుబయట ఉంచారు. అయితే మార్చి ఒకటో తేదీ కావడంతో ఉదయం పింఛను పంపిణీ చేపట్టిన ఆ ప్రాంత వాలంటీరు బయోమెట్రిక్ తెచ్చి అందరూ చూస్తుండగానే మృతదేహం వేలిముద్ర ద్వారా బయోమెట్రిక్ వేసి పింఛను పంపిణీ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.. దీంతో ఈ విషయం బయటకు పొక్కడంతో ఓ నాయకుడు కలుగజేసుకుని మరీ ఇది సద్దుమణిగేలా చేసినట్లు సమాచారం. వాలంటీరు నిర్వాకంపై సర్వత్రా విశ్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు..దీనిపై ఉన్నతాధికారులు ఏ చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిఉంది.. దీనిపై స్థానిక పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ను వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి రాలేదన్నారు.

## 104 వాహనాలతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు

**వైద్య సేవలు అందించడంలో అగ్రగామిగా నిలిపేందుకే: ఎంపీ వంగా గీత**

కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజలకు వైద్య సేవలు అందించడంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలందరికీ వైద్య సేవలు అందాలనేది ఆయన ఆశయమన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు సైతం ఆరోగ్యసేవలు అందేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. గ్రామ స్థాయిలో డా. వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందుతున్నట్లు వెల్లడించారు. 108, 104 వాహనాల సంఖ్యను పెంచడం ద్వారా మరింత మందికి వైద్య సేవలను చేరువచేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో మరిన్ని వ్యాధులను చేర్చడంతో పాటు ఈ పథకం ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందేలా చూస్తున్నట్లు ఎంపీ వంగా గీత వెల్లడించారు.

**ఫ్యామిలీ డాక్టర్-104 సేవలను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ డా. కృతికా శుక్లా**

జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 104 వాహనాలు 20 ఉన్నాయని.. ఇవి ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నాయని కొత్తగా మరో 15 వాహనాలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ప్రత్యేకంగా శిబిరాలు నిర్వహిస్తూ ప్రతి నెలా లక్షల మందికి వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ 104 వాహనాలను ఫ్యామిలీ డాక్టర్ విధానంతో అనుసంధానించి జిల్లాలో విజయవంతంగా ఈ విధానాన్ని అమలుచేస్తున్నట్లు వివరించారు. 104 వాహనాల ద్వారా 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించేందుకు అవకాశముందని.. ఈ వాహనాల్లో 75 రకాల మందులు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. బీపీ, మధుమేహం, వివిధ ఇతర అనారోగ్య సమస్యలు బారినపడిన వారికి ఈ సేవలు అందుతున్నాయని.. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్వో డా. ఆర్.రమేష్, డీఎస్పీ పి.మురళీకృష్ణారెడ్డిబీ డిప్యూటీ డీఎంహెచ్వో (పెద్దాపురం) డా. సరిత, డెమో సీహెచ్ఎస్వీడీవీ ప్రసాద్‌రాజు, 108, 104 జిల్లా మేనేజర్లు సీహెచ్ అవినాశ్, కె.వీరబాబు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## ప్రజా పనుల శాఖలో అవతవకలపై విచారణ చేపట్టాలి

ప్రభుత్వం నుంచి వచ్చిన కోట్లాది రూపాయిల నిధులను ఖర్చుచేయకుండా వాటిని తిరిగి వెనుకకు మళ్లించడంలో వారు అంతర్యమేమిటని పిడబ్ల్యుడి మంత్రి లక్ష్మీనారాయణను ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గ పరిధిలో రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉన్నాయని వీటి నిర్మాణాలకు తక్షణం నిధులు మంజూరుచేయాలని కోరారు. తనపై నమ్మకంతో యానాం ప్రజలు తనను ఇండిపెండెంట్ శాసనసభ్యుడిగా గెలిపించారని తనకు సమస్యల పరిష్కారమే తప్ప రాజకీయపరమైన అంశాలను పట్టించుకోనని స్పష్టం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారానికి తాను ఏ పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి లక్ష్మీనారాయణ సమాధానమిస్తూ యానాంకు సంబంధించి 50కి పైగా వివిధ పనులకు నిధులు మంజూరుచేస్తామని హామీ ఇచ్చారు.

## వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం

**కాకినాడ రూరల్, మార్చి 27 (ప్రభాతవార్త) :** వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీలకు అన్యాయం చేశారని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ఆరోపించారు. తెలుగుదేశం పార్టీలోనే చంద్రబాబు బీసీలకు సముచిత స్థానం ఇచ్చారన్నారు. బీసీలంతా ఏకమై టీడీపీని మరింత బలోపేతం చేసి చంద్రబాబు నాయుడుకు నైతిక మద్దతు ఇవ్వాలని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి కోరారు. సోమవారం కాకినాడ రూరల్ మండలం వలసపాకల గ్రామంలో 105వ రోజు ఇంటింటికి మీ అనంతలక్ష్మితో పాటు ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంతి జగన్ బీసీల వ్యతిరేకి, బీసీల ద్రోహి అని మండిపడ్డారు. రాష్ట్రంలో 2,650 మంది బీసీలపై అక్రమంగా కేసులు బనాయించారని ధ్వజమెత్తారు. 34 శాతం పదవులు స్థానిక సంస్థల్లో శాతానికి చంద్రబాబు నాయుడు ఇస్తే జగన్ 24 శాతానికి కుదించారన్నారు. స్థానిక సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు కోత కోసి సుమారు 16వేల800 రాజ్యాంగబద్ధ పదవులను బీసీలకు దూరం చేశారని ఆరోపించారు. బిసి సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. బీసీలకు న్యాయం జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో తాతపూడి రామకృష్ణ, కొల్లుబోయిన సూరిబాబు, పిల్లి రామకృష్ణ ఏడుకొండలు, కొల్లుబోయిన అచ్యుత్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, బుర్రే ఆనంద్ రావు గౌడ్, పిల్లి అప్పారావు, వాసంశెట్టి శ్రీనివాసరావు, నెల్లూరు వెంకటేష్, బొజ్జా భవాని సాంబశివరావు, గుత్తుల లక్ష్మి, చల్మాజీ, పెంకే వీరబాబు, గొల్లపల్లి రమణ నర్సింగరావు పెండెం శ్యామ్ గణేష్ చాత్రాతి సాయిబాబా పిల్లి విజయ్ గోపాల్ దొమ్మేటి వెంకటరమణ కాళ్ళ శ్రీను కింతాడ శేఖర్ కోడి సీతారామయ్య గంటా రమణ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు అభినందనీయులు..

**అంబాజీపేట,మార్చి 27, ప్రభాతవార్త :** ఆలయాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు అభినందనీయులని పలువురు భక్తులు అన్నారు. మాచవరం శివారు శ్రీ పార్వతి రాజేశ్వరి స్వామి ఆలయ ప్రాంగణంలో మైపాల తాతాజీ, పద్మావతి దంపతులచే నూతనంగా నిర్మిస్తున్న ముఖమండపం, గాలిగోపురం, ప్రహరి గోడకు సోమవారం భూమి పూజ చేశారు. ఇప్పటికే తాతాజీ దంపతులు ఆలయ అభివృద్ధికి సంబంధించి రూ.3.11లక్షలతో ఆలయ ప్రాంగణంలో టైల్స్ వేయించారు. అలాగే మాచవరం శ్రీ కందుల మల్లేశ్వర స్వామి వారి ఆలయం, స్థానిక కొర్లపాటివారిపాలెంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అంతకు ముందు ఆలయ ప్రాంగణంలో వేద పండితులు సుసర్ల ఫణిశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,అభిషేకములు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మాచరి వెంకటరాజు, పూర్వపు అర్చకులు మాచరి సూర్యనారాయణ, స్థానికులు మంచాల ధర్మారావు,శిరిగినీడి వెంకటేశ్వరరావు, కొల్లూరు చంటి, నందెపు శ్రీనులు పాల్గొన్నారు.



## కిమ్స్ విద్యార్థులకు యూనివర్సిటీ ర్యాంకులు

**అమలాపురం రూరల్, మార్చి 27, (ప్రభాతవార్త):** డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ (విజయవాడ)ఆధ్వర్యంలో నిర్వహించిన పారామెడికల్ డిగ్రీ ఫైనల్ పరీక్షల్లో అమలాపురం కిమ్స్ పారామెడికల్ కళాశాల విద్యార్థులు ప్రథమ ర్యాంకులతో విశేష ప్రతిభ కనబరిచారు. బిఎస్సి పెర్ఫ్యూజన్ టెక్నాలజీ విద్యార్థి జె మిల్కీ సడక్, బిఎస్సి ఆప్టొమెట్రీ టెక్నాలజీ విద్యార్థి పి మాలిని, బిఎస్సి ఇమేజింగ్ టెక్నాలజీ విద్యార్థి వై సుసన్న, బిఎస్సి ఆప్టొమెట్రీ టెక్నాలజీ విద్యార్థి పి రాణిలు యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించారు. చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరచి యూనివర్సిటీ ప్రథమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కిమ్స్ చైర్మన్ కెవివి సత్యనారాయణ రాజు, కిమ్స్ ఎండి రవి కిరణ్ వర్మలు అభినందించారు. ఈ సందర్భంగా కిమ్స్ ఎండి రవి కిరణ్ వర్మ మాట్లాడుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ప్రతీ విద్యార్థి కష్టపడి



చదివి జీవితంలో రాణించాలని ఉద్బోధించారు. కిమ్స్ వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఆనంద్ ఆచార్య , మెడికల్ డైరెక్టర్ డాక్టర్ హరి కిరణ్ వర్మ , పారామెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫరీద్ బాబు, జనరల్ మేనేజర్ రమేష్ తదితరులు ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు.

## విశ్రాంతిభవనానికి శంకుస్థాపన

**ముమ్మిడివరం మార్చి 27 ప్రభాతవార్త :** ముమ్మిడివరం మండలం అయినాపురం బాడవ లో నాలుగు లక్షలతో నిర్మించనున్న స్మశాన వాటిక విశ్రాంతిభవనానికి ఎంపీపీ కోలా గంగాభవాని సోమవారం శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కుడుపూడి శంకర్రావు వైస్ ఎంపీపీలు మట్టపర్తి సురేష్ పాము నాగవేణి పాము చిట్టిబాబు పేయ్యల చిట్టిబాబులతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ముగిసిన ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్‌లో వివాదం

- ఏకేఎఫ్ఐ గుర్తింపు సొంతం చేసుకున్న వెంకటరెడ్డి వర్గం.
- కబడ్డీ ఆట అభివృద్ధి కోసం చేస్తున్న కృషి ఫలితమే..!!
- వెల్లడించిన అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటరెడ్డి, శ్రీకాంత్

**రావులపాలెం, మార్చి 27 (ప్రభాతవార్త) :** సుమారు గత నాలుగేళ్లుగా ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ లో నెలకొని ఉన్న వర్గ విభేదాలకు అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏకేఎఫ్ఐ) ముగింపు పలికిందని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గొలుగూరి వెంకటరెడ్డి, యలమంచిలి శ్రీకాంత్ తెలిపారు. రావులపాలెం సి.ఆర్.సిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో అసోసియేషన్ రెండు వర్గాలుగా విడిపోయి పరస్పరం రాష్ట్ర హైకోర్టు, ఢిల్లీ హైకోర్టులలో కేసులు దాఖలు చేయడం జరిగిందని చెప్పారు. వీటికి సంబంధించి కోర్టులు ఇటీవల తీర్పులను వెలువరించాయని, ఆయా తీర్పులను ఈనెల 20వ తేదీన ఏకేఎఫ్ఐ అడ్మినిస్ట్రేటర్ జస్టిస్ ఎస్పీ గార్గ్ పరిశీలన చేసారని అన్నారు. ఇరువర్గాలను పిలిచి ఢిల్లీలో విచారణ చేపట్టారన్నారు. కోర్టు తీర్పులు తమకు (వెంకటరెడ్డి, శ్రీకాంత్ వర్గం) అనుకూలంగా ఉన్న నేపథ్యంలో తమ నేతృత్వంలో పనిచేస్తున్న అసోసియేషన్ కు ఏకేఎఫ్ఐ గుర్తింపు ఇచ్చిందన్నారు. అలాగే ప్రత్యర్థి సంఘం ప్రతినిధులైన కేఈ ప్రభాకర్, వీర్లంకయ్యలు నేషనల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ కోడ్ (ఎన్.ఎస్.డి.సి) ప్రకారం సంఘంలో ప్రతినిధులుగా



కొనసాగడానికి అనర్హులని ఏకేఎఫ్ఐ ఉత్తర్వుల్లో పేర్కొందని చెప్పారు. ఈ సమావేశంలో సి.ఆర్.సి కార్యదర్శి కర్రి అశోక్ రెడ్డి, స్పోర్ట్స్ డైరెక్టర్ నల్లమిల్లి వీర్రాఘవరెడ్డి, అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. అర్జునరావు, పశ్చిమ గోదావరి జిల్లా అసోసియేషన్ కార్యదర్శి వై. శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీలు ఏ.రామకృష్ణ, పి.ఎస్.ఎన్. మల్లేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. గంగా మహేష్ నాయుడు పాల్గొన్నారు.

## శ్రీ వకుళ మాతా అన్న ప్రసాద భవనం నిర్మాణానికి భూమి పూజ

### : ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

చేస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ ఆధ్యాత్మిక టూరిస్ట్ కేంద్రంగా తీర్చిదిద్దడానికి తనతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు కమిటీ సభ్యులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తొలుత వాడపల్లి శ్రీ స్వామి వారి ఆలయంలో జగ్గిరెడ్డి కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామిని దర్శించిన అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ వకుళ్ మాత అన్న ప్రసాద్ భవనం నిర్మాణం నిమిత్తం ఆలయ కమిటీ సభ్యులు మన్యం వెంకట నాగ సూర్య కుమారి భాను దంపతులు 1 లక్ష 1వెయ్యి 116 రూపాయలు ప్రథమ విరాళంగా అందించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, స్థానిక సర్పంచ్ పోతిరాజు బాబురావు దంపతులు, ఎంపీటీసీ సభ్యులు ఏపుగంటి వీర రాఘవులు, వైయస్సార్సీపీ నాయకులు ప్రజా ప్రతినిధులు ఎమ్మెస్సార్, కర్రీ నాగిరెడ్డి, మార్గాన్ని గంగాధర్, కప్పల శ్రీధర్, కనుమూరి శ్రీను రాజు, గాదిరాజు రామకృష్ణరాజు, పాలా నాగేశ్వరరావు, అశోక్, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, రొట్టె రాజబాబు, వాడపల్లి సత్యసాయి, పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, ఆలయ అర్చకులు వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. వాడపల్లిలో వకు ళ మాత అన్న ప్రసాద భవనం నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తదితరులు. శ్రీ వకుళ మాత అన్న ప్రసాద భవనం నిర్మాణం నిమిత్తం ప్రథమంగా రూ .1,01,116/- లు ఎమ్మెల్యే , చైర్మన్ చేతులమీదుగా విరాళం అందిస్తున్న దేవస్థానం ధర్మకర్త మన్యం వెంకట నాగ సూర్య కుమారి భాను దంపతులు ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల పరిషత్ అధ్యక్షురాలు అన్నపూర్ణ, వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి రామరాజు, పిఎస్ రాజు, చిలువూరి బాబిరాజు పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, ప్రజలుపాల్గొన్నారు.

## వార్డుల్లో కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్నాం..

సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. గడిచిన రెండేళ్లలో 32 కోట్ల సంక్షేమం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మంచినీటి కుళాయి నుండి మురుగునీరు వస్తుందని ఓవర్ ట్యాంకులు శుభ్రం చేస్తున్నారని వైసీపీ కౌన్సిలర్ బొంతు సత్య శ్రీనివాస్ అర్బన్ ప్రాంతంలో మూడు రోజులకు కూడా చెత్త తొలగించడం లేదని దానిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. గత కౌన్సిల్ సమావేశంలో వార్డుల్లో పనులు చేయలేకపోతున్నామని కౌన్సిల్ సమావేశానికి వచ్చి ప్రయోజనం వెంటనే టిడిపి కౌన్సిలర్లు వాకౌట్ చేసి వెళ్లిపోవడం ప్రస్తుత సమావేశానికి ఆరుగురు లోను ఒక్కరి మాత్రమే హాజరు కావడం తో చైర్మన్ ప్రవీణ్ కుమార్ కౌన్సిలర్ సత్య శ్రీనివాస్ లు ప్రతిపక్ష కౌన్సిలర్లు సమావేశానికి రాకపోవడం సరికాదని సమస్యలు ఉంటే సమావేశానికి వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. దీనిపై టిడిపి కౌన్సిలర్ సతీష్ కుమార్ స్పందించి ఫ్లోర్ లీడర్ మిగిలిన కౌన్సిలర్లు వ్యక్తిగత కారణాలతో సమావేశానికి హాజరుకాలేకపోయారని వివరణ ఇచ్చారు ఈ సమావేశంలో కమిషనర్ జి లోవరాజు కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలి

### తహసిల్దార్ శివకుమార్

**రౌతులపూడి, మార్చి 27( ప్రభాతవార్త ):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ శివకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని బలరాంపురం గ్రామ సచివాలయం నందు భూముల రీ సర్వేపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ మంగళవారం నుండి బలరాంపురంలో భూముల రీసర్వే ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఈ సర్వేకు రైతులు సహకరించాలన్నారు. సర్వేనెంబర్ వారీగా రైతులకు నోటీసులు ఇస్తామన్నారు. రైతులు వచ్చి మీభూమి హద్దులు చూపించి హక్కు పొందాలన్నారు. రీ సర్వేపై ఎటువంటి సందేహాలు ఉన్న తహసిల్దార్ దృష్టికి తీసుకురావాలన్నారు. సర్వే అంతా మాన్యువల్ గానే జరుగుతుందని, ఎటువంటి అపోహలు పడవద్దు అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ పివివి సత్యనారాయణ, ఎంపీపీ గంటిమల్ల రాజ్యలక్ష్మి, వీఆర్వో గోవింద్ కుమార్, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ ద్వారా బేసిక్ ఫైర్ ఫైటింగ్ ట్రైనింగ్ కోర్స్

**అనపర్తి మార్చి 27 ప్రభాత వార్త :** అనపర్తి అగ్నిమాపక కేంద్రంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ మరియు జిల్లా అగ్నిమాపక అధికారుల సూచన మేరకు మార్చి 27 2023 నుండి మార్చి 29 2023 వరకు అనపర్తి పరిసర ప్రాంతంలో ఉన్న పరిశ్రమల లో సిబ్బందికి అగ్నిమాపక శాఖ ద్వారా బేసిక్ ఫైర్ ఫైటింగ్ ట్రైనింగ్ కోర్స్ మూడు దినములు నిర్వహించుచున్నామని , ఈ ట్రైనింగ్ కోర్స్ కి రాందాస్ పేపర్ బోర్డు జేగురుపాడు, గోదావరి ఎడిబుల్ బ్రాన్ ఆయిల్స్ , గ్రాసింగ్ ఇండస్ట్రీస్ బలభద్రపురం, అమ్మిరెడ్డి ఆయిల్స్ అనపర్తి, రామలింగేశ్వర పేపర్ బోర్డ్ వేములపల్లి మరియు కంటి ఆసుపత్రి నుండి ఒకరు సాగర హాస్పిటల్ నుండి ఒకరు మొత్తం 28 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చుట జరుగుచున్నది. ఈ శిక్షణకు ముఖ్య కారణము రాబోవు రోజుల్లో ఏదైనా ప్రమాదం జరిగితే వారి వద్దనున్న అగ్నిమాపక పరికరములు ఉపయోగించి మంటలను అదుపు చేయు కొరకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అనపర్తి అగ్నిమాపక అధికారి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.





## లాభాలబాటలో కోరుకొండ సహకార పరపతి సంఘం

- మారిశెట్టితేజోనాయుడు

**కోరుకొండ మార్చి 27 (ప్రభాతవార్త)** కోరుకొండ వ్యవసాయ సహకారపరపతి సంఘం 2021-22సంవత్సరమునకు గాను 63 లక్షల ఆర్థిక నిధులు లాభాలబాటలో ఉందని సొసైటీ చైర్ పర్సన్ మారిశెట్టితేజోనాయుడు తెలిపారు. సోమవారంసహకార బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో లాభాల్ని డివిడెంట్ రూపంలో 37 లక్షల రూపాయలని 1500 మందికి త్వరలోనే పంపిణీ చేయనున్నామని అన్నారు. 2023 మార్చి నెలాఖరికి 50 కోట్ల రూపాయలు టర్నోవర్ లక్ష్యానికి చేరనున్నామని, కోరుకొండ సహకార బ్యాంకు జిల్లాలో మొదటి స్థానంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## బొమ్మ బొరుసు ఆడుతున్న ఐదుగురు అరెస్ట్

**ముమ్మిడివరం మార్చి 27 ప్రభాతవార్త** : ముమ్మిడివరం మండలం సిహెచ్ గున్నేపల్లిలో కాయిన్స్ తో బొమ్మ బొరుసు ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను ముమ్మిడివరం ఎస్సై కె సురేష్ బాబు అరెస్ట్ చేశారు సిహెచ్ గున్నేపల్లి నల్ల వారి పేటలో బొమ్మ బొరుసు ఆడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుండి 6000 నగదు రెండు కాయిన్స్ స్వాధీనం చేసుకుని నిందితులను సోమవారం కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు



## కాంగ్రెస్ పార్టీ నిరసన

**ముమ్మిడివరం మార్చి 27 ప్రభాతవార్త** : రాహుల్ గాంధీని అక్రమ కేసుల్లో ఇరికించడానికి నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బుద్ధ పార్క్ లో సమావేశమై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడనుండి తాసిల్దార్ కార్యాలయానికి పాదయాత్రగా వెళ్లి నిరసన కార్యక్రమం చేపట్టారు పార్లమెంట్లో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ గొంతు నొక్కాలని బిజెపి ప్రభుత్వం ఈ కుట్ర పన్నిందన్నారు బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో వడ్డీ నాగేశ్వరరావు ముషిని రామకృష్ణారావు ధోనిపాటి విజయలక్ష్మి దేవరపల్లి రాజేంద్ర బాబు రెడ్డి బాబు కాశి అచ్యుతరామయ్య ముషిని శివప్రసాద్ గోడి భాస్కరరావు ఎం శ్రీమన్నారాయణ మేండి రాజశేఖర్ లతో పలువురు పాల్గొన్నారు

## వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

**అల్లవరం, మార్చి 27, ప్రభాతవార్త:** అల్లవరం మండలం నక్కారామేశ్వరంకు చెందిన పాలెపుశ్రీను(40) వేటకు వెళ్లి మృత్యువాత పడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. శ్రీను ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు గాలించగా సమీపంలోని ఉప్పుటేరు లో మృతదేహం లభ్యమయ్యింది. దాంతో ఈ సంఘటనపై మృతుని భార్య అల్లవరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ప్రభుత్వ పరంగా తమ కుటుంబాన్ని ఆదుకోవాలని మృతుని కుటుంబీకులు విజ్ఞప్తి చేశారు. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర కర్రి వెంకటరామరాజు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వపరంగా వచ్చే ఆర్థిక సహాయాన్ని మంత్రి విశ్వరూప్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీను నాయక్ తెలిపారు.



## కారుణ్యానియామకాలు వెంటనే కల్పించాలి

### అమరావతి జె.ఏ.సి.నేత టి.వి.ఫణి పేర్రాజు

**మామిడికుదురు.మార్చి27 ప్రభాతవార్త.** ఏ.పి.జె.ఏ.సి అమరావతి రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న ఉద్యమంలో ఇచ్చిన 4 వషెడ్యూల్ లో భాగంగా కోనసీమ జిల్లాలో విధుల్లో ఉండి చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలను కలసి వారి పరిస్థితులను తెలుసుకొని వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కోనసీమ జిల్లాలోని మామిడికుదురు మండలం పాసర్లపూడి లంక గ్రామానికి చెందిన ఆర్.టి.సి ఉద్యోగి రాయుడు నాగరాజు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా పేర్రాజు మాట్లాడుతూ ఆర్.టి.సి ఉద్యోగి చనిపోయి 3 సంవత్స రా లు కావస్తున్నా కారుణ్య నియామకం కల్పించక పోవడం చాలా అన్యాయం అని వారికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 2 వేలు రూపాయలతో 4 గురు కుటుంబసభ్యులను పోషించడం అనేది చాలా కష్టం అని కావున వెంటనే నాగరాజు సతీమణి కి కారుణ్యానియమకం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా చైర్మన్,కార్యదర్శి



శ్రీనివాస్,చిరంజీవి మాట్లాడుతూ అన్నిశాఖలలోని చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ .నాగలక్ష్మి (తహసీల్దార్ మామిడికుదురు) డివి శేఖర్,ఎమ్. ఎస్.ఆర్.మూర్తి,భూషణం,ఎమ్ ఏసు నాయన ,పి.వి.రమణ,సత్తిబాబు పాల్గొన్నారు.

## భూపాదాలమ్మ తల్లి ఆలయం ప్రతిష్ట మహోత్సవం..

**ప్రత్తిపాడు మేజర్ న్యూస్** : అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా మేళతాళాలతో శ్రీ భూపాదాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతిపాడు మండలం ఏలూరు గ్రామంలోని అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రముఖులు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ ఇలవేల్పుగా కొలిచే భక్తులంతా పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్, ఆ పార్టీ నాయకులు, మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు, బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్, వారి అనుచరఘనం ఆ పార్టీ నాయకులు, జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి దొరబాబు, ప్రతిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొమ్ములు కన్నబాబు, జల్లి గంపల ప్రభాకర్ రావు, సిబిఎన్, ఆర్మీ కోఆర్డినేటర్ ప్రత్తిపాడు నియోజవర్గం



యళ్ల జగదీష్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ముదునూరి మురళీకృష్ణంరాజు, అలాగే ఏలూరు గ్రామ సర్పంచ్ రొంగల సత్యనారాయణ, ఎంపీటీసీ దాడిశెట్టి రాణి చక్రధర్, ఆ గ్రామ ప్రముఖులు కొట్టేటి రాయుడు, దాడిశెట్టి నూకాపతి, జామి మాణిక్యం, తదితర గ్రామ ప్రజలు ఉత్సవ కమిటీ పాల్గొని పూజలు చేపట్టారు.

## కుల బహిష్కరణ చేశారు.. ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండంటూ కలెక్టర్‌కు వినతి

**అమలాపురం కలెక్టరేట్, మార్చి 27, ప్రభాతవార్త** : నన్ను నా కుటుంబ సభ్యులను కుల సంఘం నుండి బహిష్కరించారు, మా కుల సంఘ పెద్దలు నుండి మాకు ప్రాణహాని ఉంది రక్షించండంటూ జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్న పరిస్థితి. వివరాలలోకి వెళ్ళితే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కె. గంగవరం మండలం (పామర్రు మండలం ) బట్లపాలిక గ్రామం దొంగల గూడెం కి చెందిన మేడిశెట్టి నరసింహమూర్తి, సత్యనారాయణ, వెంకటలక్ష్మి వారి కుటుంబ సభ్యులను కుల సంఘ పెద్దలు నరాల శ్రీను, దొంగ సూర్యనారాయణ, మణికంఠ, శీలం సిద్దయ్య తదితర పెద్దలు మమ్మల్ని కుల బహిష్కరణ చేశారని, అంతే కాకుండా వీరి నుండి మా కుటుంబానికి ప్రాణహాని ఉందని కావున మాకు రక్షణ



కల్పించాలంటూ స్థానిక కలెక్టరేట్ లో సోమవారం స్పందన లో కలెక్టర్ హిమాన్షు శుక్లా కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ స్వేచ్చా, సామానత్వం తో జీవించమని రాజ్యాంగంలో పొందుపరస్తే కుల సంఘ పెద్దలు వాటిని కాలరాస్తూ మమ్మల్ని మానసిక శోభకు గురిచేస్తున్నారని వారి నుండి రక్షణ కల్పించమని వేడుకున్నారు. మాకు న్యాయం జరగకపోతే నేను మా కుటుంబ సభ్యులతో కలసి ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని నరసింహమూర్తి తెలియజేశారు.

## 20 సం క్రితం పట్టాలిచ్చారు

- మౌళిక వసతుల కల్పన మరిచారు
- లెప్పర్సి బాధితులు కలెక్టర్‌కు వినతి

**అమలాపురం కలెక్టరేట్, మార్చి 27, ప్రభాతవార్త** : కుష్ఠురోగ బాధిత 100 కుటుంబాలకు 2002 లో అప్పటి ప్రభుత్వం 3 ఎకరాల స్థలం కేటాయించి ఇళ్ల పట్టాలు అయితే ఇచ్చారు. కానీ నేటికి మౌళిక వసతులు కల్పించక పోవడం తో ఇబ్బందులు పడుతున్నాని మాపై దయచుపాలంటూ సోమవారం స్పందన లో కలెక్టర్ ను వేడుకున్నారు.

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరం మండలం కాలేరు శివారు సుభద్రపురం గ్రామానికి చెందిన కుష్ఠు రోగ బాధిత 100 కుటుంబాలకు 2002లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 3 ఎకరాలు కేటాయించి 2సెంట్లు వంతున ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. 20 సంవత్సరాలు అవుతున్న ఆ భూమిని మెరక చేయలేదని, అలాగే రోడ్లు, డ్రైనేజి, విద్యుత్ సౌకర్యం కల్పించలేదని



వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోగ బాధితులమైన మాకు కనీస మౌళిక వసతులు కల్పించి, భవనాలు నిర్మించి ఇవ్వాలని మదర్ థెరిస్సా లెప్పర్సి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలెక్టర్ హిమాన్షు శుక్లా కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షులు సూరంపూడి సత్యనారాయణ, బండారు సూర్యనారాయణ, పిల్లి చంద్రరావు, బక్కి సుబ్బారావు, ఆనందేవర అనసూర్య, చొల్లంగి సావిత్రి, లక్ష్మీ తదితరులు ఉన్నారు.

## ఆంజనేయ స్వామికి వెండి కవచం బహుకరణ..

**అంబాజీపేట, మార్చి 27, ప్రభాతవార్త** : మండలంలోని గంగలకుర్రు అగ్రహారం శివారు ముషినివారిపాలెంలో వేంచేసియున్న శ్రీ హనుమాన్ దేవస్థానంలో ఉన్న స్వామి వారికి భక్తులు సమర్పించిన వెండి కవచాన్ని సోమవారం అలంకరించారు.రాయుడు శంకరరావు కుమారు గిరీష్ రావు, సుభాంగిని దంపతులు హనుమంతునికి పూజా విగ్రహానికి వెండి కవచాన్ని సమర్పించారు. అంతకు ముందు స్వామివారికి, వెండి కవచానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కోరిన కోర్కెలు తీర్చే వెంకన్నకు విరాళం



**అమలాపురం,మార్చి27,ప్రభాతవార్త** : అమలాపురం కల్యాణ వెంకటేశ్వరస్వామి ఏడు శనివారాలు,ఇరవైఏడు ప్రదిక్షణలు చేస్తే కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా భక్తులు విశ్వసిస్తున్నారు.ఇటీవలి కాలంలో ఏడువారాలు ప్రదక్షిణలు పూర్తయ్యాక అనేకమంది కోర్కెలు తీరిన భక్తులు వారం వారం పదుల సంఖ్యలో ఆలయంలో చెప్పి మరే వెళ్తున్నారు. ఇలా మొక్కు తీర్చుకున్న వారిలో అనేకమంది యువతీయువకుల పెళ్లిళ్ల కుదురుతున్నాయని, ఉద్యోగులకు అనుకున్న కోరికలు అవుతున్నాయని భక్తులు చెబుతున్నారు.తాజాగా నడిపూడి గ్రామానికి చెందిన అరిగెల వెంకటసుబ్బారావు స్వామివారి మొక్కు తీర్చుకున్నారు.తాను అనుకున్నది అయినందుకు స్వామివారికి విరాళంగా రూ10116 లను ఆలయంలో చైర్మన్ విరీతదేవిఫణికి అందచేశారు.దాతలకు స్వామివారి చిత్రపటాన్ని అందచేసి దుశ్శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందచేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు,ఈఓడి. సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తి కి ఆర్థికసాయం

**మలికిపురం మార్చి 27 ప్రభాత వార్త** : అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం మండలం కేశనపల్లి గ్రామంలో ఇటీవలే బైక్ ప్రమాదంలో వెన్నెముక విరిగి మంచాన పడి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ముత్యాల వెంకటేశ్వరరావు కి ఎన్నారై లంకపల్లి రాజు 50 వేల రూపాయలు హైదరాబాద్ కు చెందిన బిల్డర్ సూదా గంగరాజు చంటి 30 వేల రూపాయలు కలిపి 80 వేల రూపాయలు రాజోలు నియోజకవర్గం జనసేన నాయకులు ఆధ్వర్యంలోమల్కిపురం మండల అధ్యక్షులు మల్లెపూడి సత్తిబాబు అధ్యక్షతన గ్రామశాఖ అధ్యక్షులు అడబాల నాని సమక్షంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగావెంకటేశ్వర రావు కి ఆర్థిక సాయం చేసారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దిరిసాల బాలాజీ , రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తాడి మోహన్ కుమార్ ,జనసేన నాయకులు డాక్టర్ రమేష్ బాబు , సఖినేటిపల్లి మండల అధ్యక్షులు గుబ్బల ఫణి కుమార్ ,గెడ్డం మహాలక్ష్మి ప్రసాద్ , బోనం సాయి ఉండపల్లి అంజి ,రావూరి నాగు ,పోలిశెట్టి గణేష్ రాపాక మహేష్ మరియు కేసనపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకులు అడబాల నగేష్ , అడబాల వెంకటేశ్వరరావు, బొరుసు బంగార్రాజు,రావూరి త్రినాధ్ ,ఎర్రంశెట్టి సుబ్బరావు, తదితరులు పాల్గొన్నారు



# మహిళా సంక్షేమమే సీఎం ఆకాంక్ష

**• ఎంపీ వంగా గీతవిశ్వనాద్ • రూ. 25.32 కోట్ల ఆసరా చెక్ పంపిణీ**

**•పాల్గొన్న ఎమ్మెల్యే ద్వారంపూడి, నేతలు, అధికారులు**



**కాకినాడ సిటీ, మార్చి 27,(ప్రభాతవార్త) :** మహిళల అభివృద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని పార్లమెంట్ సభ్యురాలు వంగా గీతవిశ్వనాద్ పేర్కొన్నారు. స్థానిక జగన్నాథపురం ఎంఎస్ఎన్ చార్టీస్ సమీపంలోని పైడా గ్రౌండ్స్‌లో రూ. 25.32 కోట్ల వైఎస్సార్ ఆసరా మెగా చెక్ పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పలువురు నాయకులు హాజరయ్యారు. సీఎం జగన్ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. తొలుత నాయకులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ గీత మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు పెద్దపీట వేశారన్నారు. రాజకీయ ప్రాధాన్యత నుంచి అన్ని ప్రభుత్వ పథకాలను మహిళలకే చెందేలా సీఎం తీసుకున్న నిర్ణయం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ముఖ్యంగా ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పరితపించే పాలకులు ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఇలాంటి ముఖ్యమంత్రిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలన్నారు.

కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ రుణాలు మాఫీ చేస్తానని 2014లో చంద్రబాబు హామీ ఇచ్చి మహిళలను మోసం చేశారన్నారు. సీఎం జగన్ మాత్రం ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా మూడు విడతలుగా వైఎస్ఆర్ ఆసరా ద్వారా రుణమాఫీ చేసి మాట నిలుపుకున్నారన్నారు. కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి మాట్లాడుతూ ఒకప్పుడు వైఎస్సార్, ఇప్పుడు ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అన్ని విధాలా అగ్రపీఠం వేశారన్నారు.

వైఎస్సార్‌సీపీ కాకినాడ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించడంతోపాటు కుటుంబ బాధ్యతలను నెరవేర్చడంలో కూడా ప్రభుత్వ పథకాలు ఎంతగానో తోడ్పడుతున్నాయన్నారు.

అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా ద్వారా మూడు విడతల్లో ఇప్పటి వరకు 75.23 కోట్ల రూపాయలను లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. కాకినాడ అర్బన్ పరిధిలో మూడివ విడత 3,595 స్వయం సహాయక సంఘాలకు గాను 36,751 మంది లబ్ధి పొందుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రిపద్మశ్రీ, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్‌కుమార్, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వర్థినీడి సుజాత, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్లు మీసాల శ్రీదేవి, బొర్రా రమణ, కామాడి సీత, ఎంజీకే కిషోర్, నందం,కొప్పనాతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**కాకినాడ రూరల్ ,మార్చి 27 (ప్రభాతవార్త) :** రమణయ్యపేట ఎమ్మెల్యే కన్నబాబు క్యాంపు కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 22 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు . కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప, కాకినాడ రూరల్ మండలాల్లోని వివిధ ప్రమాదాల వల్ల చికిత్స పొందిన వారికి, మరణించిన వారి కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ ప్రతి పేదవాడి గుండె చప్పుడు తెలుసుకుని వారిని ఆదుకొని వారి కుటుంబాలకు ఆర్థికంగా భరోసా కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నురుకుర్తి రామకృష్ణ, ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, గొల్లపల్లి బాబులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు రామలింగేశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకం.. అన్నదానం

**రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త :**అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి లోగల మంగళవారం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉన్న రామలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకం, కళ్యాణం అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని అలయకమిటీ తెలిపారు.


**3న మండల పరిషత్ సమావేశం :** రాజవొమ్మంగి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఏప్రిల్ 3 తేదీన మధ్యాహ్నం ఒంటిగంటకు ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ బాపన్నదొర తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరుకావాలని అన్నారు. ప్రజాప్రతినిధులు కూడా హాజరు కావాలని కోరుతున్నారు..

## అభివృద్ధికి వైయస్సార్ సీపీ కట్టుబడి ఉంది



**యు.కొత్తపల్లి, మార్చి 27 (ప్రభాతవార్త):** గ్రామాల అభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని జడ్పీటిసి గుబ్బల తులసి కుమార్, మండల కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావులు అన్నారు. మండలంలోని కొండవరం శివారు సొంటి వారి పాకల్లో రూ: 15 లక్షలతో సీసీ డ్రైనేజీలు, వాకతిప్ప లో స్మశాన అభివృద్ధికి రూ మూడు లక్షలు, కొత్తపల్లిలో రూ. 8 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీపీ, జిల్లా పరిషత్, పంచాయతీల నిధులతో ఈ అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించడం జరిగిందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా దృష్టిలో ఉంచుకునే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నరన్నారు. కార్యక్రమములో వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, చెట్టు బత్తిని సురేష్ కుమార్, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, కొత్తపల్లి పిఎసిఎస్ అధ్యక్షుడు మారిశెట్టి సత్తిబాబు, సర్పంచులు కర్రి చిన్నారావు, పాలాని దొరబాబు, ఎంపీటీసీలు రాయుడు విష్ణు, అనిశెట్టి వెంకట సుభాషిణి, వైయస్సార్ సిపి నాయకులు గాది గంగ బాబు దాకే రాజ్ కుమార్, గవర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## బ్యాంక్ పంట రుణాలు చెల్లించి తిరిగి పొందండి: మేనేజర్ జి. వి. రమణ



**రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త :** పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి రాబోయే ఖరీఫ్ సాగుకు తిరిగి పొందాలని బ్యాంక్ ఆఫ్ ఇండియా జడ్డంగి బ్రాంచ్ మేనేజర్ జి.వి. రమణ అన్నారు. గత ఏడాది 1,000 మంది రైతులకు రూ.6 కోట్లు రుణాలు ఇచ్చామని అన్నారు. 80 మంది రూ.48 లక్షల మొండి బకాయిలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భరత్, సిబ్బంది పాల్గొన్నారు.

**ఇంటర్ పరీక్షకు 15 మంది గైర్హాజర్ :** రాజవొమ్మంగి ఎ.పి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల పరీక్షా కేంద్రంలో సోమవారం జరిగిన ఇంటర్ పరీక్షలకు 15 మంది గైర్హాజరయ్యారని నూతన చీప్ సూపరిండేంట్ ఈపూరి ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు.

## అయినవిల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం



**అయినవిల్లి, మార్చి 27 (ప్రభాత వార్త ) :** జగనన్న మూడున్నర ఏళ్ళ పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపలో అర్హతల ప్రకారం సంక్షేమ ఫలాలు లభించాయని పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. అయినవిల్లి మండలంలోని అయినవిల్లి గ్రామంలో మూడవరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం ఎమ్మెల్యే నిర్వహించారు.ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఏ కుటుంబానికి ఎంతెంత లబ్ధి చేకూరిందో ఎమ్మెల్యే వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని అక్కడే ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు దేవుడి దయవల్ల మీ అందరి చల్లని దీవెనలతో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి మూడేళ్ల పాలన కొనసాగింధన్నారు. ఈ మూడేళ్లలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సుపరిపాలన అందించడం జరిగిందన్నారు. నవరత్నాల పేరుతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. కొంత మంది తమకు రేషన్ కార్డు కాలేదని, మరికొంతమంది ఇంటి స్థలాలు ఇవ్వలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి వెంటనే అర్హులైన వారికి ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశించారు. కొంతమంది అవ్వా తాతలు జగన్ ప్రభుత్వం పై దీవెనలు కురిపిస్తూ చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.ఎమ్మెల్యే ప్రజలతో మమేకమై కలిసి మాట్లాడి గత ప్రభుత్వానికి ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించారు. ప్రజలకు , ప్రభుత్వానికి మధ్య దళారీ వ్యవస్థ లేకుండా, మధ్యవర్తి లేకుండా, లంచాలు లేకుండా, అర్హత కలిగిన ప్రతి ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలును అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని ప్రజలకు వివరించారు. కులమతాలు, రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం, సాంకేతిక కారణాలతో ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.ఎవరికైనా అర్హత ఉండి సాంకేతిక కారణాల దృష్ట్యా పథకాలు అందకపోతే గ్రామ సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే, పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాస్, ఆలయ చైర్మన్ నంబూరి వెంకన్న బాబు రాజు, ఉమ్మడి జిల్లాల వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొంతు రాజేంద్రప్రసాద్,బయ్యా చినబాబు, నంబూరి రాంబాబు,గుత్తుల శ్రీరామమూర్తి,పులిదిండి ప్రభాకర్,గుత్తుల నాగబాబు,వార లక్ష్మీ నరసింహ రామ్,తాటిపాక జ్యోషి కుమార్,మద్దింశెట్టి రాంబాబు,దాకారపు తులసీరామ్,పొద్దేకు బద్ర, బడుగు దుర్గాదేవి, రెడ్డి సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## అడవికి నిప్పు పెట్టడం చట్టరీత్యా నేరం

**రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త :** అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గింజర్తి గ్రామంలో సర్పంచ్ అగురి సుబ్బలక్ష్మి అధ్యక్షతన అడవికి నిప్పు పెట్టడం వలన జరిగే నష్టాలపై చేరుకుంపాలెం సెక్షన్ ఆఫీసర్ కె. బాలాజీ అవగాహన కల్పించారు. అడవులకు. నిప్పు పెట్టడం చట్టరీత్యా నేరమని వివరించారు. అడవికి నిప్పు పెట్టడం అడవిలో బాటు వన్యమృగాలు, సరీసృపాలు, వనమూలికల వనాలు అంతరించిపోతాయని అన్నారు. మానవుడు జీవనానికి అడవులు అత్యవసరమని తెలిపారు. ర్యాలీ ని నిర్వహించి గ్రామమంతా తిరిగారు. ఈకార్యక్రమంలో తంటికొండ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి, సెక్షన్ ఆఫీసర్ కె. బాలాజీ, బీట్ ఆఫీసర్లు కె. అప్పారావు, సి.హెచ్ నరేష్ బాబు, ప్రొడక్షన్ సిబ్బంది భూలోకం, కుమార్, శ్రీను, కాశీ , స్థానికులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు పరామర్శ



**అమలాపురం రూరల్, మార్చి 27, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం బండారులంక పేరివారి కాలనీలో అగ్నిప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన బాధితులను తెలుగు దేశం పార్టీ అమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ,మాజీ శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబులు సోమవారం పరామర్శించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిచ్చుక శ్యామ్ ఆధ్వర్యంలో అగ్ని బాధితులను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ శైలం దేవస్థానం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి, పిచ్చుక శ్యామ్,మాడా మాధవి, కేబుల్ దుర్గ, మావూరి శివ,కోట రమేష్, కార్యకర్తలు సమాకూర్చిన 25 కేజీల వంతున బియ్యం, నిత్యవసర సరుకులు, చేనేత చీరలను బాధితులకు అందజేశారు. తొమ్మిది కుటుంబాలకు సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు,రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి,తిక్కిరెడ్డి నేతాజీ, పెచ్చెట్టి విజయలక్ష్మి, బొర్రా ఈశ్వరరావు, బడుగు సత్యనారాయణ, పొలమూరి ధర్మ పాల్, మంద గెద్దయ్య, వలవల శివరావు,పుత్సల వరదరాజులు, చింతపట్ల గంగ సత్యనారాయణ,గుమ్మిడి సత్తిబాబు మాడా దుర్గ, యాళ్ల సుబ్బలక్ష్మి, చందన శంకరరావు, చందన బసవ రాజు, బళ్ళ వెంకటేశ్వరరావు, బళ్ళ వీర్రాజు,కొండా రాజు, బండి సుబ్బారావు,మావూరి శివ, కొల్లు అంబేద్కర్, చింతా పోతురాజు, వసా భీమశంకర్, నల్లా సత్యానందం, ఊటుకూరి వెంకన్న, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కాట్రు శ్రీను బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ క్రిస్టియన్లను ఎస్సీలలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధం

### - బీజేపి ఎస్సీ మోర్చా.

**అమలాపురం కలెక్టరేట్, మార్చి 27, ప్రభాతవార్త :**వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రం లో ఎస్సీ క్రిస్టియన్లను ఎస్సీలలో చేర్చాలని అసెంబ్లీ తీర్మానం చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా వ్యతిరేకిస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకురిమిల్లి వెంకటేశ్వరవు అన్నారు. బిజెపి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సోమ వీర్రాజు, ఎస్సీ మోర్చా బిజెపి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గుడిసె దేవానంద్ ల పిలుపుమేరకు సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టర్ కు స్పందన లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొన్న జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ఇటువంటి రాజ్యాంగ విరుద్ధమైన తీర్మానాలు వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీలో చేసి తీర్మానించడం రాజ్యాంగాన్ని దిక్కరించడమే అని అన్నారు. ముందుగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా కలెక్టరేట్ వద్ద తమ నిరసనలు తెలిపి వెంటనే వైసిపి ప్రభుత్వం ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కి మెమరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆకుమర్తి బేబీ రాణి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూరి రాజేష్, పొనుగుపాటి శ్రీనివాస్ ఎస్సీ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ, జంగా రాజేంద్ర ఎస్సీ మార్కెట్ జిల్లా జనరల్ సెక్రెటరీ, దాకే వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్మకం పై కేసు నమోదు



**గండేపల్లి మార్చి 27 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామ శివారు దాబా హొటల్ సెంటర్లోని మణికంఠ దాబా హొటల్ కు అనుకొని ఉన్న పాన్ షాప్ లో అక్రమ మద్యం అమ్మకం చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు గండేపల్లి ఎస్ఐ గణేష్ కుమార్ తమ సిబ్బంది సహాయంతో పాన్ షాప్ పై దాడి చేసి అక్రమంగా మద్యం అమ్ముతున్న మార్ని త్రిమూర్తులు ను ఆసామిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 3,350 రూపాయలు విలువ చేసే మద్యం బాటిళ్లను స్వాధీన పర్చుకుని అతని పై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం పెద్దాపురం కోర్ట్ కి పంపడమైనదని ఎస్ఐ తెలిపారు..ఎవరైనా అక్రమ మద్యం అమ్మిన దాబా హొటల్లో మందు సిట్టింగులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామని గండేపల్లి ఎస్ఐ వై. గణేష్ కుమార్ హెచ్చరించారు



## మహిళల ఆర్ధిక, సామాజిక, రాజకీయ చైతన్యానికి కృషి..

**కొత్తపేట మార్చి 27(ప్రభాత వార్త) :** ఎన్నికల రోజు వరకు అక్క చెల్లెమ్మలకు ఉన్న పొదుపు సంఘాల రుణాల మొత్తం సొమ్మును 4 దఫాలుగా నేరుగా వారి చేతికే అందిస్తాం అని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అక్షరాల నిలబెట్టుకుంటూ 3 వ విడత వై.యస్.ఆర్.ఆసరా ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని డ్వాక్రా అక్కచెల్లెమ్మలు 78.94 లక్షల మందికి 6,419.89 కోట్ల రూపాయలు కలిపి ఇప్పటి వరకు 19,178.17 కోట్ల రూపాయలు నేరుగా వారి ఖాతాలలోకి ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం జమ చేసింది అని ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేటలో మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు జరిగిన వై.యస్.ఆర్.ఆసరా కార్యక్రమంలో చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొత్తపేట నియోజకవర్గంలోనే అత్యధికంగా 6297 పొదుపు సంఘాలకు 54 కోట్ల 77 లక్షల 35 వేల 379 రూపాయలు జమ చేయడం జరుగుతుంది అని, కొత్తపేట మండలంలో 1672 పొదుపు సంఘాలకు 15 కోట్ల 85 లక్షల 51 వేల 372 రూపాయలు జమ చేయడం జరుగుతుంది అని చిర్ల తెలియచేశారు. కొన్ని రకాల సాంకేతిక కారణాల రీత్యా వై.యస్.ఆర్.ఆసరా అందని పొదుపు సంఘాలకు కూడా ఈ సంవత్సరం మొత్తం నగదు జమ చేయనున్నారని డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ఎలాంటి సిఫార్సులు అవసరం లేకుండా నేరుగా వారి ఖాతాలలోకి ఈ డబ్బు జమచేయడం జరుగుతుంది అని, ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వేసవిలో వ్యాయామం ఇబ్బందా?



**మామూలుగానే ఎండవేడికి చెమట చిరాకు పెడుతుంటుంది. ఇక వ్యాయామం చేస్తోంటే ఇంకా ఇబ్బంది పెట్టేయదు? అలాగని విరామం ప్రకటించేద్దాం అనుకుంటున్నారా? అదే వద్దంటున్నారు నిపుణులు.**

- ఈ కాలం త్వరగా పొద్దెక్కుంతుంది. వేడీ వేగంగా ప్రారంభమవుతుంది. రోజూ చేసే సమయానికి గంట ముందుకి షెడ్యూల్ మార్చుకోండి. సూర్యోదయానికి ముందే వ్యాయామం ప్రారంభిస్తే. వాతావరణం చల్లగా ఉంటుంది. కాబట్టి, చెమట సమస్య ఉండదు. పోనీ.. చల్లటి నీటితో స్ప్రే బాటిల్ దగ్గర పెట్టుకోండి. వ్యాయామం తర్వాత ఒళ్లు వేడెక్కినట్టు అనిపించినా, చిరాగ్గా అనిపించినా ముఖాన ఈ నీటిని స్ప్రే చేసుకుంటే తాజాగా అనిపిస్తుంది.
- ఏకధాటిగా చేయడం కూడా ఒక సమస్యే! కాబట్టి ఉదయం లేదా సాయంత్రం ఒక గంట అన్న పక్కా నియమాలొద్దు. ఉదయం 10 నిమిషాలే చేయాలనిపించిందా అంతే చేయండి. సాయంత్రం కుదిరితే అప్పుడే చేయండి. ఆఫీసులో భోజనమయ్యాక నాలుగు అడుగులేసినా సరే! ఎప్పుడు చేశామన్న దానికంటే దాన్ని కొనసాగించామా లేదా అన్నదానికే ప్రాధాన్యం ఇవ్వాలి.
- వేడికి ఒంట్లో సత్తువ అంతా క్షీణిస్తున్నట్లు అనిపిస్తుంది. రోజూ చేసే వ్యాయామాలైనా ఈ కాలం త్వరగా అలసిపోతుంటాం. కాబట్టి, పక్కాగా అనుకున్నవన్నీ చేసేయాలన్న కఠిన నిబంధనలొద్దు. ఇంట్లో, జిమ్‌లో కుస్తీలు పట్టలేకపోతున్నా అనిపిస్తే స్విమ్మింగ్, షటిల్, సాయంత్ర చల్లగాలికి నడక.. ఇలా ఏవైనా కొత్తవి ప్రయత్నించినా ప్రయోజనకరమే!
- దుస్తుల ఎంపికనీ చూసుకోవాలి. వదులుగా, తక్కువ వేడిని గ్రహించే లేత రంగు వస్త్రాలకే ప్రాధాన్యం ఇవ్వండి. చెమటను త్వరగా పీల్చుకునేలానూ ఉండాలి. వెంట నీళ్లసీసా ఉంచుకోవడం తప్పనిసరి. ప్రతి 15 నిమిషాలకు నీరు తీసుకునేలా నియమం పెట్టుకుంటే డీ హైడ్రేషన్, అలసట వంటివి ఉండవు. అయితే ఒకేసారి ఎక్కువగా తీసుకోవద్దు. కొద్దికొద్దిగా తీసుకుంటే కడుపులో తిప్పడం, నొప్పి వంటివి ఉండవు. ❑

# ఒలింపిక్స్ పసిడే ముఖ్య లక్ష్యం

**సంవత్సరం మారినా.. వేదిక మారినా.. తలపడే విభాగం మారినా..నిఖత్ జరీన్ దూకుడు మాత్రం మారలేదు. వరుసగా రెండో ఏడాది ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఈ తెలంగాణ బాక్సర్. ఇక ఒలింపిక్స్ పసిడిని ముద్దాడడమే లక్ష్యమంటోంది. ఆ కలను అందుకునే దిశగా సాగుతానని చెప్పిన ఆమె విజయం గూర్చి తెలుసుకుందాం.**




దిగ్గజ బాక్సర్ మేరీకోమ్‌ను సవాల్ చేసినప్పుడు ఆ అమ్మాయికి ఎందుకంత పొగరు? అని అన్నారు. చిన్నతనం నుంచి కట్టుబాట్లను దాటి.. సామాజిక అడ్డంకులను అధిగమించి.. సమస్యలను వెనక్కునెట్టి.. పోరాటాన్నే నమ్ముకున్న ఆమెకు తన సత్తాపై ఉన్న నమ్మకమిచ్చిన పొగరది! సెలక్షన్ ట్రయల్స్‌లో మేరీ చేతిలో ఓడిపోగానే.. ఆ అమ్మాయిని తక్కువ అంచనా వేశారు. కానీ ఎన్నో ఆటుపోట్లను చూసిన ఆమె.. కసితో ఎదిగింది. ఇప్పుడు ఒక్కసారి కాదు రెండు సార్లు విశ్వ విజేతగా అవతరించింది. ప్రపంచంలో మరే బాక్సర్‌కు సాధ్యం కాని రీతిలో మేరీకోమ్ ఆరుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు ఆ దిగ్గజ బాటలోనే సాగుతున్న నిఖత్.. మేరీ తర్వాత ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో ఒకటి కంటే ఎక్కువ స్వర్ణాలు గెలిచిన భారత బాక్సర్‌గా చరిత్ర సృష్టించింది. 2021 అక్టోబర్ నుంచి నిఖత్ ఒక్క బౌట్ కూడా ఓడిపోలేదు. రెండు సార్లు జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. నిరుడు స్ట్రాంజా స్మారక బాక్సింగ్ టోర్నీలో, ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో, కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణాలు దక్కించు కుంది. అన్ని సెలక్షన్ ట్రయల్స్‌లోనూ పైచేయి సాధించింది.

నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. వరుసగా రెండు సార్లు ప్రపంచ ఛాంపియన్ కావడం అద్భుతమైన అనుభూతినిస్తోంది. స్వదేశంలో జరిగిన ఈ పోటీల్లో మద్దతుగా నిలబడ్డ అభిమానులకు ధన్యవాదాలు. ఈ స్వర్ణం దేశానికి అంకితం. ఆటపై ప్రేమే నన్ను నడిపిస్తోంది. దేశం కోసం పతకాలు సాధించాలనే పట్టుదల, రింగ్‌లో దిగితే వంద శాతం పోరాడాలనే అంకిత భావంతో సాగుతున్నా. ప్రత్యర్థి ఎవరైనా గెలవాలనే ధైర్యం ప్రదర్శిస్తా. ఒలింఫిక్స్ ఆడాలి. అందులో స్వర్ణం గెలవాలి. ఇదే నిత్యం నన్ను ప్రేరేపిస్తోంది. ఇప్పటివరకూ నా కెరీర్‌లో అత్యంత కఠినమైన ఛాంపియన్‌షిప్స్ ఇదే. బరువు విభాగం మారడంతో సీడింగ్ దక్కలేదు. దీంతో ఆరు బౌట్లలో తలపడాల్సి వచ్చింది. పైగా ప్రతి ప్రత్యర్థి కూడా గట్టి సవాలు విసిరారు. రెండో రౌండో టాప్‌సీడ్, ఆఫ్రికా ఛాంపియన్ రొమేసా, సెమీస్‌లో రియో ఒలింపిక్స్ కాంస్య విజేత వాలెన్సియాతో తలపడి గెలిచా. హెరెరాతో ప్రిక్వార్టర్స్‌లో పెదవి గాయమైనా పై చేయి సాధించా. అప్పటికే మూడు బౌట్లు ఆడడంతో క్వార్టర్స్‌లో రక్సాత్‌తో పోరులో అలసిపోయినట్లు అనిపించింది. కానీ తిరిగి పుంజుకుని 5–2తో నెగ్గా. ఇక ఫైనల్ సమరం కూడా హోరాహోరీగానే సాగింది. స్వదేశంలో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లోపోటీపడడం ఎంతో ఆనందంగా ఉంది. తరచుగా ఈ అవకాశం రాదు. సొంత అభిమానుల మధ్యలో విజయాలు సాధించడం ప్రత్యేకంగా అనిపిస్తోంది. తల్లిదండ్రుల ముందు టైటిల్ నెగ్గడం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఇక ఒత్తిడి అనేదే లేదు. నేను సవాళ్లను ఇష్టపడతా. ఒత్తిడిలోనే అత్యుత్తమ ప్రదర్శన చేస్తా. ఇక్కడి ప్రజల మద్దతు కారణంగా ప్రత్యర్థితో పోలిస్తే మనకే ప్రయాజనం కలుగుతుంది.



నిరుడు ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆడిన తర్వాత.. పారిస్ ఒలింపిక్స్ దృష్టిలో పెట్టుకుని బరువు విభాగం మారాలనుకున్నా 54తో పోలిస్తే 50 కేజీలకు మారడమే సులువనిపించింది. బరువు పెరగడం కంటే తగ్గాలనే నిర్ణయించుకున్నా. అందుకోసం కష్టపడ్డా. ఆహార నియమాలు పాటించా. ఒలింపిక్స్‌కు ముందు ఈ విభాగంలో మన ప్రదర్శన ఎలా ఉంటుందో తెలుసుకోవాలనే నిరుడు కామన్వెల్త్ క్రీడల్లో 50 కేజీల విభాగంలో తలపడ్డా. అప్పుడు పసిడి నెగ్గా. ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో గెలిచా. ముందుగా ఈ విజయాన్ని ఆస్వాదిస్తా. ఆ తర్వాత ఆసియా క్రీడల కోసంసన్నద్ధమవ్వాలి. అందులో మెరుగైన ప్రదర్శనతో పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాలి. ఒలింపిక్స్ బాక్సింగ్‌లో భారత్‌కు తొలి స్వర్ణాన్ని అందించి నా కలతో పాటు దేశం స్వప్నాన్ని సాకారం చేయాలన్నదే లక్ష్యం. ❑

# నిరంతర సాధన అవసరం



**పనిచేసే చోట మీరు అనుకున్న లక్ష్యం సాధించా లంటే నిరంతర సాధన తప్పనిసరి. అందుకోసం మిమ్మల్ని మీరు ప్రతీ క్షణం ప్రోత్సహించుకోవాలి.**

- మీరు ఏయే లక్ష్యాలను పూర్తి చేయాలను కుంటున్నారో అనే విషయాన్ని ముందు నిర్ణయించుకోవాలి. పెద్ద లక్ష్యన్ని పెట్టుకోండి. అయితే ఒక్కరోజులో దాన్ని సాధించలేరనే విషయం గుర్తుంచుకోండి. దాన్ని చేరుకోవడానికి చిన్న చిన్న మెట్లను ఏర్పరుచుకోండి. రోజులో మీకు అతిముఖ్యమైన పనిని ముందు చేయడానికి సిద్ధం కండి.
- ఏ రంగంలో ఉన్నా నిరంతర శోధన తప్పనిసరి అప్పుడే ఆయా రంగాల్లో సత్తా చూపగలుగుతారు. ఇందుకోసం నిరంతర పర్యవేక్షణ, నేర్పు చాలా అవసరం. పనికి సంబంధించి రోజుతో మొదలుపెట్టి వారానికి సరిపడా ప్రణాళిక రూపొందించుకోవాలి. దానికి అనుగుణంగా ముందుకు సాగాలి.
- కొత్తగా ఉద్యోగంలో చేరిన వారు చేస్తున్న పనిలో అర్థం కాని విషయాలను సహోద్యోగులు లేదా పై అధికారినో లేదా ఆ రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని అడిగి నివృత్తి చేసుకోవాలి. అడిగితే ఏమనుకుంటారో అన్న మీమాంసవద్దు.
- లక్ష్యాన్ని ఓ చోట కనిపించేలా రాసి పెట్టుకోవాలి. నిరంతరం దాన్ని చూస్తే ఉంటే సాధించాలనే తపన పెరుగుతుంది. ఆ రోజుకు మీరు అనుకున్న పనులను పూర్తిచేస్తే మీకు మీరే శభాష్ అనుకోండి. వీలైతే ఓ కేకో, చాక్లెట్‌తోనో పండుగ చేసుకోండి.
- మీ చుట్టు స్ఫూర్తిమంతమైన వ్యక్తులు ఉండేలా చూసుకోవాలి. అలాగే వారి సూచనలు, సలహాలను తీసుకుంటూ ముందుకు నడవాలి. మీ లక్ష్యసాధన ఎంత వరకు వచ్చిందనే విషయాన్ని సమీక్షించుకోండి ఇది చాలా అవసరం.
- లక్ష్యానికి సంబంధించిన విషయాలపైనే దృష్టిపెట్టాలి. మిగతా వాటికి ప్రాముఖ్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ❑

## చెలి చిట్కా



కాకరకాయల్లో చేదు పోవాలంటే వాటిని ముక్కలుగా కోసి ఉప్పు నీళ్లలో అరగంట ఉంచితే సరి కూర రుచిగా ఉంటుంది. ముక్కలూ త్వరగా వేగుతాయి. ❑

# చర్మతత్వానికో లేపనం ..

**సీజన్ మారుతున్నప్పుడల్లా చర్మం తీరు మారుతుంది. దానికి తగినట్లు వేసే లేపనాలు ముఖాన్ని మెరిసేలా చేస్తాయి. అందుకు నిపుణులు చెబుతున్న ఈ ఫేస్ మాస్కుల గురించి తెలుసుకుందాం..**

**పొడి చర్మానికి..** యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మెండుగా ఉండే తేనె పొడి చర్మానికి ఔషధంలా పనిచేస్తుంది. పేలవంగా మారినా చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. పొడిబారే చర్మ తత్వం ఉన్నప్పుడు తేనె చక్కటి ఉపశమనం అందిస్తుంది. పచ్చిపాలకు తేనె కలిపి ముఖానికి రాసి ఆరనిచ్చి కడిగితే చర్మం తేమగా మారుతుంది. చెంచా చొప్పున తేనె కలబంద పాలకు తేనె కలిపి ముఖానికి రాసి ఆరనిచ్చి కడిగితే చర్మం తేమగా మారుతుంది. చెంచా చొప్పున తేనె, కలబంద గుజ్జుకు రెండు చుక్కలు ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కలిపి. ముఖానికి పూత వేయాలి. పది నిమిషాలయ్యాక కడిగితే చాలు ఇది చర్మానికి మాయిశ్చ రైజర్‌లా పనిచేసి మృదుత్వాన్ని అందిస్తుంది.

**జిడ్డుకు దూరంగా..** ముఖం తరచూ జిడ్డు కారుతుంటే.. రెండు చెంచాల నీటిలో కొద్దిగా వంటసోడా కలిపి ముఖానికి రాయండి. పది నిమిషాలాగి చల్లటి నీటితో శుభ్రం చేసుకుంటే సరి.



ఈ లేపనం చర్మ రుంధ్రాల్లో మురికి, నూనెలను పోగొడుతుంది. అంతేకాదు నల్లని మచ్చలు, గీతలు కూడా దూరమవుతాయి.

**రెండు రకాల చర్మతత్వం...** కొన్నిసార్లు జిడ్డుగా, మరొకసారి పొడిబారినట్లుండే చర్మతత్వం కొందరిలో కనిపి స్తుంది. ఇలాంటప్పుడు మేను కాంతిమంతంగా మారా లంటే. ఒక గుడ్డు తెల్లసొనకు తేనె, చెంచా నారింజ రసం, పావుచెంచా పసుపు కలిపి ముఖం, మెడ, చేతులకు రాయాలి. ఆరాక చల్లటి నీటితో కడిగేస్తే చాలు. ముఖ చర్మమంతా ఒకేలా మెరుపు లీనుతుంది. ❑

# పరీక్షల సమయంలో పోషకాలు

**పిల్లలకు పరీక్షలు. చదివినవన్నీ జ్ఞాపకం ఉండాలి.. చదవడానికి ఓపిక ఉండాలంటే పోషక విలువలున్న ఆహారాన్ని అందించాలంటున్నారు నిపుణులు.**

పరీక్షలప్పుడు పిల్లల్లో సాధారణంగానే ఆందోళన, ఒత్తిడి మొదలవుతుంది. ఇవి కూడా శరీరంలోని శక్తిని హరిస్తాయి. నిస్సత్తువగా మారుస్తాయి. ఆరోగ్యంతోపాటు జీవక్రియలు సమన్వయం చేయగల శక్తి పిల్లలకు ఉండాలంటే పోషక విలువలున్న బ్యాలెన్స్‌డ్ డైట్ ద్వారానే వీలవుతుంది. శరీరం డీహైడ్రేట్ కాకుండా మంచినీళ్లను తాగించాలి. శారీరకంతోపాటు శ్వాస సంబంధిత వ్యాయామాలను చేయిస్తే తగినంత ఆక్సిజన్ అంది, శరీరం శక్తిమంతమవుతుంది.



**సమన్వయంగా...** కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లుసహా పాల ఉత్పత్తులు, తాజా కూరగాయలు, పండ్లు వంటివి రోజువారీ ఆహారంలో ఉండాలి. కార్బొహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని తీసుకుంటే నిద్ర వస్తుందని కొందరు భావిస్తారు. కానీ వీటిలో పీచు, చక్కెర స్థాయులు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచడమే కాకుండా శరీరాన్ని శక్తిమంతంగా మారుస్తాయి. అన్నం, గోధుమ, బీన్స్, అరటిపండ్లు వంటివి జీర్ణమవడానికి కొంత సమయం పడుతుంది. దీంతో కాస్తంత మందంగా అనిపించే అవకాశం మాత్రమే ఉంటుంది. అయితే వీటిని పిల్లలకు అందించడం తప్పనిసరి. అలాగే పండ్లు, పాల ఉత్పత్తులోని కార్బొహైడేటు కాల్షియం వంటివి పిల్లలను ఒత్తిడికి దూరంగా ఉంచుతాయి. పండ్లతో చేసే స్మూతీలు రుచికరంగానూ ఉంటాయి. చదువుపై ఏకాగ్రతను పెంచుతాయి.

**అసమానతగా...** మూడుపూట్ల కడుపునిండా తినిపించాలి అనుకోవద్దు. కాస్త వెలితిగానే పెట్టండి. అయితే అన్ని రకాల ప్రయోజనాలూ అందేలా చూడాలి. ఉదయం ఇడ్లీ, దోశ, ఉడికించిన గుడ్లు, పండ్లు, టోస్ట్, కూరగాయల ముక్కలు, మొలకలు ఉంచిన శాండ్‌విచ్ వంటివి కడుపు నిండేలా ఇవ్వాలి. మధ్యాహ్నభోజనం తేలికగా అరిగేలా ఉండాలి. ఇందులో తక్కువ మోతాదులో గింజధాన్యాలు, విత్తనాలు వంటివి మంచిది. ఇవి విటమిన్ ఈ, అసంతృప్త కొవ్వులు, ప్రొటీన్లను పుష్కలంగా శరీరానికి అందిస్తాయి. కార్బొహైడ్రేట్లను సమన్వయం చేస్తాయి. ఈ పోషకాలన్నీ మెదడు పనితీరును ఆరోగ్యంగా ఉంచి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. సాయంకాలం స్నాక్స్‌గా చేప లేదా చికెన్‌ను నూనెతోకాకుండా ఎయిర్‌ఫ్రై చేసి ఇస్తే మంచిది. అలాగే డిన్నర్ తక్కువగా తేలికగా జీర్ణమయ్యేలా క్రీంలేని వెజిటబుల్ లేదా ప్రొటీన్లుండేలా సూప్స్ ఇవ్వాలి. ❑

# రామనామము విశిష్టమైనది..

తల్లిదండ్రుల మాట జవదాటని తనయుడిగా, సత్యవాక్పరి పాలకుడిగా, ప్రజలను కంటికి రెప్పలా కాపాడే ధర్మ ప్రభువుగా అందరి మన్నలను పొందిన శ్రీరామచంద్రుడు ఎంతో మహోన్నతుడు. తమ్ముళ్ళ పట్ల ప్రేమానురాగాలు, భర్యాభార్తల మధ్య ఉండవలసిన అనురాగం, ఆప్యాయతలు, పిల్లల పట్ల తండ్రి బాధ్యత మొదలైనవన్నీ తాను ఆచరించి లోకానికి తెలియజెప్పిన ఆదర్శమూర్తి శ్రీరాముడు, రామాయణంలో పవిత్రతకు సీతాదేవి. సోదరమైత్రికి లక్ష్మణుడు, వినయానికి భరతుడు, విశ్వాసానికి గుహుడు, స్నేహానికి సుగ్రీవుడు, భక్తికి శబరి, ప్రభుసేవ, వాక్చాతుర్యానికి హనుమంతుడు ఇలా ప్రతి పాత్రామహోన్నత విలువలతో కూడుకుని ఆత్మీయత, అనుబంధం, అనురాగాలను గుర్తుచేస్తాయి.

కులమతాలకు అతీతంగా ధనిక బీద తారతమ్యాలు లేకుండా అందరినీ సమానంగా ప్రేమించడం, సమానధర్మాన్ని ఆచరించడం ఒక్క రాముడికి సాధ్యమైంది. అందుకే ఆయన ప్రజల మనసులలో శాశ్వతంగా నిలిచి పోయాడు. తండ్రి మాటను నిలబెట్టడానికి తన జీవితాన్ని, యౌవనాన్ని అడవిపాలు చేసుకున్న శ్రీరామచంద్రుడు ఎంతో మహోన్నతుడు. తల్లిదండ్రుల మాట జవదాటని తనయుడిగా, సత్యవాక్పరిపాలకుడిగా, ప్రజలను కంటికి రెప్పలా కాపాడే ధర్మ ప్రభువుగా జీవించి, అందరి మన్నలను పొందాడు. కోదండరాముని కథని ఎన్నిమార్లు విన్నా, చదివినా తనివి తీరదు.

రామ అనే శబ్దం ఒకసారి పటిస్తే విష్ణు సహస్రనామాలు ఒకసారి పఠించిన దానితో సమానము అంటారు. శ్రీరామనవమి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించి, చైత్ర శుద్ధ నవమినాడు దేశమంతా శ్రీ సీతారామ కళ్యాణం జరుపుతారు. శ్రీరామనవమి నాడు శ్రీరామచంద్రుడిని రంగురంగుల పూలతో అలంకరించి, రుచికరమైన పానకం, వడపప్పు నైవేద్యంగా సమర్పించి, సీతాదేవిని మారేడు దళములతో, ఆంజనేయస్వామిని తమలపాకులతో ఆర్చిస్తే అనంత ఫలవతాలు కలుగుతాయంటారు. 'రామ' అనే శబ్దం ఒకసారి పటిస్తే విష్ణుసహస్రనామాలు ఒకసారి పఠించిన దానితో సమానము అంటారు. కనుక రామనామము అంత విశిష్టమైనది. అన్ని నామములలో కెల్లా శ్రేష్టమైనది. సకల గుణాభిరాముడు, సద్గుణ సంపన్నుడు, సత్యధర్మ పరాయణుడు శ్రీరామచంద్రుడి జన్మదినం లోకానికంతటికీ పర్వదినం.

**- కాయల నాగేంద్ర**

ఆధ్యాత్మికం

# మరకలు పోగొట్టే పంచదార

**ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారంటే మెచ్చనిది ఎవరు?** కానీ, దీన్ని ఆహారంలో ఎంత తక్కువ వాడితే అంత మంచిదంటారు వైద్యులు. మరి దీన్ని కొంచెం వినియోగిస్తే చాలు.. మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయని మీకు తెలుసా? అవేంటంటే..



- పూలవాజుల్లో నీళ్ల మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి.
- బేక్ చేసిన బిస్కెట్లూ పప్‌లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నమూటలో పంచదారని వేసి పెట్టండి పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి.
- గడ్డిజాతి మొక్కల్ని (పోర్చ్యులాకా, లెమన్‌గ్రాస్, వీట్‌గ్రాస్) వంటివి పెంచేటప్పుడు మొదట్లో కొద్దిగా పంచదారని వేయండి. చక్కగా ఏపుగా ఎదుగుతాయి.
- దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పందారని కలిపి ఆ నీళ్లని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి సబ్బుతో ఉతికేస్తే మరక మాయమవుతుంది.
- చేతికంటిన మొండి గ్రీజు మరకలు పోవాలంటే.. కొద్దిగా పంచదార చల్లుకుని తర్వాత సబ్బుతో కడిగేసుకుంటే సరి. సులువుగా వదులుతుంది. ❑



# బెండకాయపచ్చడి

**కావాల్సినవి :** బెండకాయలు - పావుకిలో, పచ్చిమిర్చి-గుప్పెడు, చిన్న ఉల్లిపాయ-ఒకటి , చితపండు-కొద్దిగా నూనె-వేయించడానికి సరిపడా, ఉప్పు- తగినంత.

**తయారీ :** బెండకాయ, ఉల్లికాయ ముక్కలను కోసుకుని పక్కన పెట్టుకోవాలి. ముందుగా కడాయిలో బెండకాయ ముక్కలను వేసి నూనె లేకుండా వేయించాలి. ఇలా చేయడం వల్ల పచ్చడి జిగురు లేకుండా ఉంటుంది. తర్వాత కడాయిలో కొద్దిగా నూనె పోసి పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు, బెండకాయ ముక్కలు వేసి వేయించాలి. చివరిగా కొద్ది చింతపండును కూడా వేసి చిన్న మంట మీద బాగా మగ్గనివ్వాలి. చల్లారిన తర్వాత వీటిని మిక్సీలో వేసి పచ్చడి చేయాలి. ❑

# 'మెగా పవర్' ఫస్ట్‌లుక్

రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా మెగాపవర్' ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్‌ఆశీస్సులతో సత్య ఆర్ట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా ఇటీవల ప్రారంభమైన మెగాపవర్ చిత్రం ఫస్ట్‌లుక్‌ను సోమవారం విడుదల చేశారు.. శ్రీకల్యాణ్, శశిజంటగా



నటిస్తున్నారు. ఈచిత్రానికి గేదెల రవిచంద్ర దర్శకుడు.. అడబాల నాగబాబు, సాయినిర్మల, ఇల్లా అభిషేక్, సత్యమూర్తి గేదెల నిర్మాతలు.. మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు మెహర్ రమేష్, కెఎస్ రవీంద్ర(బాబీ) ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఈసందర్భంగా



దర్శక,నిర్మాతలు మాట్లాడారు.. రామచరణ్ పుట్టినరోజు సందర్భంగా మాసినిమా ఫస్ట్‌లుక్ విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. అలాగే మెగా ఫ్యామిలీ హీరోల సపోర్ట్‌తో ముందుకెళ్తున్నామన్నారు.. ఉగాది రోజున పూజా కార్యక్రమాలతో మొదలైన ఈచిత్రం మొదటి షెడ్యూల్ షూటింగ్ జరుగుతోందన్నారు. మదర్ సెంటిమెంట్‌తో సాగే యాక్షన్ ఎంటర్‌టైనర్ అన్నారు.. మంచిసినిమా అవుతుందనే నమ్మకం ఉందన్నారు. మెగా హీరోల అభిమానులు అందరి సపోర్ట్‌మాకు ఉంటుందని ఆశిస్తున్నామన్నారు.

# శ్రీనివాస్ బెల్లంకొండ ' ఛత్రపతి'

ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్ ప్రభాస్,రాజమౌళిల బ్లాక్ బస్టర్ మూవీ ఛత్రపతి రీమేక్‌తో హాపెనింగ్ తెలుగు హీరో శ్రీనివాస్ బెల్లంకొండను బాలీవుడ్‌లో లాంచ్ చేస్తోంది.. ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన స్టార్ డైరెక్టర్ వివి వినాయక్ , శ్రీనివాస్ బాలీవుడ్ లాంచ్ ప్యాడ్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. సోమవారం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. రిలీజ్ డేట్‌ను కూడ అనౌన్స్ చేశారు.. ఈచిత్రానికి ఛత్రపతి అని పేరు పెట్టారు.. సమ్మర్ స్పెషల్‌గా మే12న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.. ఫస్ట్‌లుక్ పోస్టర్ శ్రీనివాస్‌ను షర్ట్‌లేకుండా బీస్ట్ మోడ్‌లో ప్రజెంట్ చేసింది.. కండలు తిరిగిన దేహంతో శ్రీనివాస్



కన్పించారు.. ఒక చేతిలో రాగి చెంబుతో నీటిలో నిలబడి , వీపుపూ గాయాలతో కన్పించారు.. మెడ, చేతిపై పవిత్రమైన దారాలను ధరించారు.. పోస్టర్ భీకరమైన మేఘాలు శ్రీనివాస్ పాత్ర యొక్క అగ్రెని వ్‌ను సూచిస్తున్నాయి.. ఈసినిమాలో పవర్ ప్యాక్‌తో కూడిన పాత్రను పోషించేందుకు శ్రీనివాస్ అద్భుతమైన ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు.. వివి వినాయక్, శ్రీనివాస్‌ని యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో ప్రెజెంట్ చేశారు. బెల్లంకొండ శ్రీనివాస్ ఇప్పటికే డిజిలర్ వరల్డ్ వైడ్ బిగ్గెస్ట్ స్టార్లలో ఒకరిగా నిలిచారు.. శ్రీనివాస్ ఖూంబర్ (జయ జనకి నాయక హిందీ డబ్బింగ్) రికార్డు 700 మిలియన్ల వ్యూస్‌ను అధిగమించింది.. విమర్శకుల ప్రశంసలతో పాటు కమర్షియల్‌గా విజయవంతమైన చిత్రాలను రూపొందించటంలో పేరుగాంచిన పెన్ స్టూడియోస్ కు చెందిన డాక్టర్ జయంతిలాల్ గడా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. పెన్ మరుధర్ సినీ ఎంటర్‌టైన్‌మెంట్ ధవల్ జయంతిలాల్ గడా, అక్షయ్ జయంతిలాల్ గడా ఈచిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. భారీ బడ్జెట్‌తో ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మిస్తున్నారు.. ఒరిజినల్ కథను అందించిన రాజమౌళి తండ్రి కెవి విజయేంద్రప్రసాద్ రీమేక్ వెర్షన్‌కు కూడ రచయిత.. పలు తెలుగు, తమిళ చిత్రాలకు పనిచేసిన ఆలీ షఫీ కెమెరా మెన్‌గా వ్యవహరిస్తున్నారు. బాలీవుడ్ అప్ కమింగ్ కంపోజర్ తనిష్క్, బాగ్చి సంగీతం అందిస్తున్నారు.

# 'పరారీ' నుంచి ఎల్ల ఎల్ల సాంగ్

శ్రీ శంకర ఆర్ట్స్ బ్యానర్‌లో గాలి ప్రత్యూష సమర్పణలో యోగేశ్వర్ అతిధి జంటగా, సాయి శివాజీ దర్శకత్వంలోరూపొందుతున్న చిత్రం పరారీ.. జివివి గిరి నిర్మిస్తున్నారు. ఈచిత్రంలోని



ఎల్లఎల్ల సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు నక్కిన త్రినాధరావు విడుదల చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. ఎల్ల ఎల్ల సాంగ్‌నురిలీజ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. ఎపుడూ నా క్షేమం కోరే వ్యక్తుల్లో ఈ సినిమా నిర్మాత గిరి అన్న ఒకరు అన్నారు. వ్యాపారంలో రాజకీయాల్లో మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. ఇపుడు వారి అబ్బాయి యోగిని హీరోగా పరిచయం చేయటం ఆనందంగా ఉందన్నారు. యోగి సరస్వతి పుత్రుడు అన్నారు. ఈచిత్రంలోప్రొడక్షన్ వ్యాల్యూస్ చాలా బాగున్నాయన్నారు. పాటలుకూడ ఓ రేంజ్‌లో ఉన్నాయన్నారు. సినిమా మార్చి 30న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ అవుతుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత జివివి గిరి, సంగీత దర్శకుడు మహిత్ నారాయణ్, హీరో యోగేశ్వర్ తదితరులు మాట్లాడారు




# రామ్‌చరణ్-శంకర్ మూవీ 'గేమ్ చేంజర్'

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ పాన్‌ఇండియా మూవీ ఆర్‌సి15కి 'గేమ్ చేంజర్' అని టైటిల్‌ను ఖరారుచేశారు. ఎన్నో సూపర్‌హిట్ చిత్రాలను రూపొందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌లో ఈమూవీ రూపొందుతోంది.. భారీబడ్జెట్‌తో నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ అంచనాలకు



ధీటుగా గేమ్ చేంజర్‌ను నిర్మిస్తున్నారు. రామ్‌చరణ్ పుట్టినరోజు మార్చి 27 సందర్భంగా గేమ్ చేంజర్ టైటిల్ రివీల్ వీడియోను యూనిట్ విడుదల చేసింది. మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ పాన్‌ఇండియా ఇమేజ్‌కు తగ్గ టైటిల్‌ను స్టార్ డైరెక్టర్ శంకర్ ఖరారుచేశారు.. టైటిల్ రివీల్ అయిన సదరు వీడియో చూస్తే హీరో క్యారెక్టరైజేషన్ లార్జర్ దాన్ లైఫ్‌గా ట్రాన్స్‌పర్మేటివ్‌గా ఉందని తెలుస్తోంది. రామ్‌చరణ్ ఫస్ట్‌లుక్‌ను కూడవిడుదల చేయనున్నారు.

# 'పొన్నియిన్ సెల్వాన్ 2' ఆడియో

ఇండియన్ ఏస్ డైరెక్టర్ మణిరత్నం ఆవిష్కరిస్తున్న విజువల్ వండర్ పొన్నియిన్ సెల్వాన్ 2.. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ , మద్రాస్ టాకీస్ బ్యానర్లపై సుభాస్కరన్, మణిరత్నం ఈచిత్రాన్ని భారీస్థాయిలో భారీబడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.గత ఏడాది సెన్సేషనల్ హిట్ అయిన హిస్టారికల్ మూవీ పొన్నియిన్ సెల్వాన్1కి కొనసాగింపుగా పొన్నియిన్ సెల్వాన్2 తెరకెక్కు తోంది.. రెండో భాగంపై హై ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి.. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా పాన్‌ఇండియా మూవీగా తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో పొన్నియిన్ సెల్వాన్ 2 విడుదల కానుంది.. ప్రేమ, పగ, ప్రతీకారం, రాజకీయం, రాజ్యధికారం, వీరత్వం వంటి అంశాల చుటూటన



తిరిగే హిస్టారికల్ మూవీ కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన బిటిఎస్ వీడియో, ఆగనందే పాటకు మంచి స్పందన వచ్చింది.. ఈ మూవీ ట్రైలర్ ఆడియో లాంచ్‌ను చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంల్లో మార్చి 29న ఘనంగా నిర్వహించనున్నారు.. చిత్ర యూనిట్ సహా పలువురు స్టార్స్ ఈ వేడుకలో పాల్గొనున్నారు.. అత్యద్భుతమైన కోటలు, అంతకు మించిన కథ, కథనం, అందులో రాజతంత్రం, ఒకరికి ముగ్గురు హీరోలు, స్క్రీన్ నిండుగా హీరోయిన్లు అంటూ. వేరే లెవల్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో తెరకెక్కుతోంది.. పొన్నియిన్ సెల్వాన్ 2. విక్రమ్, జయం రవి, కార్తి ఐశ్వర్యారాయ్, త్రిష, జయరామ్ తదితరులు కీలకపాత్రల్లో కన్పించనూన్నరు. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా ఈ పాన్‌ఇండియా మూవీ తమిళ, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

# ఇది నా ప్రామిస్: నాని

నాచురల్‌స్టార్ నాని మాసియస్ట్ పాన్‌ఇండియా మూవీ 'దసరా'.. ఈచిత్రం కోసం దేశవ్యాప్తంగా ప్రేక్షకులుఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. దసరా ట్రైలర్ జాతీయస్థాయిలో ట్రెండ్ అవుతోంది.. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్‌బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు. ఈచిత్రం మార్చి 30నవిడుదల కానుంది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో అనంతపురంలో ధూమ్‌ధామ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ప్రీరిలీజ్ వేడుకలో నాని మాట్లాడారు.. దసరాతో మీ గుండెల్ని హత్తుకునే మాస్ చూపిస్తాను ఇది నా ప్రామిస్ అన్నారు. కళ్లల్లో చిన్న గ్లిట్టర్‌తో విజిల్స్ వేసే ఆనందం దసరాతో ఎక్స్‌పీరియన్స్ చేస్తారన్నారు. దసరా చాలా మనసుకు దగ్గరైనా సినిమా అన్నారు. ఏడాది కాలంపాటు దుమ్ముధూళి చాలా కష్టాలుపడి టీం




అంతా హార్డ్ వర్క్‌చేసిందన్నారు. దసరా లాంటి సినిమాను నిర్మించిన నిర్మాతలకు కృతజ్ఞతలు అని అన్నారు.. ఈసినిమా మన కెరీర్‌లో స్పెషల్ మూవీగా నిలిచిపోతుందన్నారు.. మార్చి 30 ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామన్నారు. కీర్తి సురేష్ మాట్లాడుతూ, ధరణి కత్తిపట్టాడు మార్చి 30న అందరం చూద్దామన్నారు. నాని గొప్ప స్నేహితుడు, సహనటుడు అన్నారు.. ఈసినిమా తర్వాత మీ అందరికీ వెన్నెలగానే గుర్తుంటానని అన్నారు. దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ, దసరా లాంటి వండర్‌ఫుల్ ప్రాజెక్టులో నన్ను రిఫర్ చేసిన దసరా కోడైరెక్టర్ వినయ్‌గారికి కృతజ్ఞతలు అన్నారు. దీప్తి మేడమ్‌కు కృతజ్ఞతలు అన్నారు. శ్రీకాంత్‌గారు దేశంలోనే టాప్ డైరెక్టర్‌గా ఎదుగుతారని అన్నారు.

# ఉదయ్‌శంకర్, మేఘా ఆకాష్ కొత్త చిత్రం

ఉదయ్‌శంకర్ హీరోగా కొత్త సినిమా హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ టెంపుల్‌లో ప్రారంభ మైంది. ఉమన్మోహన్ డైరెక్టు చేస్తున్న ఈచిత్రాన్ని శ్రీరామ్ మూవీస్ బ్యానర్‌పై డాక్టర్ సౌజన్య అట్లూరి సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన శ్రీరామ్ క్లాప్ ఇచ్చారు. దినేష్ చౌదరి కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈసందర్భంగా హీరో



ఉదయ్ శంకర్ మాట్లాడారు.. హీరోగా తనకు ఇది రెండో సినిమా అన్నారు.. ఈ బ్యానర్‌లో రెండో సినిమా అన్నారు. నిర్మాతతో మరోసారి అసోసియేట్ కావటం చాలా ఆనందంగా ఉంద న్నారు. ఓ రకంగా ఇది ఫ్యామిలీ మూవీ అన్నారు.. మధునందన్‌తో కలిసి నటించటం ఆనందంగా ఉందన్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా కూడ ఉంటుందన్నారు. అతిత్వరలో రెగ్యులర్ షూటింగ్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నటుడు మధునందన్, దర్శకుడు మన్మోహన్, నిర్మాత నారాయణరావు తదితరులు మాట్లాడారు .ఏప్రిల్ నుంచి రెగ్యులర్ జరుగుతుందన్నారు.

# 'సిఐ భారతి' షూటింగ్ స్టార్ట్

కింగ్‌డమ్ మూవీస్ పతాకంపై ఘర్షణ శ్రీనివాస్ సమర్పణలో రమణారెడ్డి గడ్డం దర్శకత్వంలో విశాల పసుపూరి నిర్మిస్తున్న చిత్రం సిఐ భారతి.. నరేంద్ర, గరిమా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఈచిత్రం ప్రారంభోత్సవం గ్రాండ్‌గా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ మంత్రి మల్లారెడ్డి స్క్రిప్టు అందజేశారు. నటుడు ఆలీ తొలిసన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. అనంతరం దర్శకుడు రమణారెడ్డి మీడియాతో మాట్లాడారు.. రొటీన్‌కు భిన్నంగా



ఈచిత్రాన్ని తెరకెక్కించామన్నారు. సిఐ భారతి ఒక పవర్‌ఫుల్ స్టోరీ అన్నారు. ప్రస్తుతం ఆవులు పశుగ్రాసం లేక చెత్తకుప్పల వద్ద పేపర్లు తినే పరిస్థితి చూస్తున్నామనని, దీని గురించి మా చిత్రంలో ఒక ట్రాక్ పెట్టటం జరిగిందన్నారు. మా సినిమా ద్వారా వచ్చే రిటర్న్స్‌లోకొంత భాగం పశుగ్రాసం కోసం కేటాయిస్తామన్నారు.. గతంలో తాను రెండు సినిమాలు చేశానని, ఇక మీదట కూడ కంటి న్యూగా సినిమాలు చేయాలన్న ఆలోచనతో ఉన్నట్టు తెలిపారు. ఈచిత్రాన్ని ఏప్రిల్ 10 నుంచి సింగిల్ షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తిచేస్తామన్నారు.. కార్యక్రమంలో సమర్పకుడు ఘర్షణ శ్రీనివాస్, హీరోనరేంద్ర, హీరోయిన్‌గరిమా తదితరులు మాట్లాడారు.



డిజిపి కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో అదనపు డిజిపి అభిలాష్‌బిస్త్, డిఐజి రమేష్ తదితరులు

## డిజిపి కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరం

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** డిజిపి కార్యాలయంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటయ్యింది. వాసవి ఆసుపత్రి యాజమాన్యం ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని డిజిపి అంజనీకుమార్ ప్రారంభించారు. డిజిపి కార్యాలయ సిబ్బందితో పాటు సిఐడి, ఇంటెలిజెన్స్, పోలీసు హౌసింగ్ బోర్డు, కమ్యూనికేషన్స్ విభాగాలకు చెందిన సిబ్బంది ఈ ఉచిత వైద్య శిబిరం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి అంజనీకుమార్ మాట్లాడుతూ పోలీసులు నిత్యం విధి నిర్వహణలో అనేక రకాల ఒత్తిళ్లతో సతమత మవుతున్నారని, ఈ క్రమంలో అందరు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని కోరారు. ఈ క్రమంలో పోలీసులు విధిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఆరోగ్యం విషయంలో పోలీసులు జాగ్రత్తగా వుండాలని డిజిపి కోరారు. కాగా వాసవి ఆసుపత్రి తరపున పలువురు వైద్యులు పాల్గొ ని 11 రకాల పరీక్షలు చేశారు. రెండు రోజుల పాటు ఈ శిబిరం వుండనుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో పోలీసు క్రీడలు, సంక్షేమ విభాగం అదనపు డిజిపి అభిలాష్ బిస్త్, డిఐజి రమేష్, వాసవి ఆసుపత్రి వైద్యులు నారాయణ, జానకీరాం, శిల్పి భాటియా, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి ప్రశ్నపత్రాలను తీసుకోవడాన్ని శ్రీరామనవమి నుంచి మార్చాలి

ప్రభుత్వానికి టిపియుఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో.. వాటికి సంబంధించిన ప్రశ్నాపత్రాలను ఈ నెల 30న తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. అయితే ఈ నెల 30న శ్రీరామనవమి పర్వదినం ఉన్నందున అదేరోజున ఎస్ఎస్‌సీ ప్రశ్నపత్రాలను తీసుకోవడాన్ని మరో రోజుకు మార్చాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శ్రీరామనవమి రోజున ఎస్ఎస్‌సీ పరీక్షా కేంద్రాలకు సంబంధించిన చీఫ్ సూపరింటెండెంట్స్(సీఎస్), డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్ (డీవో) ప్రశ్నపత్రాలను తీసుకోవాల్సి ఉందని.. కాబట్టి పండుగ రోజు కాకుండా ప్రశ్నాపత్రాలను తీసుకోవడానికి మరుసటిరోజు మార్చి 31(శుక్రవారం)కు మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సిపిఎస్ సాధన కోసం ఆరు నెలల కార్యాచరణ

**జూలై మొదటి వారంలో సంకల్ప బస్ యాత్ర**

**రాష్ట్ర కార్యవర్గంలో తీర్మానం**

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** పాత పెన్షన్ స్కీమ్(సీపీఎస్) సాధించే వరకు పోరాటం ఆపేది లేదని నేషనల్ మూవ్‌మెంట్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ స్పష్టం చేశారు. సీపీఎస్ సాధన కోసం 6 నెలల భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి తెలంగాణ సీపీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయంలో జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ తెలిపారు.

సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్‌తోపాటు 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మీటింగ్ జరిగిందన్నారు. పెన్షన్ హామీలేని మార్కెట్ ఆధారిత పెట్టుబడిదారి పెన్షన్ విధానాన్ని రద్దు చేసే వరకు ఉద్యమం విశ్రమించలేదని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి సీపీఎస్‌పై కమిటీ ఏర్పాటు చేస్తామని పార్లమెంటులో చెప్పినదాన్ని బట్టి చూస్తే సీపీఎస్ విధానం లోప భూయిష్టమైన దనేది స్పష్టమవుతుందనానరు. సీపీఎస్ విధానంలో సవాలక్ష లోపాలున్నాయన్నారు. ఉద్యోగులకు ఏమాత్రం పదవీ విరమణ అనంతరం భద్రత కల్పించదని ఆవేదన వ్యక్తం చేవారు. ఇవి కేవలం కార్పొరేట్లకు ద్రవ్య ప్రవాహం కొరకు ఏర్పాటు చేసిన పెన్షన్ వ్యవస్థ అని స్థితప్రజ్ఞ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల రూ. 20వేల కోట్ల పెన్షన్ ఫండ్ ఎన్ఎస్‌డీఎల్ ద్వారా షేర్ మార్కెట్‌లో పెట్టుబడులుగా ఉందని.. సీపీఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేస్తే ఖజానాకు పెన్షన్ ఫండ్ చేకూరుతుందని.. తద్వారా ప్రజా ప్రయోజనాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. పాత పెన్షన్ రాజ్యాంగ హక్కు అనే అంశంతో ఏప్రిల్ 16న 33 జిల్లా కేంద్రాల్లో పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్ పేరుతో ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే నెలలో చలివేంద్రాలను ఏర్పాటుతో నిరసన తెలిపాలని నిర్ణయించారు. జూన్ రెండో వారంలో పాత పెన్షన్ సంకల్ప సాధన యాత్రకు డివిజన్ల వారీగా సదస్సులను నిర్వహించనున్నట్లు చెప్పారు. జులై మొదటి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా పాత పెన్షన్ సాధన బస్‌యాత్రను చేపటనున్నట్లు తెలిపారు. ఆగస్టు 23న హైదరాబాద్‌లో సీపీఎస్ సాధన కోసం పెన్షన్‌పై రాజకీయ పార్టీల నిర్ణయం కోసం రాజకీయ రణరంగ మహాసభను నిర్వహించాలని నిర్ణయించినట్లుతెలిపారు. అన్ని రాష్ట్రాల సీపీఎస్ ఉద్యోగులతో కలిపి అక్టోబర్ 1న న్యూఢిల్లీలో పెన్షన్ శంఖనాథ్‌ను నిర్వహించనున్నట్లు ఎన్ఎంఓపీఎస్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ తెలిపారు.

# ఇరిగేషన్ జిఒ 112ను రద్దు చేసేదాకా పోరాటం

- సీనియారిటీ ప్రకారమే డిఇఇలుగా ప్రమోషన్ ఇవ్వాలి
- అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ డిమాండ్



జిఒ రద్దు చేయాలని నిరసన తెలుపుతున్న ఇంజినీర్లు

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా రిక్రూట్ అయ్యి 15ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్నా ప్రమోషన్ల ఇవ్వకుండా వారి స్థానంలో కారుణ్య నియామకాలు పొంది ఇప్పుడు ఏఈలుగా ఉన్నటువంటి వారిని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డిఈఈ)లుగాప్రమోషన్లు ఇచ్చేలా తెచ్చిన జీవో 112ను వెంటనే రద్దు అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం కేంద్రకమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా సంబంధిత జిల్లా ప్రెసిడెంట్లు ,జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఆయ జిల్లా కేంద్రాల్లోని కార్యాలయాల వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా హైదరాబాద్ జలసౌధ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షులు బండి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ ఎల్.నాగరాజు, ట్రెజరర్ వై.సంతోష్‌రెడ్డిలు మాట్లాడుతూ సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా ఏఈఈల ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ఉన్న జీవో 112 వెంటనే రద్ద చేయాలన్నారు. అలాగే 15ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకుని సీనియార్టీ ప్రకారం అర్హులుగా ఉన్న 2008 బ్యాచ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకి డిపిసి కండక్ట్ చేసి డిఈఈలుగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా ఇంజనీర్లకు రావల్సిన ఏహెచ్ఆర్ఏ, ఏజెన్సీ ఏరియా అలవెన్స్‌ని అకారణంగా నిలిపివేశారని సంబంధిత శాఖాధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. గత కొన్నేళ్లుగా ఇంజనీర్లకు చెల్లించాల్సిన టి.ఏ బిల్లులనుసైతం చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించిన ఇంజనీర్ల సమస్యలను త్వరగా పరిష్కరించాలని లేకుంటే భారీ నిరసన కార్యక్రమం చేపడాతమని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్ ఇంజనీర్స్ అసోసియేషన్, తెలంగాణ ఇరిగేషన్ గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ అసోసియేషన్ల నాయకులు, చక్రధర్, టివి ప్రసాద్‌లు హాజరై ఎఇఇల నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు.




బిసి కమిషన్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న నాయకులు

## ముదిరాజ్ కులస్తులను బిసి-ఎలో చేర్చాలి

బిసి కమిషన్ ముందు ముదిరాజ్ సంక్షేమ సమితి నిరసన

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** ముదిరాజ్ కులస్తులను బిసి ఏకేటగిరిలో చేర్చాలని ముదిరాజ్ సంక్షేమ సమితి డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం ఖైరతాబాద్‌లోని బిసి కమిషన్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేష్, శివ ముదిరాజ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో 14శాతం ఉన్న ముదిరాజ్‌ల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందన్నారు. బిసిడి కేటగిరీలో ముదిరాజ్‌లు కొనసాగడం వల్ల ,ఉపాధి అవకాశాల్లో అన్యాయానికి గురవుతున్నామన్నారు. ఈసమస్యను రాష్ట్ర ప్రభుత్వం బిసి కమిషన్ పరిధిలోకి తీసుకువచ్చి ఆరునెలలు గడుస్తున్నా గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చేందుకు నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ఈవిషయంలో జోక్యం చేసుకుని బిసిఏ గ్రూప్‌లో రిజర్వేషన్ల శాతాన్ని పెంచి ముదిరాజ్‌లను బిసిఏ గ్రూప్‌లో చేరుస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ముదిరాజ్‌లు బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంక్షేమసమితి నాయకులు గోనెల కుమార్, సినేటి శ్రీనివాస్, కిరణ్, పురానాపూల్ రమేష్, నర్సింహులు, వినోద్‌కుమార్, సంపత్, మధు, కోట్ల పుష్పలత,బండి కృష్ణ,కుంట నవీన్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి అండగా ప్రభుత్వం



**కంటోన్మెంట్‌తో కలిసి 143 పురపాలక సంస్థల్లో 1,77,503 స్వయం సహాయక సంఘాలు**

**ఈ సంఘాల్లో 18,02,284 మంది మహిళలు సభ్యులు**

**పట్టణ ప్రగతి కింద 618 వెండింగ్ జోన్లు అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం**

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** అన్ని వర్గాలు అక్కునచేర్చుకునే నిలయాలుగా తెలంగాణ నగరాలు, పట్టణాలు గుర్తింపు తెచ్చుకున్నాయి. వైవిధ్యమైన విశిష్టమై, సమ్మిళిత జీవన శైలికి కలిగిన అర్బన్ ఏరియాలలో జీవిస్తున్న పేద, కుటుంబాలు, వీధి వ్యాపారాలు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నది. వారందరినీ సంఘటితం చేసి ఆర్థికంగా ఎదిగేందుకు ఇతోధికంగా చేయూత నందిస్తుందన్నారు. లక్ష్యాలను మించి బ్యాంకు లింకేజీ కల్పిస్తుందన్నారు. కంటోన్మెంట్ ఏరియాతో కలిపి రాష్ట్రంలోని 143 పురపాలక సంస్థల్లో 1,77,503 స్వయం సహాయక సంఘాలలో 18,02,284 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. 2021-22లో నిర్దేశించబడిన రూ.1507కోట్ల బ్యాంకు లింకేజీకి మించి 33,324 సంఘాలను రూ.2429 కోట్ల బ్యాంకు లింకేజీ కల్పించారు. 2022-23లో పేర్కొన్న రూ.1745 కోట్ల లక్ష్యానికి మించి మొత్తం 26,016 అర్బన్ స్వయం సహాయక సంఘాలకు రూ.2083 కోట్ల బ్యాంక్ లింకేజీ కల్పించారు. పట్టణ ప్రగతి కింద వీధి వ్యాపారులను గుర్తించి ప్రభుత్వం రుణ సదుపాయం కల్పిస్తుంది. పట్టణ ప్రగతిలో 618 వెండింగ్ జోన్‌లు గురితనంచి 2676 షెడ్‌లను ప్రభుత్వం మంజూరు చేసింది, ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో అర్బన్ జనాభాలో 4,24 శాతం అంటే 6,22,476 మంది వీధి వ్యాపారున్నట్లు గుర్తించారు. వీధి వ్యాపారులు రుణాలు మంజూరులో తెలంగాణ రాష్ట్రం ముందుంది. మొదటి విడత రుణాల కింద రూ.10000, రుణాల పంపిణీ లక్ష్యం 3,40,000 వీధి వ్యాపారులకు మించి 3,51,467 అంటే 103శాతం రూ.351.46కోట్లు పంపిణీచేసి దేశంలో మొదటి విడత రుణాలు పంపిణీని 100శాతం సాధించిన రాష్ట్రంగా తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది.

లక్ష కంటే తక్కువ జనాభా ఉన్న పట్టణాలు కేటగిరిలో మొదటి పది స్థానాల్లో సిరిసిల్ల, సిద్దిపేట, నిర్మల్, కామారెడ్డి, బోధన్, జహీరాబాద్, మంచిర్యాల, పాల్వంచ, సంగారెడ్డి, ఆర్మూర్‌లు నిలిచాయి. ప్రధాన పట్టణాలు, నగరాల విభాగంలో 10లక్షల వరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ దేశంలో మొదటి స్థానంలో ఉండగా, నిజామాబాద్ తొమ్మిది స్థానంలో ఉంది. 40లక్షల జనాభా ఉన్న మెగా సిటీ విభాగంలో జిహెచ్ఎంసి మూడవ స్థానంలో ఉంది. రెండవ విడత రుణాలు రూ.20వేల చొప్పున, 1,21, 672 వీధి వ్యాపారులకు రూ.242.62 కోట్లు మంజూరు చేసింది. వీధి వ్యాపారులను ఆర్థికంగా మరింత బలోపేతం చేయుటకు మూడవ విడత రుణాలు కింద రూ.50వేల చొప్పున 2214 మందికి రుణాలు ఇప్పించారు. రుణాల రికవరీ, డిజిటల్ చెల్లింపులలో కూడా వీధి వ్యాపారులు ముందున్నారు. డిజిటల్ లావాదేవీలు జరిపినందుకు దేశవ్యాప్తంగా ఉన్న వీధి వ్యాపారులకు లభించిన రూ.23కోట్ల నగదు ప్రోత్సాహకంలో తెలంగాణలోని వీధి వ్యాపారులు రూ.4.50 కోట్లు పొందారు. అదేవిధంగా లభించిన వడ్డీ రాయితీ రూ.66.56 కోట్ల తెలంగాణ రాష్ట్రంలోని వీధి వ్యాపారులు రూ.9.26కోట్లు పొందారు. స్థానిక వినియోగదారులకు, వీధి వ్యాపారులకు, వాహనాల రాకపోకలకు సౌకర్యంగా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రగతి కింద మౌలిక సదుపాయాలతో 618 స్ట్రీట్ వెండింగ జోన్‌లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది.

స్వయం ఉపాధి కార్యక్రమం కింద సహాయక సంఘాలతో పురపాలికల్లో రూ.140కోట్లతో 15,674 సూక్ష్మ పరిశ్రమల యూనిట్లు ఏర్పాటు చేశారు. 2022-23లో రూ.16.20కోట్లతో 1584 యూనిట్లు నెలకొల్పారు. కోవిడ్ సమయంలో 66,265 స్వయం సహాయక సంఘాలకు రూ.37.23 కోట్లను క్రెడిట్ సపోర్టుగా అందించారు. స్కిల్ డెవలప్‌మెంట్, ప్లేస్‌మెంట్ ద్వారా ఉపాధి కింద 37,512 మంది అభ్యర్థులు శిక్షణ పొందగా, 17,233 మంది అభ్యర్థులు ప్లేస్‌మెంట్ పొందారు.

నగరంలో అగ్ని ప్రమాదాల నివారణకు

## జిహెచ్ఎంసి ప్రత్యేక చర్యలు

చిన్న వ్యాపారస్తులు తప్పనిసరిగా మిటిగేషన్, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ తీసుకోవాలి

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** నగరంలో అన్ని ప్రమాదాల నివారణకు జిహెచ్ఎంసి ప్రత్యేక చర్యలు ప్రారంభించింది. ముందుగా చిన్నచిన్న వ్యాపారస్తులు సుమారు 100 స్క్వైర్ మీటర్లు విస్తీర్ణం ఉన్న భవనాలు తప్పనిసరిగా ఫైర్ మిటిగేషన్, సేఫ్టీ సర్టిఫికెట్ తీసుకోవడం సోమవారం ప్రారంభమైంది. చిన్న, చిన్న షాపులు, వ్యాపారం చేసుకునే ఇంటి యజమానులు గానీ అద్దెకు తీసుకుని 100 స్క్వైర్ మీటర్ల కంటే తక్కువ గానీ అంతకంటే ఎక్కువ ప్లింత్ ఏరియాలో వ్యాపారం చేసుకునే వారు అగ్నిప్రమాదాల నివారణకు ఎవరికి వారే స్వయంగా స్వయంగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని సర్టిఫికెట్ పొందే అవకాశం ఉంది. ఈ సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్ ద్వారా జారీ అవుతుందన్నారు. ఈ విషయంలో ప్రతి వ్యాపారస్తుడు ముందుకు రావాలని కోరారు. మొదటగా వెబ్‌సైట్‌ను క్లిక్ చేసి సెలక్ట్ చేయాలని, లేదంటే లింక్‌ను క్లిక్ చేసి లాగిన్ కావాలి. మొబైల్ నెంబర్ ఎంటర్ చేస్తే ఓటిపి వస్తుంది, ఓటిపిని నమోదు చేయాలి.అగ్ని పరికరాలకు సంబంధించిన ఏజెన్సీ జాబితా నుంచి తమకు నచ్చిన ఎంపానెల్ ఏజెన్సీ సెలక్ట్ చేసుకోవాలి. అర్జీదారుడు ఇంటినెంబర్ కలిగి ఉంటే ఇంటి టాక్స్ ఇండక్షన్‌ను నమోదు చేయాలి. ఒకవేల టిన్ నెంబర్ లేని పక్షంలో షాప్ ఎస్టాబ్లిష్‌మెంట్, అడ్రస్, సర్కిల్, జోన్‌ను ఎంపిక చేసుకున్న తరువాత ఎంపానల్ ఏజెన్సీని సెలక్ట్ చేసుకుని కన్ఫర్మ్ చేసుకోవాలి. ఎంపానల్ ఏజెన్సీనీ సెలక్ట్ చేసుకున్న తరువాత ఏజెన్సీ తమ షాపు వద్దకు వచ్చి అగ్ని ఆర్పే పరికరాన్ని ఫిట్టింగ్ చేసుకున్న తరువాత ఆ ఏజెన్సీ ఫిట్టింగ్ చేసినట్లు వెబ్‌సైట్‌లో నమోదు చేస్తారు. తరువాత ఫైర్ మిటిగేషన్/సేఫ్టీ సర్టిఫికెట్ ఆన్‌లైన్‌లో జనరేట్ అవుతుంద న్నారు. ఆ తరువాత తమ అప్లికేషన్ స్టేటస్ రిపోర్టులో చూసుకోవచ్చు. జనరేట్ అయిన సేఫ్టీ సర్టిఫికేట్ డౌన్‌లోడ్ చేసుకుని షాప్‌లో డిస్‌ప్లే చేసుకోవాలి.

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్లు, ఉద్యోగుల

## సమస్యలను తక్షణమే పరిష్కరించండి

సిఎం కెసిఆర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లేఖ



**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్లు, ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కారం కోసం అనేక నెలలుగా ఆందోళన చేస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. దాదాపు 23వేల మందికిపైగా ఉన్న వీరి సమస్యల పట్ల ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గర్హనీయం అన్నారు. ఆర్టిజన్లు, ఉద్యోగుల పట్ల విద్యుత్ శాఖ యాజమాన్యం, రాష్ట్ర సర్కార్ కనీసం శ్రద్ధ చూపకపోవడం ప్రభుత్వ ఉద్యోగుల పట్ల మీ ప్రభుత్వ వైఖరిని కనబరుస్తుందనన్నారు. జిపిఎస్, పిఆర్‌సి వంటి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తుందన్నారు. 1999 నుండి 2004 మధ్య కాలంలో విద్యుత్ సంస్థల్లో నియమితులైన వారికి జిపిఎస్ సౌకర్యం కల్పించాలని, ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌లు న్యాయబద్ధమైనవన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు కీలక పాత్ర పోషించారు. అనేక సమస్యలు, ఇబ్బందులు ఉన్నా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రభుత్వ పాలనలో విద్యుత్ శాఖ అత్యంత కీలకమైనదన్నారు. ఆర్టిజన్లు, విద్యుత్ ఉద్యోగులు సమ్మెలోకి దిగితే మొత్తం రాష్ట్ర పాలన యంత్రాంగమే కుప్పకూలు తుందన్నారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన డిఏ బకాయిలు ఇప్పటికే పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కొత్త పిఆర్‌సి గురించి ప్రభుత్వం కనీసం స్పందించడం లేదన్నారు. దేశంలోనే మెరుగైనా వైద్య సదుపాయం అందిస్తున్నట్లు గొప్పలు చెప్పుకొనే మీ ప్రభుత్వం ఉద్యోగులు కొరుతున్న నగదు రహిత మెడికల్ పాలసీకి ఎందుకు వెనకాడుతుందన్నారు. పదవి విరమణ సహా ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఇన్‌సెంటీవ్‌లు, పిఆర్‌సి, జిపిఎస్ వంటి సమస్యల విషయంలో ప్రభుత్వం వెంటనే ఉద్యోగులు, ఆర్టిజన్లతో చర్చలు జరపాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. తమ న్యాయమైన కోరికలు పరిష్కరించని పక్షంలో తెలంగాణ ఉద్యోగులు ఈ ప్రభుత్వం తిరగబడే రోజులు వస్తాయని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.

# తెలుగు వర్సిటీలో ఏప్రిల్ 26 నుంచి ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 27, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడు, నటసార్వభౌమ పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలను 2023 ఏప్రిల్ 26, 27, 28 తేదీల్లో మూడురోజులపాటు నాంపల్లి, పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులతోపాటు గత 37 సంవత్సరాలుగా ఆయా శాఖల్లో చదువుకున్న విద్యార్థులతో కలిపి వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు.

తెలుగుశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, కవితారచన; సంగీతశాఖ గాత్ర, వాద్యసంగీతం, లలితగీతాలు, సినిమా పాటలు; రంగస్థల కళలశాఖ ఏకపాత్రాభినయం, మిమిక్రీ, పద్యపఠనం, లఘుచిత్రాల నిర్మాణం, మైమ్; శిల్పం-చిత్రలేఖనశాఖ పెయింటింగ్, పోస్టర్, లోగో మేకింగ్, రంగవల్లులు; నృత్యశాఖ కూచిపూడి నృత్యం, ఆంధ్రనాట్యం; జానదపకళలశాఖ జానపద వాద్యం, ఇంద్రజాలం, జానపదగేయాలు, జానపద నృత్యం, జానపద వస్తుప్రదర్శన; యోగశాఖ యోగాసనాలు; జర్నలిజంశాఖ తారక రామారావు చలనచిత్రాలు-సామాజిక స్పృహ-చర్చాగోష్టి; జ్యోతిష్యశాఖ జ్యోతిషం-శాస్త్రీయాంశాలు చర్చాగోష్టి; భాషాశాస్త్ర శాఖ తెలుగుభాష ఔన్నత్యం చర్చాగోష్టి. ఈ అంశాలలో పోటీల్లో పాల్గొనడానికి విశ్వవిద్యాలయంలోని ప్రస్తుతం చదువుతున్న, పూర్వ విద్యార్థులు తాము పోటీల్లో పాల్గొనదలచిన అంశం, ఏశాఖ పరిధిలో ఉందో తెలుసుకొని ఆ ప్రకారం తమ పేర్లను ఆయా శాఖల్లో శాఖాధిపతి వద్ద తేదీ 15-04-2023లోగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ పోటీలు విశ్వవిద్యాలయం ఆవరణలో నిర్వహించబడతాయి.

ఆసక్తిగత పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ, ప్రస్తుత విద్యార్థులు గడువు తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవలసినదిగా రిజిస్ట్రార్ కోరారు.

# ఆర్‌ఎస్ఎస్ జెండానే బిజెపి అజెండా

- ఏప్రిల్ 5న ఢిల్లీలో కార్మిక, కర్షక సమస్యల పరిష్కారానికి భారీ ర్యాలీ
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు విజ్జు కృష్ణన్

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** డబుల్ ఇంజిన్ సర్కార్ పేరిట బిజెపి అసత్య ప్రచారాలను తిప్పికొట్టి ఐక్య ఉద్యమాలతో హక్కులను సాధించుకుందామని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు విజ్జు కృష్ణనన్ అన్నారు. సీపీఎం చేపట్టిన జనచైతన్య యాత్ర సిద్దిపేటకు చేరుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని శివమ్స్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన జనచైతన్య బహిరంగ సభలో అయన పాల్గొని మాట్లాడారు. ఏప్రిల్ 5న కార్మిక, కర్షక సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. మోడీ సర్కారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు. మోడీ పాలనలో లక్ష మంది వ్యవసాయ కార్మికులు, అత్మహత్యలకు పాల్పడరని తెలిపారు.

లాక్‌డౌన్ సమయంలో ప్రజలను లాక్‌చేసి కార్పొరేట్లకు అన్‌లాక్ చేసి దేశ సంపదను దోచి పెట్టారని అరోపించారు. బిజెపి పాలనలో గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయయన్నారు. మోడీ ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో మూడు జన చైతన్య యాత్రలను చేపట్టడం జరిగిందన్నారు. దేశంలో గోహత్యలు జరుగుతున్నాయని మతో న్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని అర్ఎస్ఎస్ జెండానే బిజెపి ఏజెండా అయిందన్నారు. రాష్ట్రంలో బిజెపి ఎంపిలు నాలుగు యేండ్ల కాలంలో చేసిందేమిలేదన్నారు. అరవిందు పసుపు బోర్డు ఏర్పాటు చేస్తాని చెప్పి ఇప్పటీ వరకు ఏర్పాటు చేయాలేదన్నారు.

సోయం బాపురావు తన నియోజకవర్గంలో ఉన్న సిమెంటు పరిశ్రమ మూత పడిన తెరిపించడం లేదన్నారు. పేపర్ లీకేజీలో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఎర్రజెండా పుట్టిందే పేదల కోసం అన్నారు. సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జన చైతన్య యాత్ర రథసారథి వీరయ్య తదితరులు మాట్లాడారు.

కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి, నక్కల యాదవరెడ్డి, అడివయ్య, దాసరి కళావతి, కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్, జనచైతన్య యాత్ర సభ్యులు అశయ్య, స్కైలాబు బాబు,జగదీష్, బాలకృష్ణ, జయలక్ష్మీ, వెంకటేష్, వెంకట్, శోభన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.




బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు కృష్ణనన్



## నేను చేసిన పనికి మా నాన్న హెచ్ఐవి టెస్ట్ చేయించాడు - శిఖర్ ధావన్

**న్యూఢిల్లీ:** టీనేజ్ వయసులో తాను చేసిన ఓ తింగరి పనికి తన తండ్రి చితక్కొట్టాడని టీమిండియా వెటరన్ ఓపెనర్ శిఖర్ ధావన్ అన్నాడు. హెచ్ఐవి టెస్ట్ కూడా చేయించాడని గుర్తు చేసుకున్నాడు. పేలవ ఫామ్, యువ ఆటగాళ్లు సత్తా కనబరచడంతో టీమిండియాకు దూరమైన శిఖర్ ధావన్ ఐపిఎల్ 2023 సీజన్ పైనే నమ్మకం పెట్టుకున్నాడు. ఈ సీజన్‌లో సత్తా చాటి మళ్లీ టీమిండియాలోకి రీ ఎంట్రీ ఇవ్వాలని, వన్డే ప్రపంచకప్ ఆడి ఆటకు వీడ్కోలు పలకాలని ప్రణాళికలు రచిస్తున్నాడు. తాజాగా ఓ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శిఖర్ ధావన్ ఆటతో పాటు వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. తనకు టాటూస్ వేసుకోవడం చిన్నప్పటి నుంచి ఇష్టమని, ఒసారి తన తల్లిదండ్రులకు తెలియకుండా టాటూ వేసుకున్నందుకు తన తండ్రి చితక్కొట్టాడని తెలిపాడు. టాటూల వల్ల లేని పోని రోగాలు వస్తాయని, హెచ్ఐవి టెస్ట్ కూడా చేయించాడని గుర్తు చేసుకున్నాడు. నాకు 14,15 ఏళ్ల వయసు ఉన్నప్పుడు మా కుటుంబ సభ్యులకు తెలియకుండా నా వీపు మీద టాటూ వేయించుకున్నాను. 3,4 నెలలు గడిచిన తర్వాత ఓ రోజు నా టాటూను మా నాన్న చూశాడు. తీవ్ర ఆగ్రహానికి గురైన ఆయన చితక్కొట్టాడు. టాటూల వల్ల లేని పోని రోగాలు వస్తాయని భయపెట్టాడు. ఆయన మాటలతో నేను కూడా చాలా భయపడ్డాను. నేను భయపడుతున్నది తెలుసుకున్న మా నాన్న హెచ్ఐవి టెస్ట్ చేయించారు. అదృష్టవశాత్తు నెగటివ్ వచ్చింది. ఇక నేను మొదటగా వేసుకున్న టాటూ తేలు బొమ్మ. అప్పుడు నా ఆలోచన అలాగే ఉండేది. ఆ తర్వాత దాని మీద డిజైన్ వేయించాను. నా చేతి మీద శివుడి టాటూ వేయించుకున్నాను. అలానే అర్జునుడి టాటూకూడా వేయించుకున్నానని తెలిపారు.

# భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్న కెకెఆర్

## కొత్త కెప్టెన్ పేరు ప్రకటన కూడా అప్పుడే




**ముంబయి:** అభిమానులతో ఐపిఎల్ ముందే ఇంటరాక్ట్ అవడం కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రత్యేకంగా ఈవెంట్ నిర్వహించింది. ఈ విషయం మరిచిపోయేలోపే మరో ఫ్రాంచైజీ కూడా భారీ ప్రోగ్రాం కోసం ఏర్పాట్లు చేస్తోందని తెలుస్తోంది. అదే కోల్‌కతా నైట్ రైడర్స్. ఈ జట్టు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ వెన్నునొప్పితో బాధ పడుతున్న సంగతి తెలిసిందే. ఈ నొప్పి కారణంగా అతను ఐపిఎల్‌కు కూడా దూరమయ్యేలా ఉంది పరిస్థితి. దీంతో ఆ జట్టుకు కొత్త కెప్టెన్ అవసరం ఏర్పడింది. అయ్యర్ వెన్ను నొప్పికి సర్జరీ అవసరం అని వైద్యులు చెప్తున్నారట. దీంతో అతను కనుక సర్జరీ చేయించుకుంటే కనీసం ఆరేడు నెలలు ఆటకు దూరమయ్యే అవకాశం ఉంది. అప్పుడు కేవలం ఐపిఎల్ మాత్రమే కాదు, డబ్ల్యూటిసి ఫైనల్ కూడా అతను ఆడటం జరగదు. ఈ ఏడాది చివర్లో జరిగే వన్డే వరల్డ్ కప్‌లో ఆడటం కూడా అనుమానమే. ఈ క్రమంలోనే అయ్యర్ సర్జరీకి దూరంగా ఉండాలని అనుకుంటున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. ఏదేమైనా అయ్యర్ ఈ ఏడాది ఐపిఎల్ మొత్తం ఆడటం మాత్రం జరిగేలా లేదు. సర్జరీ చేయించుకుంటే పూర్తిగా ఐపిఎల్‌కు దూరం అవుతాడు. లేదంటే తొలి సగం మ్యాచుల్లో ఆడటం కుదరదు. ఈ క్రమంలోనే కెకెఆర్ కొత్త కెప్టెన్‌గా ఎవర్ని నియమించాలని ఆ ఫ్రాంచైజీ తెగ ఆలోచిస్తోంది. టీమిండియా ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్, విండీస్ ప్లేయర్లు సునీల్ నరైన్, ఆండ్రీ రస్సెల్ పేర్లను కెకెఆర్ యాజమాన్యం పరిగణనలోకి తీసుకుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో తమ జట్టు కొత్త కెప్టెన్ ఎవరో ప్రకటించేందుకు కెకెఆర్ ఒక భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలోనే కెకెఆర్ కొత్త కెప్టెన్ పేరును ప్రకటిస్తారట. ఈ వేడుకలకు కెకెఆర్ యజమాని, బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ కూడా హాజరవుతారని వార్తలు వినిపిస్తున్నాయి. చాలాకాలం గ్యాప్‌తర్వాత మళ్లీ హోం, ఎవే ఫార్మాట్లో ఐపిఎల్ జరుగుతోంది. దీంతో అభిమానులు కూడా తమ ఫేవరెట్ టీమ్స్‌ను వాళ్ల హోం గ్రౌండ్‌లో చూసేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

# రాజస్థాన్ బౌలింగ్ దళంలో ప్రసిధ్ స్థానంలో సందీప్ శర్మ



**ముంబయి:** పదహారో సీజన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ బౌలింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకుంది. స్టార్ పేసర్ ప్రసిధ్ కృష్ణ స్థానంలో అనుభవజ్ఞుడైన స్వింగ్ బౌలర్ సందీప్‌శర్మను తీసుకుంది. ప్రసిద్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. దాంతో అతని ప్లేస్‌లో కుడి చేతివాటం ఫాస్ట్‌బౌలర్ అయిన సందీప్‌ను జట్టులోకి తీసుకుంది. సందీప్‌కు ఐపిఎల్‌లో పది సీజన్లు ఆడిన అనుభవం ఉంది. గతంలో అతను పంజాబ్‌కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లకు ఆడాడు. పవర్ ప్లేలో తన స్వింగ్ బౌలింగ్‌తో బ్యాటర్లను ఇబ్బంది పెడతాడు. 2014లో సందీప్ మెరుగైన ప్రదర్శన చేశాడు. పంజాబ్ కింగ్స్‌కు ఆడిన అతను ఆ సీజన్‌లో 18 వికెట్లు నేలకూల్చాడు. 2016, 17 సీజన్లలోనూ ఈ పేసర్ 15,17 వికెట్లతో సత్తా చాటాడు. 2022 మినీ వేలంలో రూ.10 కోట్లకు ప్రసిద్‌ను కొనుగోలు చేసింది. గత సీజన్‌లో అతను రాజస్థాన్ తరపున అత్యధిక వికెట్లు తీశాడు. 17 మ్యాచ్‌ల్లో ప్రసిధ్ 19 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్ ఆరంభం నుంచే సత్తా చాలాలనుకుంటున్న రాజస్థాన్‌కు షాకింగ్ న్యూస్. బంగ్లాదేశ్ క్రికెటర్లు లిట్టన్‌దాస్, షకిబుల్ హసన్ ఈ సీజన్‌లో ఆడేది అనుమానమే. కారణం ఏమిటంటే వీళ్లకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇంకా ఇవ్వలేదు. ఏప్రిల్ 4,8 మధ్య ఐర్లాండ్‌తో టెస్టు మ్యాచ్ ఉన్నందున ఈ స్టార్ ప్లేయర్స్‌కు ఎన్‌వోసి ఇవ్వడం లేదని బిసిబి ప్రెసిడెంట్ నజ్ముల్ హసన్ తెలిపారు. దాంతో మ్యాచ్ విన్నర్ అయిన ఆల్‌రౌండర్ షకిబ్ సేవల్ని రాజస్థాన్ కోల్పోయే ఛాన్స్ ఉంది. పదిహేనో సీజన్‌లో సంజూశాంసన్ కెప్టెన్సీలో అదరగొట్టిన రాజస్థాన్ రాయల్స్ రన్నరప్‌గా నిలిచింది.

## చేపాక్‌లో సీట్లకు పెయింట్ వేస్తున్న ధోనీ



**చెన్నై:** దాదాపు ఏడాది గ్యాప్ తర్వాత టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ మళ్లీ మైదానంలో అడుగు పెట్టేందుకు రెడీ అవుతున్నాడు. 2019 తర్వాత మళ్లీ ఈ సారి ఐపిఎల్‌ను హోం, ఎవే ఫార్మాట్‌లో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో మళ్లీ తన అభిమాన చెపాక్ స్టేడియంలో బరిలో దిగేందుకు ధోనీ చాలా ఉత్సాహంగా ఉన్నాడు. ఈ క్రమంలో అతను చేస్తున్న చిన్న చిన్న తమాషా పనులను చెన్నై సూపర్ కింగ్స్ తమ ట్విటర్‌లో పంచుకుంటోంది. ఐపిఎల్ కోసం అందరికన్నా ముందు ప్రాక్టీస్ మొదలుపెట్టిన ప్లేయర్ ధోనీనే. ఈ క్రమంలోనే స్టేడియంలోని కొన్ని సీట్లకు ధోనీనే స్వయంగా ఎల్లో పెయింట్ వేశాడు. చిన్న పెయింట్ డబ్బా తీసుకుని, సీట్లకు స్ప్రే పెయింట్ వేస్తూ కనిపించాడు. ఈ వీడియోను తమ సోషల్ మీడియాలో పంచుకున్న చెన్నై సూపర్ కింగ్స్ ఇది కచ్చితంగా ఎల్లోవే ఏప్రిల్ మూడు కోసం వెయిట్ చేస్తున్నాం అని ట్వీట్ చేసింది. ఈ ఐపిఎల్ సీజన్‌లో తొలి మ్యాచ్‌లో చెన్నై సూపం కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు పోటీ పడనున్నాయి. అయితే ఈ మ్యాచ్ జరిగేది చెన్నైలో కాదు అహ్మదాబాద్‌లో. మార్చి 1న జరిగే ఈ మ్యాచ్‌లో ధోనీ బరిలోదిగినా కూడా అది తమ చెన్నై ఫ్యాన్స్ ముందుకాదు. ఆ తర్వాత అంటే ఏప్రిల్ 3న చెన్నై జట్టు లక్నో సూపర్ జెయింట్స్‌తో చెపాక్‌లో తలపడుతుంది. ఈ మ్యాచ్ కోసమే స్టేడియాన్ని ముస్తాబు చేస్తున్నారు.

## మా ఇద్దరిలో విరాట్ డాన్స్ అదరగొడతాడు: అనుష్క

**న్యూఢిల్లీ:** స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి డ్యాన్స్ అదరగొడతాడని ఆయన సతీమణి అనుష్కశర్మ వెల్లడించింది. ఇటీవల ముంబయిలో జరిగిన ఇండియన్ స్పోర్ట్స్ ఆనర్స్ కార్యక్రమంలోపాల్గొన్నారు విరాట్, అనుష్క. ఆ కార్యక్రమంలో వారిద్దరు ఆసక్తికర రాపిడ్ ఫైర్‌ను ఎదుర్కొన్నారు. డ్యాన్స్ ఫ్లోర్‌పై ఎవరి ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అని ప్రశ్నించగా విరాట్‌ను చూపించింది అనుష్క. ఆమె సమాధానానికి కోహ్లి ఆశ్చర్యపోయాడు. నేను డ్యాన్స్ బాగా చేస్తానా? అని అడిగాడు. దానికి ఆమె అవునని చెప్పింది. ఈ సందర్భంగా తన పాత రోజులను గుర్తుచేసుకున్నాడు విరాట్. ఏదైనా పార్టీకి వెళ్లాక మద్యం సేవిస్తే డ్యాన్స్ చేస్తాను. కానీ పార్టీకి హాజరైన వారు నేను అక్కడ ఉండాలని కోరుకోరు. దాన్ని నేను పట్టించుకోను. ఇకపై మాత్రం తాగను అని తెలిపాడు.



# వాణిజ్యం

## స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు

**ముంబై, మార్చి 27:** విపరీతంగా పెరుగుతున్న బంగారం ధరలు అప్పుడప్పుడు కాస్త తగ్గుముఖం కూడా పడుతున్నాయి. తాజాగా బంగారం ధరలలో సోమవారం కాస్త తగ్గుదల నమోదైంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.140తగ్గగా, 24క్యారెట్లకు రూ.150తగ్గింది. భారతదేశంలో బంగారం ధర 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.54,710 వద్ద ట్రేడవుతోంది. 10 గ్రాముల 24 క్యారెట్లకు రూ.59,690 వద్ద ట్రేడవుతోంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,900లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,880గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,800లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.59,780గా ఉంది. ఇక కోల్‌కతాలో 10 గ్రాముల 22 క్యారెట్లధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.55,350గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,400లుగా ఉంది. అదే విధంగా తమిళనాడులోని కోయంబత్తూరు, మధురై, సేలం, వేలూరు, తిరుచ్చి, ఈరోడ్ 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,400లుగా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.55,350గా ఉంది.



## సగానికి పడిపోయిన ట్విట్టర్ విలువ



**వాషింగ్టన్, మార్చి 27:** టెస్లా అధినేత, ప్రపంచకుబేరుల్లో ఒకడైన ఎలాన్ మస్క్ ఐదు నెలల క్రితం సామాజిక మాధ్యమ వేదిక అయిన ట్విట్టర్‌లో మెజారిటీ వాటా కొనుగోలు చేశారు. నాడు ట్విట్టర్‌కు 44 బిలియన్ డాలర్లు అంటే రూ.3.6 లక్షల కోట్లు విలువ కట్టారు. ఒక్కో షేరుకు 54.20 డాలర్లు ఆఫర్ చేశారు. టెస్లా మాదిరే ట్విట్టర్ దశ తిరిగిపోతుందని కొందరు భావిస్తే, మస్క్ మనస్తత్వానికి ట్విట్టర్ తగదని కొందరు నిపుణులు నాడు అభిప్రాయం వ్యక్తం చేశారు. ట్విట్టర్ కొనుగోలు చేసిన మొదటి రోజు నుంచే మస్క్ దాన్ని పూర్తి ప్రక్షాళనపై దృష్టిపెట్టారు. సగానికి పైగా ఉద్యోగులను గెంటేశారు. ఒక్కరితోనే రెండింతల పని చేయించుకోవడం మొదలుపెట్టారు. భారత్‌లో ఒకటి మినహా, మిగిలిన కార్యాలయాలను మూసివేశారు. మొత్తంగా నష్టాలను తగ్గించే చర్యలు తీసు కున్నారు. దీంతో కీలకమైన మానవ వనరులు కూడా దూరమయ్యాయి. ఐదు నెలలు తిరిగేసరికి ట్విట్టర్ విలువ ప్రస్తుతం 20 బిలియన్ డాలర్లు అని స్వయంగా ఎలాన్ మస్క్ ప్రకటించారంటే ఆసక్తి కలగకమానదు. అంటే నాడు మస్క్ చెల్లించిన దానితోపోలిస్తే సగానికిపైగా విలువ హరించుకుపోయింది. నిపుణుడైన సిఇఒను నియమించకుండా ట్విట్టర్ బాధ్యతల న్నీ తన నెత్తినే వేసుకుని, ఒంటెత్తు పోకడలు పోతు న్న మస్క్‌కు మార్కెట్ సరైన సమాధానం చెప్పిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ట్విట్టర్ ప్రస్తుత విలువ 20 బిలియన్ డాలర్లు అంటూ ఉద్యోగులకు పంపిన మెయిల్‌లో మస్క్ పేర్కొన్నట్లు పేర్కొంది. స్టాక్ ఆప్షన్ కార్యక్రమాన్ని ప్రకటిస్తూ, సంస్థ విలువ గురించి మస్క్ ప్రస్తావించారు. మస్క్ ట్విట్టర్‌ను సొంతం చేసుకున్న తర్వాత పెద్ద పెద్ద ప్రకటన దారులు దూరమయ్యారు. దీంతో సంస్థకు భారీ ఆదాయం రాకుండా గండిపడింది. కష్టమే అయినా, ట్విట్టర్‌ను 250 బిలియన్ డాలర్ల విలువకు తీసుకెళ్లే మార్గంలోనే ఉన్నట్లు మస్క్ ప్రకటించారు. అంటే ఇక్కడి నుంచి ట్విట్టర్ షేరు పది రెట్లకుపైగా పెరగాల్సి ఉంటుంది.

Azadi Ka Amrit Mahotsav
G20 भारत 2023 INDIA

GST క్రింద అండర్‌టేకింగ్ లేఖ (LUT)
ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఒక అడుగు

గమనిక, సరుకుల సరఫరా లేదా సేవలు లేదా రెండింటిని IGST చెల్లింపు లేకుండా చేయదలచు GST పన్ను చెల్లింపుదారులు లేదా ఎగుమతి బాండును చూపే వారు, దయచేసి GST క్రింద లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్‌ను ఫైల్ చేయగలరు.

01.04.2023న లేదా అంతకన్నా ముందుగా జీరో రేటెడ్ సరఫరాలను చేయదలచిన వారికి ఆర్థిక సంవత్సరం 2023-24 యొక్క సరిక్రొత్త లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ GST పోర్టల్ పై లభ్యంగా గలదు.

లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ అంటే ఏమిటి?
అన్ని జీరో రేటెడ్ సరఫరాలు, IGST చెల్లించవలసి ఉంటుంది. ఇట్టి దానిని తర్వాతి కాలంలో వాపసు తీసుకొనవచ్చును. CGST చట్టం క్రింద నమోదైన ఏ అర్హత గల సరఫరాదారుడైనా* LUTని ఫారం GST RFD-11 యందు చూపవచ్చును. మరియు IGST చెల్లింపు లేకుండా సరుకుల లేదా సేవలు లేదా అందించవచ్చును.

LUT ధృవపత్రాన్ని ఫైల్ చేయుటకు గల ప్రక్రియ
- GST పోర్టల్ www.gst.gov.in కు లాగిన్ అవ్వండి
- సర్వీసులు > యూజర్ సర్వీసులు > ఫర్నిష్ లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ (LUT)ని క్లిక్ చేయండి
- కావలసిన వివరాలు పూరించండి మరియు ఫారం GST RFD-11 ను సంప్రదించండి

*CGST చట్టం క్రింద 2.5 కోట్లు లేదా అంతకన్నా ఎక్కువ పన్ను మొత్తాన్ని ఎగ్గొట్టి విచారింపబడిన వ్యక్తి LUT చూపేందుకు అర్హుడు కాడు

సవివరమైన ప్రక్రియ కోసం దయచేసి స్కాన్ చేయండి

cbc 15502/13/0024/2223

లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ - సులభతరమైన ద్రవ్యత

Central Board of Indirect Taxes and Customs
@cbic_india @cbicindia @cbicindia @CBIC INDIA @cbic www.cbic.gov.in

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.